# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,112 | పేజీలు -12 | బుధవారం - 18 - ఫిబ్రవరి - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri


## బంగ్లాదేశ్‌కు 35 ఏళ్ల తర్వాత పురుష ప్రధాని... ప్రమాణస్వీకారం చేసిన తారిక్ రెహమాన్



- బంగ్లాదేశ్ 11వ ప్రధానిగా తారిక్ రెహమాన్ ప్రమాణ స్వీకారం
- రాజ్యాంగ సంస్కరణల మండలి ప్రమాణంపై బీఎన్‌పీ ఎంపీల నిరాకరణ
- ఎంపీలతో తొలిసారిగా ప్రమాణం చేయించిన ప్రధాన ఎన్నికల కమిషనర్

## రికార్డుకు చేరువైన అపర కుబేరుడు



- స్పేస్ ఎక్స్ అధినేత ప్రస్తుత ఆస్తులు 850 బిలియన్ డాలర్లు
- 'స్పేస్ ఎక్స్ - ఎక్స్ ఏఐ' డీల్ కుదిరితే భారీగా పెరగనున్న మస్క్ సంపద

## ఆ రెండు పార్టీలు తెలంగాణ వ్యతిరేక టీమ్: హరీశ్ రావు



- కాంగ్రెస్, బీజేపీలపై హరీశ్ రావు ఫైర్
- జెండాలు, అజెండాలు పక్కనపెట్టి దిగజారుడు రాజకీయాలు చేశారని విమర్శ
- కల్వకుంట్ల కుటుంబాన్ని రేవంత్ కాపాడుతున్నారని

# కేసీఆర్‌ది ఏ జాతి అంటావా.. ఇదే మా జాతి

- రేవంత్ రెడ్డిపై కేటీఆర్ నిప్పులు
- కేసీఆర్‌ది ఏ జాతి, జాతిపిత ఎలా అవుతారని ఇటీవల రేవంత్ రెడ్డి వ్యాఖ్య
- మాది రాణీ రుద్రమ, సమ్మక్క-సారక్కల జాతి అన్న కేటీఆర్
- సమైక్యాంధ్ర సంచులు మోసిన వారికి జాతి గురించి ఏం తెలుస్తుందని ప్రశ్న



# 'ల్యాబొరేటరీ ఆఫ్ ది ఫ్యూచర్'గా హైదరాబాద్ : మంత్రి శ్రీధర్ బాబు

- లైఫ్ సైన్సెస్ రంగంలో 2030 నాటికి కొత్తగా 5 లక్షల మందికి ఉద్యోగాలు
- ప్రపంచంలోని టాప్ 3 లైఫ్ సైన్సెస్ క్లస్టర్లలో ఒకటిగా తెలంగాణను నిలిపేలా కృషి
- "బయో ఏషియా 2026" ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి
- "తెలంగాణ నెక్స్ట్-జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ (2026- 2030)
- గ్లోబల్ మెడికల్ టూరిజం హబ్ గానూ మార్చేందుకు ప్రత్యేక పాలసీ
- "రెడీ టూ వర్క్ ఫోర్స్"గా ఇక్కడి యువతను తయారు చేస్తున్నామన్నారు





హైదరాబాద్: ఫార్మా రాజధానిగా పేరొందిన హైదరాబాద్‌ను "ల్యాబొరేటరీ ఆఫ్ ది ఫ్యూచర్'గా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. 2030 నాటికి లైఫ్ సైన్సెస్ రంగంలో 25 బిలియన్ డాలర్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చి.. కొత్తగా 5 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ దశాబ్దం చివరి నాటికి ప్రపంచంలోని టాప్ 3 లైఫ్ సైన్సెస్ క్లస్టర్లలో రాష్ట్రాన్ని ఒకటిగా నిలిపేందుకే "తెలంగాణ నెక్స్ట్-జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ(2026- 2030)" రూపొందించామని మంగళవారం హెచ్ఐసీసీ లో నిర్వహించిన "బయో ఏషియా 2026" సదస్సులో ఆయన వివరించారు. ఇప్పటి వరకు లైఫ్ సైన్సెస్ రంగంలో సప్లై కోసం మాత్రమే మన వైపు చూసిన ప్రపంచం ఇప్పుడు ప్రస్తుతం ఈ రంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారాల కోసం చూస్తోందన్నారు. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకునేలా తెలంగాణను అన్ని రకాలుగా సిద్ధం చేస్తున్నామన్నారు. తెలంగాణ స్కూల్ ఆఫ్ లైఫ్ సైన్సెస్, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా ఎంఆర్ఎన్ఏ, మిగతా..2లో

## ప్రపంచానికి దిక్సూచిగా భారత్



- చాట్ జీపీటీ వంటి సంస్థలకు అమెరికా కంటే భారత్ 33 శాతం ఎక్కువ డేటాను అందిస్తోంది
- సదస్సులో భాగంగా చిన్నారుల భద్రతపై కీలక చర్చలు
- ఆరోగ్య రంగంలో ఏఐ విప్లవాత్మక మార్పులు తెస్తుంది

న్యూఢిల్లీ: దేశ రాజధాని న్యూఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ ఏఐ సదస్సు రెండో రోజు(మంగళవారం) అత్యంత ఉత్సాహంగా ప్రారంభమైంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అనేది కేవలం సాంకేతికత మాత్రమే కాదని, మిగతా..2లో



హైదరాబాద్‌లో పెట్టుబడులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు స్పష్టం

## కన్నీళ్లు పెట్టుకున్న ఎర్రబెల్లి..!



- తొర్రూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ వశం కావడంపై కంటతడి
- అప్రజాస్వామికంగా మున్సిపాలిటీని కైవసం చేసుకున్నారని ఆరోపణ
- కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు ఏం సమాధానం చెప్పాలన్న ఎర్రబెల్లి

మహబూబాబాద్: మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత ఎర్రబెల్లి దయాకర్‌రావు కన్నీళ్లు పెట్టుకున్నారు. తొర్రూరు మున్సిపల్ ఎన్నికల ఉద్రిక్తల నేపథ్యంలో ఎర్రబెల్లి దయాకర్‌రావును పీఎస్‌కు తరలించారు

## చదువుతో పాటు ఇవి కూడా ఉండాలి... ఈ మేరకు చంద్రబాబు, లోకేశ్ లను కోరుతున్నాను: నాగబాబు



- ప్రైవేట్ విద్యార్థుల కోసం 'కామన్ ప్లే గ్రౌండ్ సిస్టమ్' ప్రతిపాదన
- ప్రభుత్వ పాఠశాలల మైదానాలను రుసుముతో వాడుకునే అవకాశం
- విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గించి, శారీరక ఆరోగ్యాన్ని పెంచడమే లక్ష్యం

# గత ప్రభుత్వం తెచ్చిన ఆ జీవో పిల్లలను స్కూళ్లకు దూరం చేసింది: నారా లోకేశ్

- వైసీపీ ప్రభుత్వం తెచ్చిన జీవో 117తో ప్రభుత్వ స్కూళ్లకు దూరమయ్యారన్న మంత్రి
- వన్ క్లాస్ - వన్ టీచర్ పాఠశాలలను 33 శాతానికి పెంచామన్న నారా లోకేశ్
- రూ.1000 కోట్లతో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తామని వెల్లడి
- శాసనసభలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేశ్



అమరావతి: గత ప్రభుత్వం 2019-24 సమయంలో జీవో 117 తీసుకురావడంతో పేద పిల్లలు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారని, ఈ క్రమంలో ఎన్నికల సమయంలో తాము ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ప్రజాప్రభుత్వం వచ్చాక ఆ జీవోను రద్దు చేశామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేశ్ సమాధానమిస్తూ, గత ప్రభుత్వం నాడు-నేడు కార్యక్రమం చేపట్టిన తర్వాత కూడా 233 పాఠశాలలు మూసివేసే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. అంతేకాకుండా పాఠశాల విద్యాభివృద్ధిలో వన్ క్లాస్ - వన్ టీచర్ విధానం చాలా కీలకమైందని, గతంలో 3 శాతం పాఠశాలల్లో మాత్రమే వన్ క్లాస్ - వన్ టీచర్ ఉంటే, ఇప్పుడు 33 శాతానికి పెంచామని అన్నారు. దీనిద్వారా పిల్లలకు మెరుగైన విద్య అందడంతో పరీక్షల్లో మెరుగైన ఫలితాలు వస్తాయని అన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలకు సంబంధించి ప్రధానంగా 5 అంశాలను పరిగణనలోకి తీసుకున్నామని అన్నారు. ప్రధానంగా లీక్ ప్రూఫ్ బిల్డింగ్, పెయింట్స్, బెంచీలు, టాయ్ లెట్స్, తాగునీరు అందించాలని నిర్ణయించామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు రేటింగ్ ఇచ్చామని, ఏపీలో 5 స్టార్ రేటింగ్ ఉన్నవి లేవని వెల్లడించారు. మిగతా..2లో

## ఏపీలో టెక్ పాలన అమోఘం... సోషల్ మీడియాలోనూ ఆశ్చర్యం వ్యక్తం చేసిన బిల్ గేట్స్!



- నిన్న ఏపీలో పర్యటించిన బిల్ గేట్స్
- సీఎం చంద్రబాబుతో కలిసి ఆర్టీజీఎస్ సందర్శన
- పాలనలో, అభివృద్ధిలో టెక్నాలజీ వినియోగాన్ని చూసి ఆశ్చర్యపోయిన గేట్స్

అమరావతి: కృత్రిమ మేధ (ఏఐ), టెక్నాలజీ వినియోగంతో ఆంధ్రప్రదేశ్ సాధిస్తున్న అభివృద్ధిని చూడటం ఎంతో ఉత్సాహంగా అనిపించిందని మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు, బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పర్యటనలో తనకు ఘన స్వాగతం పలికినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఆయన చంద్రబాబు చేసిన ట్వీట్ ను ఎక్స్ ఖాతాలో రీపోస్ట్ చేశారు. నిన్న (ఫిబ్రవరి 16న) బిల్ గేట్స్ ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించారు. గన్నవరం విమానాశ్రయంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, ఇతర మంత్రులు ఆయనకు స్వాగతం పలకగా, అమరావతిలోని సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ఆహ్వానించారు. మిగతా..2లో

## విశాఖలో రాష్ట్రపతి ముర్ముకు స్వాగతం పలికిన గవర్నర్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



- విశాఖపట్నం చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- అంతర్జాతీయ యుద్ధనౌకల సమీక్ష-2026లో ముఖ్య అతిథిగా హాజరు
- మిలన్ పరేడ్‌తో పాటు పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న రాష్ట్రపతి

## బంగ్లాదేశ్‌కు 35 ఏళ్ల తర్వాత పురుష ప్రధాని...
## ప్రమాణస్వీకారం చేసిన తారిక్ రెహమాన్

ఢిల్లీ: బంగ్లాదేశ్‌లో కొత్త రాజకీయ అధ్యాయం మొదలైంది. దేశ 11వ ప్రధానమంత్రిగా బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) ఛైర్మన్ తారిక్ రెహ్మాన్ మంగళవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఇటీవల జరిగిన 13వ పార్లమెంటరీ ఎన్నికల్లో బీఎన్‌పీ ఘన విజయం సాధించడంతో ఆయన ప్రధాని పీఠాన్ని అధిష్టించారు. దాదాపు 35 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత బంగ్లాదేశ్‌కు ఒక పురుషుడు ప్రధాని కావడం విశేషం. ఢాకాలోని జాతీయ పార్లమెంట్ సౌత్ ప్లాజాలో జరిగిన కార్యక్రమంలో బంగ్లాదేశ్ అధ్యక్షుడు మహమ్మద్ షహబుద్దీన్, తారిక్ రెహ్మాన్‌తో ప్రమాణం చేయించారు. ఆయనతో పాటు 50 మంది సభ్యుల మంత్రివర్గం కూడా ప్రమాణం చేసింది. ఈ కేబినెట్‌లో 25 మంది మంత్రులు, 24 మంది సహాయ మంత్రులు, ముగ్గురు టెక్నోక్రాట్‌లు ఉన్నారు. తొలిసారి ఎన్నికైన వారితో పాటు పలువురు కొత్త ముఖాలకు మంత్రివర్గంలో చోటు కల్పించారు. అంతకుముందు, పార్లమెంట్ సభ్యులుగా బీఎన్‌పీకి చెందిన 209 మంది ఎంపీలు ప్రమాణం చేశారు. అయితే, రాజ్యాంగ సంస్కరణల మండలి ప్రమాణ పత్రంపై సంతకాలు చేయడానికి పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు వారు నిరాకరించారు. తాము కౌన్సిల్ సభ్యులుగా ఎన్నిక కాలేదని, అందుకే ఆ ప్రమాణాన్ని స్వీకరించబోమని బీఎన్‌పీ నేత సలావుద్దీన్ అహ్మద్ స్పష్టం చేశారు. బీఎన్‌పీ వైఖరిని నిరసిస్తూ జమాత్-ఎ-ఇస్లామీ, ఇస్లామీ ఆందోళన్, నేషనల్ సిటిజన్స్ పార్టీ (ఎన్‌సీపీ)లతో కూడిన 11 పార్టీల కూటమి తొలుత ప్రమాణ స్వీకారాన్ని బహిష్కరించాలని నిర్ణయించింది. అయితే, కొద్దిసేపటికే ఈ రాజకీయ డ్రామాకు తెరపడింది. జమాత్ నేతృత్వంలోని కూటమి, స్వతంత్రులు, ఇస్లామీ ఆందోళన్ బంగ్లాదేశ్, ఎన్‌సీపీ ఎంపీలు వేర్వేరుగా ప్రమాణం చేశారు. దేశ చరిత్రలో తొలిసారిగా ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) ఏఎంఎం నసీర్ ఉద్దీన్ కొత్తగా ఎన్నికైన ఎంపీలతో ప్రమాణం చేయించడం గమనార్హం. ఫిబ్రవరి 12న 299 పార్లమెంట్ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో బీఎన్‌పీ 209 సీట్లు గెలుచుకోగా, రాడికల్ ఇస్లామిస్ట్ పార్టీ అయిన జమాత్-ఎ-ఇస్లామీ 68 స్థానాల్లో విజయం సాధించింది. రెండు చోట్ల గెలిచిన తారిక్ రెహ్మాన్, బోగ్రా-6 స్థానాన్ని వదులుకుని, ఢాకా-17 ఎంపీగా ప్రమాణం చేశారు. గత 18 నెలలుగా మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని మధ్యంతర ప్రభుత్వ హయాంలో పెరిగిన అశాంతి, ఇస్లామిక్ తీవ్రవాదాన్ని అరికట్టడం కొత్త ప్రభుత్వానికి అతిపెద్ద సవాలుగా నిలవనుందని విశ్లేషకులు భావిస్తున్నారు. కాగా, ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భారత కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిగా లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా హాజరయ్యారు. బంగ్లాదేశ్ లో కొలువుదీరిన నూతన ప్రభుత్వానికి ఆయన భారత్ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆ రెండు పార్టీలు తెలంగాణ వ్యతిరేక టీమ్: హరీశ్ రావు

హైదరాబాద్: కాంగ్రెస్, బీజేపీలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు కోసం జెండాలు, అజెండాలు పక్కనపెట్టి దిగజారుడు రాజకీయాలు చేశారని విమర్శించారు. బీజేపీకి బీఆర్ఎస్ పార్టీ బీటీమ్ అంటూ కాంగ్రెస్... కాంగ్రెస్ కు బీఆర్ఎస్ బీటీమ్ అంటూ బీజేపీ.... గత 12 ఏళ్లుగా చేసిన ప్రచారమంతా తప్పుడు ప్రచారమేనని తేలిపోయిందని అన్నారు. ఆ రెండు పార్టీలు తెలంగాణ వ్యతిరేక టీమ్ అని తేలిపోయిందని చెప్పారు. "మార్పు అంటే బీజేపీతో కలవడమా? ఇదేనా మీరు తెస్తానన్న మార్పు?" అని సీఎం రేవంత్ రెడ్డిని సూటిగా ప్రశ్నించారు. ఢిల్లీలో కొట్టుకున్నట్టు నటిస్తూ... గల్లీలో చేతులు కలుపుకుని వాటాలు పంచుకుంటున్నారని ఆరోపించారు. సిర్పూర్ కాగజ్ నగర్, మెట్ పల్లి, అమన్ గల్, అలియాబాద్, నర్సాపూర్ ఫలితాలే దీనికి సాక్ష్యమని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో ఉన్న బలాన్ని చూసి భయపడే ఈ రెండు పార్టీలు సిద్ధాంతాలకు తిలోదకాలిచ్చి కుట్రలకు తెరలేపాయని, రాబోయే రోజుల్లో ప్రజలే వీళ్లకు బుద్ధి చెబుతారని హరీశ్ రావు గట్టిగా చెప్పుకొచ్చారు.

## కేసీఆర్‌ది ఏ జాతి అంటావా..
## ఇదే మా జాతి : రేవంత్ రెడ్డిపై కేటీఆర్ నిప్పులు




హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఉద్దేశించి కొంతమంది విమర్శలు గుప్పిస్తున్నారని, ఆయన ఏ జాతికి జాతిపిత అని ఎద్దేవా చేస్తున్నారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమది రాణీ రుద్రమ, సమ్మక్క సారక్క, దొడ్డి కొమురయ్య వంటి తెలంగాణ మహాపురుషుల జాతి అని ఆయన అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేసీఆర్ పుట్టిన రోజు శుభాకాంక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, తాము ప్రతిపక్షంలోకి వచ్చాక కేసీఆర్‌ను తూలనాడుతూ కొంతమంది వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ జాతి గురించి అడుగుతున్నారని, కానీ తెలంగాణ మట్టితో మమేకమైన వారికి, ఉద్యమాల ఉగ్గుపాలు తాగిన వారికి, ఆత్మగౌరవ పోరాటంలో కలిసి నడిచిన వారికి మాత్రమే జాతి అంటే ఏమిటో తెలుస్తుందని అన్నారు. కానీ సమైక్యాంధ్ర సంచులు మోసిన వారికి జాతి గురించి ఏం తెలుస్తుందని అన్నారు. ఇటీవల ఓ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, కేసీఆర్‌ది ఏ జాతి, ఎవరికి జాతిపిత అంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. తెలంగాణలో తెలంగాణ వాదుల జాతి, తెలంగాణ ద్రోహుల జాతులు ఉన్నాయని అన్నారు. "సమైక్యాంధ్రవాదుల సంచులు మోసే సన్నాసులకు జాతి తెలియదు. నీతి తెలియదు. లాఠీ దెబ్బలు తిన్నవారికి, జైళ్లకు వెళ్లిన వారికి, తుపాకీలకు ఎదురొడ్డి నిలబడ్డ వారికి జాతి అంటే, జాతి అస్థిత్వం అంటే ఏమిటో తెలుసు. ఉద్యమకారుల పైకి తుపాకులు తీసుకెళ్లిన ద్రోహులకు జాతి నిర్వచనం ఎలా తెలుస్తుంది. రక్తంలో పౌరుషం ఉంటే, డీఎన్ఏలో ఉద్యమం ఉంటే ఆత్మాభిమానం అనేది ఎక్కడైనా నీ శరీరంలో ఉంటే నీకు జాతి అంటే ఏమిటో, జాతి చరిత్ర అంటే ఏమిటో తెలుస్తుంది. కానీ జై తెలంగాణ నినాదం ఇవ్వడానికే భయపడేవారికి, తెలంగాణ సోయిలేని సన్నాసులకు జాతి విలువ ఎన్నటికీ తెలియదు" అని కేటీఆర్ ధ్వజమెత్తారు. "కొందరు అడుగుతున్నారు నీది ఏ జాతి అని. ఏ జాతికి జాతి పిత అని అడుగుతున్నారు. వారికి నేను సమాధానం చెబుతున్నాను. ఏ జాతి అనే అల్పుడికి నేను చెబుతున్నాను. రాజ్యతంత్రం నడిపిన రుద్రమ జాతి మాది. జల్ జంగల్ జమీన్ అని కొట్లాడిన కొమురంభీం, అస్తిత్వం కోసం అమరులైన సమ్మక్క, సారక్క, కోటల మీద జెండా ఎగురవేసిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయిపాపన్న, భూస్వాముల దోపిడి మీద కొట్లాడిన దొడ్డి కొమురయ్య, బరిలో బందూకు పట్టి దేశ్‌ముఖ్‌లను తరిమికొట్టిన వీరనారి చాకలి ఐలమ్మ, సామాజిక విప్లవకారుడు భాగ్యరెడ్డి వర్మ, సిపాయిల తిరుగుబాటు బావుటా ఎగురవేసిన తుర్రెబాజ్ ఖాన్, ప్రాంతం వాడు మోసం చేస్తే ప్రాంతంలోనే ఉప్పుపాతర వేస్తామన్న కాళోజీ, నా తెలంగాణ కోటి రతనాల అన్న దాశరథి, విద్యార్థి అమరవీరుల జాతి మాది" అని కేటీఆర్ ఉద్ఘాటించారు.

## 'ల్యాబొరేటరీ ఆఫ్ ది ఫ్యూచర్'గా హైదరాబాద్ : మంత్రి శ్రీధర్ బాబు

మొదటి పేజీ తరువాయి




తెలంగాణ స్కూల్ ఆఫ్ లైఫ్ సైన్సెస్, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా ఎంఆర్ఎన్ఏ, జీన్ ఎడిటింగ్, ఏఐ ఆధారిత డ్రగ్ డిస్కవరీ వంటి అత్యాధునిక రంగాల్లో "రెడీ టూ వర్క్ ఫోర్స్"గా ఇక్కడి యువతను తయారు చేస్తున్నామన్నారు. సీబీఆర్ఈ గ్లోబల్ లైఫ్ సైన్సెస్ అట్లాస్ (2025) ప్రకారం, బోస్టన్, శాన్ ఫ్రాన్సిస్కో, బీజింగ్, టోక్యో లాంటి గ్లోబల్ హబ్‌ల సరసన నిలిచిన ఏకైక భారతీయ నగరం హైదరాబాద్ అని అన్నారు. అందుకే... కేవలం ఉత్పత్తి చేయడమే కాకుండా, నేటి అవసరాలకు అనుగుణంగా కొత్త ఔషధాలను కనుగొనే కేంద్రంగానూ హైదరాబాద్ ను తీర్చిదిద్దేందుకు పక్కా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. అలాగే... గ్లోబల్ మెడికల్ టూరిజం హబ్ గానూ మార్చేందుకు ప్రత్యేక పాలసీని తీసుకొచ్చామన్నారు. ఏఐ ఆధారిత డ్రగ్ డిస్కవరీ, ఆటోమేషన్ ఇన్ బయోలాజిక్స్ మాన్యుఫాక్చరింగ్, డేటా ఆధారిత ప్రెసిషన్ మెడిసిన్ , కంప్యూషనల్ బయాలజీ, బయో మాన్యుఫాక్చరింగ్ 4.ఓ తదితర రంగాల్లో తెలంగాణతో కలిసి పనిచేసేందుకు ముందుకు రావాలని దిగ్గజ పారిశ్రామికవేత్తలను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు.

## కన్నీళ్లు పెట్టుకున్న ఎర్రబెల్లి..!

మహబూబాబాద్: మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత ఎర్రబెల్లి దయాకర్‌రావు కన్నీళ్లు పెట్టుకున్నారు. తొర్రూరు మున్సిపల్ ఎన్నికల ఉద్రిక్తల నేపథ్యంలో ఎర్రబెల్లి దయాకర్‌రావును పీఎస్‌కు తరలించారు పోలీసులు. దీనిలో భాగంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మీడియాతో మాట్లాడారు ఎర్రబెల్లి దయాకర్ రావు. మీడియతో మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. చైర్మన్ ఎన్నిక తీరును ఎర్రబెల్లి తప్పుబటట్టారు ' కష్టపడి పనిచేసిన కార్యకర్తలక నేనేం సమాధానం చెప్పాలి. రాజ్యాంగానికి విరుద్ధంగా కాంగ్రెస్ పని చేస్తుంది. . నా జీవితంలో ఇలాంటి పరిస్థితులు చూడలేదు. ప్రజలు మాకు పట్టం కడితే ప్రభుత్వం అన్యాయం వ్యవహరించింది. నన్ను, నా భార్యను ఎందుకు అరెస్ట్ చేశారు? అని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, మహబూబాబాద్ జిల్లాలో తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికలు అత్యంత ఉత్కంఠభరితంగా జరిగాయి. బీఆర్ఎస్ 9 వార్డులను కైవసం చేసుకోగా, కాంగ్రెస్ 7 వార్డులను దక్కించుకుంది. బీజేపీకికానీ, ఇతరులకు కానీ ఇక్కడ విజయం సాధించలేద. దాంతో బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల మధ్య పోరు ఖాయమైంది. ఈ తరుణంలోనే చివరి నిమిషంలో ఒక కౌన్సిలర్ కాంగ్రెస్ వైపు మొగ్గు చూపడంతో సమీకరణాలు మారాయి. బీఆర్ఎస్‌కు మెజార్టీ ఉన్నప్పటికీ ఒక కౌన్సిలర్ కాంగ్రెస్‌లోకి వెళ్లడంతో పరిస్థితి తారుమారైంది. ఈ క్రమంలోనే చైర్మన్ పీఠం చేజారిపోవడంతో ఎర్రబెల్లి దయాకర్‌రావు భావోద్వాగానికి లోనై కన్నీళ్లు పెట్టుకున్నారు. చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కౌన్సిలర్ల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ప్రధానంగా తొర్రూర్ మున్సిపాలిటీ వార్డ్ కౌన్సిలర్లతో ఎర్రబెల్లి దయాకర్ రావును మున్సిపాలిటీకి అనుమతించలేదు పోలీసులు. ఎర్రబెల్లిని అనుమతించకపోవడంతో రోడ్డుపైన బేటాయించిన ఎర్రబెల్లి దయాకర్ రావు ధర్నా చేశారు. ఆపై ఎర్రబెల్లి దయాకర్ రావును అరెస్టు చేశారు. ఈ క్రమంలో లాఠీచార్జి వంటి ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి.

# రికార్డుకు చేరువైన అపర కుబేరుడు




ఢిల్లీ: టెక్ దిగ్గజం, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ సరికొత్త చరిత్ర సృష్టించేందుకు సిద్ధమవుతున్నారు. ప్రపంచంలోనే అత్యంత సంపన్న వ్యక్తిగా ఉన్న ఆయన, అతి త్వరలోనే 'తొలి ట్రిలియనీర్' హోదాను దక్కించుకోనున్నారని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ ఏడాది ముగిసేలోపే మస్క్ ఈ మైలురాయిని చేరుకునే అవకాశం ఉంది.

సంపదలో అగ్రస్థానం..

ప్రస్తుతం మస్క్ నికర ఆస్తుల విలువ 850 బిలియన్ డాలర్లకు చేరింది. ఫిబ్రవరి నాటికి 800 బిలియన్ డాలర్ల మార్కును దాటిన తొలి వ్యక్తిగా ఆయన రికార్డు సృష్టించారు. మస్క్ సంపద ఏ స్థాయిలో ఉందంటే.. ప్రపంచంలోని మరో ముగ్గురు అగ్రశ్రేణి కుబేరుల మొత్తం సంపద కంటే ఇది ఎక్కువ. లారీ పేజ్ (గూగుల్): 251 బిలియన్ డాలర్లు, సెర్గీ బ్రిన్ (గూగుల్): 231 బిలియన్ డాలర్లు, మార్క్ జుకర్‌బర్గ్ (మెటా): 219 బిలియన్ డాలర్లు.. ఈ ముగ్గురి మొత్తం సంపద 701 బిలియన్ డాలర్లు కాగా మస్క్ ఒక్కరి సంపదే 850 బిలియన్ డాలర్లు కావడం విశేషం.

ట్రిలియన్ మార్కుకు చేర్చే 'స్పేస్ ఎక్స్ -- ఎక్స్ ఏఐ' డీల్

మస్క్ సంపద ఇంత వేగంగా పెరగడానికి ఇటీవల జరిగిన ఒక భారీ ఒప్పందమే ప్రధాన కారణం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంస్థ ఎక్స్ ఏఐని స్పేస్ ఎక్స్ 1.25 ట్రిలియన్ డాలర్లతో కొనుగోలు చేసింది. విలీనమైన ఈ కొత్త సంస్థలో మస్క్‌కు 43 శాతం వాటా ఉంది. దీని విలువ సుమారు 530 బిలియన్ డాలర్లు కావడం గమనార్హం.

మస్క్ ఆస్తుల విభజన

స్పేస్ ఎక్స్/ ఎక్స్ ఏఐ వాటా: 530 బిలియన్ డాలర్లు

టెస్లా వాటా(12%): 178 బిలియన్ డాలర్లు

త్వరలో 1.5 ట్రిలియన్ డాలర్లకు..

ఈ ఏడాది మస్క్ ట్రిలియనీర్‌గా మారే అవకాశం 75 శాతం ఉందని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. దీనికి అదనంగా త్వరలోనే స్పేస్ ఎక్స్ సంస్థ ఐపీఓ ద్వారా సుమారు 25 బిలియన్ డాలర్లను సమీకరించాలని భావిస్తోంది. ఈ ప్రక్రియ విజయవంతమైతే, మస్క్ నికర విలువ ఏకంగా 1.5 ట్రిలియన్ డాలర్లకు పెరిగే అవకాశం ఉంది.

## హైదరాబాద్‌లో పెట్టుబడులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు స్పష్టం



హైదరాబాద్: లైఫ్ సైన్సెస్ రంగానికి సంబంధించి హైదరాబాద్‌లో పెట్టుబడులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు స్పష్టం చేశారు. ఈ రంగంలో హైదరాబాద్ కేంద్రంగా ఇప్పటికే అనేక సంస్థలు గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లను ఏర్పాటు చేశాయని పారిశ్రామిక వేత్తలకు వివరించారు. హైదరాబాద్‌లో అత్యంత ప్రతిష్టాత్మక బయోఏషియా 2026 ప్రపంచస్థాయి సదస్సు ప్రారంభమైన సందర్భంగా ముఖ్యమంత్రి గారు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారితో కలిసి లైఫ్ సైన్సెస్ రంగంలో ప్రపంచ దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో భేటీ అయ్యారు. జీవవైజ్ఞానిక రంగంలో జీసీసీలు, ముఖ్యంగా ఇన్నొవేషన్ సెంటర్ల ఏర్పాటుకు అనుగుణంగా భారత్ ఫ్యూచర్ సిటీలో ప్రత్యేకమైన జోన్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి గారు సంకల్పించారు. దిగ్గజ కంపెనీల భేటీ సందర్భంగా పెట్టుబడులకు సంబంధించి కుదిరిన పలు ఒప్పందాలు:

గ్లోబల్ కన్స్యూమర్ హెల్త్‌కేర్ కంపెనీ అయిన ఒపెలా హెల్త్‌కేర్, 42 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో జీసీసీ త్వరలోనే కార్యకలాపాలను విస్తరించనుంది. ఈ సంస్థ వచ్చే ఏడాదిలోపు 500 ఉద్యోగాలను కల్పిస్తుంది. ఇండొనేషియాకు చెందిన జేపీఎఫ్ఏ అంతర్భాగమైన వాక్సిండో ఎనిమల్ హెల్త్‌కేర్ విభాగం జీనోమ్ వ్యాలీలో అత్యాధునిక బీఎస్ఎల్-3 వ్యాక్సిన్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుంది. ఈ కేంద్రం కోళ్లు, పశువులు, స్వైన్, ఆక్వాకల్చర్ రంగానికి అవసరమైన వ్యాక్సీన్లను ఉత్పత్తి చేస్తుంది. ప్రముఖ ఏఐ, డేటా సైన్స్ కంపెనీ ట్రిడెన్స్ ఇన్‌కార్పొరేషన్ హైదరాబాద్ కేంద్రంగా ఏఐ-ఆధారిత హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్‌పై కార్యకలాపాలను విస్తరించనుంది. ఈ కేంద్రం సుమారు 18 వేల చ. అడుగుల ప్రత్యేకమైన ఇన్నొవేషన్ హబ్‌ను ఏర్పాటు చేస్తుంది. భారతదేశ లైఫ్ సైన్సెస్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ఆర్ఎక్స్ ప్రొపెల్లెంట్ హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో పెద్ద ఎత్తున లైఫ్ సైన్సెస్ క్యాంపస్‌ను నెలకొల్పుతుంది. దాదాపు 12 ఎకరాల స్థలంలో 1 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంతో అన్ని మౌలిక సదుపాయాలతో అత్యాధునిక పరిశోధనా కేంద్రం ఏర్పాటు చేస్తుంది. వచ్చే ఆరేళ్లలో ఈ సంస్థ పూర్తిస్థాయి కార్యకలాపాలను నిర్వహిస్తుంది. ఈ భేటీలో తెలంగాణ ఇండస్ట్రీస

# ప్రపంచానికి దిక్సూచిగా భారత్

న్యూఢిల్లీ: దేశ రాజధాని న్యూఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ ఏఐ సదస్సు రెండో రోజు(మంగళవారం) అత్యంత ఉత్సాహంగా ప్రారంభమైంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అనేది కేవలం సాంకేతికత మాత్రమే కాదని, అది సామాన్యుడి సంక్షేమానికి ఉపయోగపడాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్షించారు.

అందుబాటులోకి ఏఐ కళ్లద్దాలు

ఈ సందర్భంగా భారత్ సొంతంగా అభివృద్ధి చేసిన 'సర్వం కాజే' అనే ఏఐ వేరబుల్ పరికరాన్ని ధరించి ఆయన స్వయంగా పరీక్షించారు. ఇది చూడడానికి సాధారణ కళ్లద్దాల మాదిరిగా ఉన్నప్పటికీ, అత్యాధునిక ఏఐ సాంకేతికతను కలిగి ఉంది. రాబోయే మే నెల నుంచి ఈ స్వదేశీ పరికరాలు మార్కెట్లోకి అందుబాటులోకి రానున్నాయని సదస్సులో ప్రతినిధులు వెల్లడించారు.

విద్యా రంగంలో సరికొత్త విప్లవం

భారతదేశాన్ని గ్లోబల్ ఏఐ హబ్‌గా మార్చే దిశగా కేంద్ర ప్రభుత్వం భారీ లక్ష్యాలను నిర్దేశించుకుంది. రాబోయే కాలంలో డేటా సెంటర్ల రంగంలో సుమారు 200 బిలియన్ డాలర్ల(రూ.18.15 లక్షల కోట్లు) పెట్టుబడులను ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ కార్యక్రమంలో వెల్లడించారు. మరోవైపు, విద్యా రంగంలో ఏఐ పాత్రపై కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ప్రసంగిస్తూ, రాబోయే తరానికి ఏఐ ఆధారిత విద్యను అందించడం తమ ప్రధాన ప్రాధాన్యత అని పేర్కొన్నారు.

చాట్ జీపీటీతో భారత్‌కు అత్యధిక ప్రయోజనం



జోహో (గ్రాసూ) వ్యవస్థాపకుడు శ్రీధర్ వెంబూ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఏఐ ఒక అద్భుతమైన 'లెర్నింగ్ బూస్టర్'లా పనిచేస్తుందని, ముఖ్యంగా ఉపాధ్యాయులకు ఇది గొప్ప సాధనంగా మారుతుందని అభిప్రాయపడ్డారు. ఏఐ అభివృద్ధిలో సమానత్వం ఉండాలని, లేకపోతే ప్రపంచ సమాజంలో తీవ్ర అసమానతలు తలెత్తే ప్రమాదం ఉందని నీతి ఆయోగ్ మాజీ సీఈఓ అమితాబ్ కాంత్ హెచ్చరించారు. చాట్ జీపీటీ వంటి సంస్థలకు అమెరికా కంటే భారత్ 33 శాతం ఎక్కువ డేటాను అందిస్తోందని ఆయన గుర్తు చేశారు.

ఏఐతో మరిన్ని ఉపాధి అవకాశాలు

గ్లోబల్ సౌత్ దేశాలు కేవలం డేటాను అందించే వనరులుగా మాత్రమే మిగిలిపోకూడదని, ఈ సాంకేతికత వల్ల కలిగే లాభాల్లో వీరికి సమాన వాటా దక్కాలని ప్యానెల్ చర్చల్లో అభిప్రాయపడ్డారు. ఏఐ వల్ల ఉద్యోగాలు పోతాయన్న ఆందోళనలను ఆయన తోసిపుచ్చుతూ, ఈ సాంకేతికత కొత్త తరహాలో మరిన్ని ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందని అమితాబ్ కాంత్ అన్నారు.

చిన్నారుల భద్రతపై కీలక చర్చలు

ఈ మెగా సమిట్‌కు ప్రపంచవ్యాప్తంగా విశేష స్పందన లభిస్తోంది. బిల్ గేట్స్ ఈ సదస్సులో పాల్గొంటారని గేట్స్ ఫౌండేషన్ స్పష్టం చేయగా, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ కూడా హాజరుకానున్నారు. సుమారు 20 దేశాల అధినేతలు, 60 మందికి పైగా మంత్రులు ఈ చర్చల్లో భాగస్వాములవుతున్నారు. సదస్సులో భాగంగా చిన్నారుల భద్రతపై కీలక చర్చలు జరిగాయి. వారి భద్రత కోసం ప్రత్యేక చట్టాలు అవసరమని నిపుణులు సూచించారు. ఆరోగ్య రంగంలో ఏఐ విప్లవాత్మక మార్పులు తెస్తుందని, అయితే డిజిటల్ వ్యసనంపై అప్రమత్తంగా ఉండాలని నీతి ఆయోగ్ సభ్యుడు డాక్టర్ వీకే పాల్ హెచ్చరించారు.

## చదువుతో పాటు ఇవి కూడా ఉండాలి...
## ఈ మేరకు చంద్రబాబు, లోకేశ్ లను కోరుతున్నాను: నాగబాబు

అమరావతి: విద్యార్థుల్లో పెరుగుతున్న మానసిక ఒత్తిడిని తగ్గించి, వారిని శారీరకంగా దృఢంగా తీర్చిదిద్దేందుకు విద్యా వ్యవస్థలో కీలక మార్పులు తీసుకురావాలని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ కోన నాగబాబు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో ఆయన మాట్లాడుతూ, ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థుల కోసం 'కామన్ ప్లే గ్రౌండ్ సిస్టమ్ (సీజీపీఎస్)' అనే వినూత్న విధానాన్ని ప్రవేశపెట్టాలని ప్రతిపాదించారు. ఆటస్థలాలు లేక నాలుగు గోడల మధ్యే చదువుకు అంకితమవుతున్న విద్యార్థుల శ్రేయస్సు కోసం ఈ చర్యలు అత్యవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ, "పిల్లల్లో ఉండే అపారమైన శక్తిని సరైన మార్గంలోకి మళ్లిస్తే వారు ఉత్తమ పౌరులుగా ఎదుగుతారు. వారంలో కనీసం మూడు రోజులైనా వారికి ఫిజికల్ ఫిట్‌నెస్, ఆటలు, ఇతర సహ పాఠ్యాంశ కార్యకలాపాల్లో శిక్షణ ఇవ్వాలి. ముఖ్యంగా ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదివే పిల్లలు తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నారు. దీనివల్ల మానసిక, శారీరక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఒత్తిడి తట్టుకోలేక కొందరు ఆత్మహత్యలకు పాల్పడిన విషాద సంఘటనలు కూడా ఉన్నాయి. ఆటలు ఆడటం వలన ఈ ఒత్తిడి గణనీయంగా తగ్గుతుంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా ప్రైవేట్ విద్యాసంస్థలకు సొంతంగా ఆటస్థలాలు లేవని, ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రం విశాలమైన మైదానాలు అందుబాటులో ఉన్నాయని నాగబాబు గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో "కామన్ ప్లే గ్రౌండ్ సిస్టమ్"ను అమలు చేయాలని సూచించారు. ఈ విధానం ద్వారా జిల్లా పరిషత్, మునిసిపల్, కార్పొరేషన్ పాఠశాలల్లోని మైదానాలను ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులు కూడా ఉపయోగించుకోవచ్చని వివరించారు. దీనికోసం ప్రైవేట్ యాజమాన్యాల నుంచి కనీస రుసుము వసూలు చేయాలని, ఆ మొత్తాన్ని సంబంధిత ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య సిబ్బంది నియామకం, మైదానాల నిర్వహణకు వినియోగించాలని సూచించారు. దీనివల్ల ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల మధ్య సత్సంబంధాలు, అవగాహన కూడా పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు. శారీరక దృఢత్వం ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లను ఆయన ఆదర్శంగా చూపారు. "70 ఏళ్ల వయసులో కూడా ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు ఎంతో చురుకుగా ఉన్నారు. ప్రతిరోజూ యోగా చేస్తూ ఉత్సాహంగా పరిపాలన సాగిస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గారు కీలక శాఖల బాధ్యతలు నిర్వర్తిస్తూనే మార్షల్ ఆర్ట్స్ సాధన కొనసాగిస్తున్నారు. ఇటీవల 'టైగర్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్' అనే అంతర్జాతీయ బిరుదు కూడా పొందారు" అని నాగబాబు ప్రశంసించారు. "ఇనుప కండరాలు, ఉక్కు నరాలు కలిగిన యువత ఈ దేశానికి కావాలి" అన్న స్వామి వివేకానంద మాటలను ఉటంకిస్తూ, మన విద్యార్థులను కేవలం పుస్తకాల పురుగులుగా కాకుండా శారీరకంగా, మానసికంగా బలమైన యువతగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. చదువుతో పాటు ఫిజికల్ ఫిట్‌నెస్, మార్షల్ ఆర్ట్స్, సెల్ఫ్ డిఫెన్స్, యోగా వంటివి పాఠ్యాంశాల్లో భాగం చేసేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ లను సభ ద్వారా కోరుతున్నానని చెబుతూ నాగబాబు తన ప్రసంగాన్ని ముగించారు.

## ఏపీలో టెక్ పాలన అమోఘం...
## సోషల్ మీడియాలోనూ ఆశ్చర్యం వ్యక్తం చేసిన బిల్ గేట్స్!

మొదటి పేజీ తరువాయి



గన్నవరం విమానాశ్రయంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, ఇతర మంత్రులు ఆయనకు స్వాగతం పలకగా, అమరావతిలోని సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ఆహ్వానించారు. అనంతరం చంద్రబాబుతో కలిసి ఆయన రియల్ టైమ్ గవర్నెన్స్ సిస్టమ్ కేంద్రాన్ని సందర్శించి, దాని పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆరోగ్యం, వ్యవసాయం, విద్య వంటి రంగాల్లో సాంకేతికత, ఏఐ ఆధారిత ఆవిష్కరణల వినియోగంపై ఇరువురు నేతలు చర్చించారు. 1990లలో గేట్స్‌తో జరిగిన తొలి సమావేశమే తనకు స్ఫూర్తినిచ్చిందని, ఇప్పుడు ఏపీలో టెక్నాలజీతో సాగుతున్న పాలనను ఆయనకు చూపించడం సంతోషంగా ఉందని చంద్రబాబు ఎక్స్ వేదికగా తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా గేట్స్ ఉండవల్లిలో అరటి తోటను సందర్శించి, సహజ వ్యవసాయ పద్ధతులను పరిశీలించారు. ఢిల్లీలో జరగనున్న ఏఐ సమ్మిట్‌కు వెళ్లే ముందు ఆయన ఏపీకి వచ్చారు. ఈ పర్యటనతో రాష్ట్రంలో ఆరోగ్యం, వ్యవసాయ రంగాల్లో పలు ప్రాజెక్టులకు మద్దతిస్తున్న గేట్స్ ఫౌండేషన్‌తో రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యం మరింత బలోపేతం కానుంది.

## గత ప్రభుత్వం తెచ్చిన ఆ జీవో
## పిల్లలను స్కూళ్లకు దూరం చేసింది: నారా లోకేశ్

మొదటి పేజీ తరువాయి




ప్రభుత్వ పాఠశాలలకు రేటింగ్ ఇచ్చామని, ఏపీలో 5 స్టార్ రేటింగ్ ఉన్నవి లేవని వెల్లడించారు. 40 శాతం 1, 2లో స్టార్‌లో ఉన్నాయని, అన్ని ప్రభుత్వ పాఠశాలలకు 3, 4 స్టార్ రేటింగ్ కు తేవాలన్నదే ప్రజాప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. పెండింగ్ వర్క్స్ పూర్తిచేయాల్సిన బాధ్యత తమపై ఉందని అన్నారు. ఎక్కడ తరగతి గదుల అవసరం ఉందో అక్కడ యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని నిర్ణయించామని అన్నారు. ఎస్ఎంసీ ఎకౌంట్ లో రూ.200 కోట్ల నిధులు ఉన్నాయని, బడ్జెట్ లో రూ.800 కోట్లు అదనంగా కేటాయించారని అన్నారు. ఈ రెండు కలిపి వచ్చే ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక మౌలిక సదుపాయాలకు రూ.వెయ్యి కోట్లు ఖర్చుచేసే అవకాశం ఉందని అన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఒక పద్ధతి ప్రకారం 5 స్టార్ రేటింగ్ తెచ్చే బాధ్యత ప్రజాప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. 2014-19 నడుమ చేసిన పనులకు సంబంధించి బిల్లుల చెల్లింపునకు చర్యలు చేపడతామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ, గత ప్రభుత్వం పాఠశాలల విషయంలో అస్తవ్యస్థ విధానాలు అవలంభించిందని అన్నారు. నాడు- నేడు పేరుతో పెద్దఎత్తున అక్రమాలకు పాల్పడిందని ఆరోపించారు. వాటి కారణంగా నేటికి కూడా అనేక చోట్ల అసంపూర్తి నిర్మాణాలు, మరుగుదొడ్ల నిర్మాణం పూర్తికాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఆధ్వర్యంలలో నూతన విద్యావిధానానికి శ్రీకారం చుట్టి, పెద్దఎత్తున ఉపాధ్యాయ పోస్టుల నియామకం చేపట్టినట్లు తెలిపారు. మనబడి - మన భవిష్యత్ పేరిట పాఠశాలలను ఉన్నత ప్రమాణాలతో తీర్చిదిద్దుతూ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా సన్నబియ్యంతో నాణ్యమైన భోజనం అందిస్తున్నారని అన్నారు. ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య భారీగా పెరుగుతోందని అన్నారు. అసంపూర్తిగా నిలిచిపోయిన భవనాలు, తరగతి గదులను సత్వరం పూర్తిచేయాల్సిందిగా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరుతున్నారని అన్నారు. 2019 ఎన్నికలకు ముందు తిత్లీ తుపానులో ఎన్నో పాఠశాలలు దెబ్బతిన్నాయని గుర్తు చేశారు. నాటి చంద్రబాబు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన పనులు పూర్తిచేసినప్పటికీ, టీడీపీ సానుభూతిపరులు పనులు చేశారనే కారణంతో వైసీపీ ప్రభుత్వం వాటి బిల్లులు చెల్లించలేదని అన్నారు. గత ఐదేళ్లలో నాడు-నేడు అక్రమాలపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అసంపూర్తిగా నిలచిపోయిన భవనాలు పూర్తి చేయాలని గౌతు శిరీష విజ్ఞప్తి చేశారు.

## విశాఖలో రాష్ట్రపతి ముర్ముకు స్వాగతం పలికిన
## గవర్నర్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



అమరావతి: భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నేటి సాయంత్రం విశాఖపట్నం చేరుకున్నారు. నగరంలోని ఐఎన్ఎస్ డేగా నౌకాదళ విమానాశ్రయానికి ప్రత్యేక విమానంలో వచ్చిన ఆమెకు రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, రాష్ట్ర మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి సాదరంగా స్వాగతం పలికారు. ఎంపీ శ్రీభరత్, మేయర్ పీలా శ్రీనివాస్, ఉన్నతాధికారులు కూడా రాష్ట్రపతిని ఆహ్వానించిన వారిలో ఉన్నారు. మంగళవారం (ఫిబ్రవరి 18) విశాఖ తీరంలో జరగనున్న ప్రతిష్ఠాత్మక 'అంతర్జాతీయ యుద్ధనౌకల సమీక్ష-2026'కు రాష్ట్రపతి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. భారత సాయుధ దళాల సుప్రీం కమాండర్‌గా ఆమె ఈ సమీక్షను పర్యవేక్షిస్తారు. ఈ కార్యక్రమంలో భారత నౌకాదళంతో పాటు పలు విదేశీ యుద్ధనౌకలు కూడా పాల్గొంటాయి. ఈ పర్యటనలో భాగంగా, ఫిబ్రవరి 19న జరిగే 'మిలన్ అంతర్జాతీయ సిటీ పరేడ్', 20న నిర్వహించే 'కాన్‌క్లేవ్ ఆఫ్ చీఫ్స్' కార్యక్రమాల్లో కూడా రాష్ట్రపతి పాల్గొంటారు. ఆమె పర్యటన నేపథ్యంలో విశాఖ నగరంలో పోలీసులు, నౌకాదళ అధికారులు పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ అంతర్జాతీయ ఈవెంట్, భారత నౌకాదళ శక్తిసామర్థ్యాలను ప్రదర్శించడంతో పాటు, మిత్రదేశాలతో సంబంధాలను బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.

## నల్లగొండకు ప్రకాశం బజార్ గుండెకాయ.

## పూలు పండ్ల వ్యాపారులకు ఎవరికి అన్యాయం జరగనీయం.

వారి వారి షాపుల పరిమాణాన్ని బట్టి తల కేటాయింపు జరుగుతుంది.

నేను పేదల మనిషిని... పేదలకు అన్యాయం.... చేయను ప్రజలకు సహాయం చేస్తాను...

నల్లగొండలో సూపర్ స్మార్ట్ సిటీగా తీర్చి దిద్దేందుకు ఈ కార్యక్రమాలు.

రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . ఫిబ్రవరి 17. (లోకల్ గైడ్ ) :నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ లోని ప్రకాశం బజార్లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పర్యటించినారు ప్రకాశం బజార్ లోని ఫుట్ పాత్ ఆక్రమణలు మంత్రి తొలగించి వేయించినారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నల్గొండకు గుండెకాయ ప్రకాశం బజార్ అన్నారు. ప్రకాశం బజార్లో రోజు 10,000 మంది వ్యాపారం నిమిత్తం ప్రజలు వస్తుంటారు అన్నారు. గతంలోచిన్నచిన్నవ్యాపారాలు, షాపులు ఉండేవి ఏలాంటి ఇబ్బంది అయ్యేది కాదు అన్నారు .వ్యాపారాలు పెరగడం, జనాభా పెరగడం వల్ల ప్రస్తుతం ట్రాఫిక్ జామ్ తో యాక్సిడెంట్లు అవుతున్నాయి అన్నారు . అందువల్లనే రోడ్డుపై ఫూట్ పాత్ పై ఉన్న పూలు,పండ్లు, దుకాణాలు,ఇతర చిన్న చిన్న షాపులను పాత కలెక్టరేట్ స్థలంలోకి తరలిస్తున్నాం అన్నారు .పూలు ,పండ్ల వ్యాపారులు ఎవరికి అన్యాయం జరగనీయం అన్నారు పాత కలెక్టరేట్ స్థలంలో ఉన్న డీసీఎంలను దేవరకొండ రోడ్ లో ఉన్న హౌసింగ్ బోర్డ్ స్థలంలోకి తక్షణమే తరలింపు జరుగుతుందన్నారు. వీధి వ్యాపారులందరికి స్థలం కేటాయింపు చేస్తామన్నారు.. 50, 70, 100 గజాల వారీగా స్థలాల కేటాయింపు జరుగుతుందన్నారు .వారి వారి షాపుల పరిణామాన్ని బట్టి స్థలంకేటాయింపు జరుగుతుందన్నారు . 60 ,70 షాపుల వాళ్ళుమాత్రమే ప్రకాశం బజార్లో ఫూట్ పాత్ పై ఉన్నారు అన్నారు .వీరందరికి స్థలాలు కేటాయిస్తాం అన్నారు .నేను పేదల మనిషిని...పేదలకు అన్యాయం చేయను అన్నారు .. పేదలకు సహాయం చేస్తాను అన్నారు . ప్రజలకు మేలు కలిగిందుకే ఈ పని చేస్తున్నామన్నారు . తాను చేస్తున్న ఈ పనిని ప్రజలు హర్షిస్తున్నారు అన్నారు .నల్గొండను సూపర్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేందుకే ఈ కార్యక్రమాలన్నీ అన్నారు.ప్రకాశం బజార్ రాకముందే లతీఫ్ షాప్ గుట్ట,పట్టణంలోని తదితర ప్రాంతాలను మంత్రి సందర్శించినారు.

## ప్రజాసేవే పరమావధిగా పదవీ ప్రమాణం

## అశ్వారావుపేట రాజకీయాల్లో మిండా హరి నవశకం!




అశ్వారావుపేట, లోకల్ గైడ్ :పదవులు శాశ్వతం కాదు ప్రజలకు చేసే సేవ మాత్రమే చరిత్రలో నిలిచిపోతుందని నమ్మే నాయకుడు, ప్రజా క్షేత్రంలో అజేయుడు మిండా హరి అశ్వారావుపేట మున్సిపాలిటీలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించారు. ఏఎస్ఆర్ నగర్ 10వ వార్డు కౌన్సిలర్గా ఆయన చేసిన పదవీ ప్రమాణం కేవలం ఒక పదవిని స్వీకరించడం కాదు, ఆ ప్రాంత అభివృద్ధికి అంకితమవ్వడమేనని నిరూపించారు. ?మిండా హరి అంటే అశ్వారావుపేట రాజకీయాల్లో ఒక సుదీర్ఘ అనుభవం. గతంలో రెండుసార్లు ఎంపీటీసీగా పనిచేసి, తనదైన ముద్ర వేసిన ఆయన, ఇప్పుడు నూతన మున్సిపాలిటీలో కౌన్సిలర్గా అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రధాన నాయకుడి వెన్నంటే ఉంటూ, నిబద్ధత గల అనుచరుడిగా పేరు తెచ్చుకున్న హరి, క్షేత్రస్థాయిలో ప్రజల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తిగా ఈ విజయాన్ని అందుకున్నారు.?పదవీ ప్రమాణం అనంతరం మిండా హరి మాట్లాడుతూ భావోద్వేగానికి లోనయ్యారు. మున్సిపల్ చైర్పర్సన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ సారథ్యంలో అశ్వారావుపేట పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. వారి అడుగుజాడల్లో నడుస్తూ, వార్డు ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. నాపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన ఏఎస్ఆర్ నగర్ ప్రజలకు నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను. నాకు దక్కిన ఈ బాధ్యతను ప్రజల సమస్యల పరిష్కారానికే అంకితం చేస్తాను. పట్టణ అభివృద్ధిలో భాగస్వామినై, ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలను అందిస్తానని మిండా హరి స్పష్టం చేశారు. ?మిండా హరి ప్రమాణ స్వీకారంతో ఏఎస్ఆర్ నగర్ ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంది. సామాన్య కార్యకర్త నుంచి కౌన్సిలర్ స్థాయికి ఎదిగిన ఆయన ప్రస్థానం అందరికీ స్ఫూర్తిదాయకమని స్థానికులు కొనియాడుతున్నారు. హరి నాయకత్వంలో తమ వార్డు రూపురేఖలు మారుతాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల ద్వారా

## సాధారణ పసవాలను పెంచాలి.

నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఫిబ్రవరి 17 ( లోకల్ గైడ్).:ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల ద్వారా సాధారణ ప్రసవాలను పెంచాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా, కనగల్ మండలం, పర్వతగిరి ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆరోగ్య ఉప కేంద్రంలోని రిజిస్టర్లను, మందుల స్టాక్, స్టోర్, మరుగుదొడ్లు, పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ అన్ని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలలో అన్ని రికార్డులను సరిగా నిర్వహించాలని, మందుల స్టాక్ రిజిస్టర్ ను అప్డేట్ చేయాలని, గర్భిణీ స్త్రీలకు ప్రతినెల నిర్వహించే పరీక్షలను సక్రమంగా నిర్వహించి ప్రసవ సమయానికి ప్రసవం జరిగేలా చూడాలని చెప్పారు. ప్రభుత్వ ప్రాథమిక వైద్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలను పెంచాలని, పేద ప్రజలకు మరిన్ని మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆస్పత్రిలోని మరుగుదొడ్లు తనిఖీ చేశారు. మందుల స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించిన సందర్భంగా ఆయా మందుల వివరాలను, వాటి అందుబాటును, అడిగి తెలుసుకున్నారు. కాగా ఆరోగ్య ఉప కేంద్రం భవనం పై పెచ్చులు ఊగుతూన్నాయని, మరమ్మతులు చేయించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖఅధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ప్రతిపాదనలు పంపించాలని చెప్పారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి , డాక్టర్ కృష్ణవేణి,జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, మెడికల్ అధికారి రామకృష్ణ, ఎం ఎల్ హెచ్ పి ఊర్మిల, ప్రియదర్శిని, ఆశ, ఏఎన్ఎంలు, తదితరులు ఉన్నారు.

## బరియల్ గ్రౌండ్ అభివృద్ధికి వినతి



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం కార్పొరేషన్ నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ గారి ఛాంబర్ నందు బరియల్ గ్రౌండ్ అభివృద్ధికి వినతి నగరంలో ఎంఱ సంఘానికి కేటాయించిన బరియల్ గ్రౌండ్ ప్రదేశంలో మౌలిక సదుపాయాల ఏర్పాటు కోసం సంఘ ప్రతినిధులు మేయర్ పునుకొల్లు నీరజ గారిని కలిసి వినతి పత్రం సమర్పించారు. వినతిపై మేయర్ గారు వెంటనే స్పందించి, అవసరమైన పనుల అంచనాలు (ఎస్టిమేషన్) సిద్ధం చేయడానికి సంబంధిత ాజు గారిని నియమించినట్లు తెలిపారు. త్వరలోనే మౌలిక సదుపాయాల పనులు ప్రారంభమై పూర్తికావాలని సంఘం సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు పాల్గొని, సమస్యను వివరించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# నల్లగొండకు గుండె కాలాంటి ప్రకాశం బజార్ లో ట్రాఫిక్ ను నియంత్రించేందుకే ఫుట్ పాతుల తొలగింపు.

నల్లగొండలో సూపర్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దరులో భాగమే.

రాష్ట్ర రోడ్డు భవనాల శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 (లోకల్ గైడ్): నల్గొండ ను సూపర్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడంలో భాగంగా జిల్లా కేంద్రానికి గుండెకాయలా ఉన్న ప్రకాశం బజార్లో ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు తక్షణ చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం 4 గంటల నుండే ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని లతీఫ్ సాబ్ గుట్ట, ప్రకాశం బజార్ తదితర ప్రాంతాలను సందర్శించారు. ప్రకాశం బజార్లో ఫుట్ పాత్ పై చిరు వ్యాపారులు , పూలు ,పండ్లు వ్యాపారాలు చేసుకునేవారు డివైడర్ మధ్యలో వాటిని ఏర్పాటు చేయడం వల్ల ట్రాఫిక్ రద్దీ పెరిగి ప్రమాదాలు సంభవిస్తున్నాయని చాలా రోజుల నుండి ప్రజలు తన దృష్టికి తీసుకొస్తున్నట్లు తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకుని తక్షణమే డివైడర్లను తొలగించి అక్కడ వ్యాపారాలు నిర్వహించుకునే సుమారు 60 నుండి 70 మంది పూలు, పండ్లు, ఇతర చిరు వ్యాపారుల దుకాణాలన్నింటిని జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయ స్థలంలోకి తరలించడం జరుగు తుందని స్పష్టం చేశారు. అక్కడ వ్యాపారాలు నిర్వహిం చుకునేందుకు అనువైన స్థలం ఉందని, అంతేకాక పార్కింగ్ కి ఇబ్బంది లేదని, ప్రస్తుతం ప్రకాశం బజార్లో 60 నుండి 70 మంది చిరు వ్యాపారులు ఫుట్పాత్ పై వ్యాపారాలు నిర్వహించుకుంటున్నారని, అలాంటి వారందరిని గుర్తించి వారికి పాత కలెక్టర్ కార్యాలయ స్థలంలో వారి షాపు పరిమాణాలను బట్టి 50, 70, 100 గజాల స్థలాలను కేటాయిస్తామని మంత్రి తెలిపారు. పాత కలెక్టర్ కార్యాలయం స్థలంలో ప్రస్తుతం ఉన్న డీసీఎం పార్కింగ్ ను దేవరకొండ రోడ్ లోని హౌసింగ్ బోర్డ్ స్థలంలోకి తక్షణమే మార్చాల్సిందిగా ఆయన ఆదేశాలు జారీ చేశారు. ప్రకాశం బజార్ లోని డివైడర్లను జెసిబి లో సహాయంతో అప్పటికప్పుడే తొలగించే చర్యలను చేపట్టారు. సాయంత్రంలోగా డివైడర్ తొలగింపును పూర్తి చేయాలని, అదేవిధంగా పాత కలెక్టరేట్ స్థలంలో సీసీ వేయించి మార్కింగ్, లైనింగ్ ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. ప్రకాశం బజార్లో భూగర్భ ఎలక్ట్రిసిటీ తో పాటు, సిసి రోడ్డు కొత్తగా వేయిస్తామని, ఇకపై ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ రద్దీ లేకుండా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి స్థానిక చిరు వ్యాపారుల తో మాట్లాడారు. వ్యాపారాలు నిర్వహించుకునే వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకుంటామని, ముఖ్యంగా పేదలకు ఎలాంటి ఇబ్బంది కలగనివ్వమని, అందరికీ షాపులను కేటాయించి ఉపాధి కల్పిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా గులాం ఖాదర్ పండ్ల వ్యాపారి నుండి మంత్రి అప్పటికప్పుడే 30 వేల రూపాయలు చెల్లించి పండ్లను కొనుగోలు చేసి అందరికీ పంపిణీ చేశారు. ప్రకాశం బజార్లో సుమారు రోజు 10,000 మంది వ్యాపారం నిమిత్తం సందర్శిస్తుంటారని, గతంలో చిన్న వ్యాపారాలు, షాపులు ఉండేవని, ఎలాంటి రద్దీ ఉండేది కాదని జనాభా పెరగడం, వ్యాపారాలు పెరగడం వల్ల ప్రస్తుతం విపరీతమైన రద్దీ ఏర్పడి ట్రాఫిక్ తో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకుని డివైడర్ తొలగింపు, పూలు, పండ్ల వ్యాపారాలు, చిరు వ్యాపారులను పాత కలెక్టరేట్ కార్యాలయం స్థలంలోకి తరలించాలని చేపట్టినట్టు మంత్రి వెల్లడించారు. పేదవారికి ఎప్పుడు తాను సహాయం చేస్తానని, పేదల పక్షాన ఉంటానని ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ అశోక్ రెడ్డి, డిఎస్పి శివరామిరెడ్డి, ట్రాన్స్కో, మున్సిపల్, తదితర అధికారులు, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి తదితరులు మంత్రి వెంట ఉన్నారు.




# కెసిఆర్ జన్మదిన అంటే తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఒక పండుగ.

అంకుటిత దీక్షతో పోరాటం కొనసాగించి ,ప్రాణాలను సైతం వెరవక..ఢిల్లీ కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన పోరాట యోధుడు, తెలంగాణ జాతిపిత కెసిఆర్.

మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి.ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 (లోకల్ గైడ్) :తెలంగాణ జాతిపిత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి... కల్వకుంట చంద్రశేఖర రావు 72 వ జన్మదిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.పెద్ద ఎత్తున హాజరైన నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానుల హర్షద్వానాల మధ్య నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడుతూ కెసిఆర్ జన్మదినము అంటే తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఒక పండుగని,అకుంఠిత దీక్షతో పోరాటం కొనసాగించి, ప్రాణాలకు సైతం వెరవక.. ఢిల్లీ కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని,సాధించిన పోరాట యోధుడని, తెలుగు జాతి పిత అని.. కొనియాడారు. రాదే రాదనుకున్న తెలంగాణను తీసుకొచ్చి, వ్యవసాయ విద్యుత్, ఐటీ రంగాల్లో అభివృద్ధి సాధించడమే కాకుండా, యువతకు ఉద్యోగాల కల్పనలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, సాగునీటి కొరకు,కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులు, రైతుబంధు రుణమాఫీ, వృద్ధులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ కేసిఆర్ కిట్ లాంటి అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను.. అమలుపరచి దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దారని, గత రెండున్నర సంవత్సరాలుగాకాంగ్రెస్ హయాంలో. అభివృద్ధి ఆగిపోయిందని సంక్షేమం అటకెక్కిందని.. రైతులు ఉద్యోగులు మహిళలు పెన్షనర్లు.. తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. సంబంధ వర్గాల వారు మళ్లీ కేసీఆర్ రావాలని కేసీఆర్ ప్రభుత్వమే కావాలని కోరుకుంటున్నారని..అన్నారు.వారు మంచి ఆయురారోగ్యాలతో.. మళ్లీ తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పదవి చేపట్టాలని, తెలంగాణ ప్రజల ఆశలు నెరవేర్చే విధంగా వారికి.. భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటూ నల్లగొండ ప్రజల తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేస్తున్నామని అన్నారు. అంతకుముందు ఉదయం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రివద్ద... నగర అధ్యక్షులు బోనగిరి దేవేందర్ రోగులు వారి బంధువులకు ఆల్పాహారం కెసిఆర్ జన్మదిన సందర్భంగా అందజేశారు..

### జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు

రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, చీరా పంకజ్ యాదవ్ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి నిరంజన్ వలి.. మాజీ ఆర్.ఓ మాలే శరణ్య రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టె మల్లికార్జున రెడ్డి,నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ ఎంపీపీ ఎస్కే కరీం పాషా, కంచనపల్లి రవీందర్ రావు, లొడంగి గోవర్ధన్ నగర పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్ నల్గొండ పార్టీ అధ్యక్షులు దేప వెంకటరెడ్డి, సింగం రామ్మోహన్, అభిమన్యు శ్రీనివాస్ బక్క పిచ్చయ్య, మారగోని గణేష్ కార్పొరేటర్ లు గోపగోని స్వాతి రాజశేఖర్, పెరిక యాదయ్య దొడ్డి రమేష్, రత్నగిరి శ్రీనివాస్ కుందూరు ప్రవీణ్ రెడ్డి ... రావుల శ్రీనివాసరెడ్డి గుండ్రెడ్డి యుగంధర్ రెడ్డి బొజ్జ



వెంకన్న గుండబోయిన జంగయ్య, బడుపుల శంకర్ వనపర్తి నాగేశ్వరరావు కందుల లక్ష్మయ్య, సింగం లక్ష్మి కొండ్ర స్వరూప మర్రి రేణుక కంచర్ల విజయ, విద్యార్థి నాయకుడు బొమ్మరబోయన నాగర్జున, కంకణాల వెంకటరెడ్డి, తో పాటు పలువురు సర్పంచులు నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# పెన్షన్ల కోసం ఎదురుచూపులు

- 7 ఏళ్లు గడుస్తున్నా అందని చేయూత.
- తీవ్ర నిరీక్షణలో వృద్ధులు, వితంతువులు.
- నిత్యం అధికారులు, కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు.
- పట్టించుకోని అధికార యంత్రాంగం.




లోకల్ గైడ్/తాండూర్ : నూతనంగా చేయూత పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులకు నిరీక్షణ తప్పడం లేదు. గత ఎన్నికల హామీలో భాగంగా అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్లు పెంచి ఇస్తామన్న కాంగ్రెస్ సర్కార్ రెండేళ్లు దాటినా స్పందించడం లేదు. దీంతో లబ్దిదారులు ఎప్పుడు ఇస్తారని ఎదురు చూస్తున్నారు. మరోవైపు భర్తలు కోల్పోయి ఒంటరిగా మిగిలిన మహిళలతో పాటు 57 ఏళ్ళు దాటిన వారందరూ కొత్త చేయూత పింఛన్ల కోసం దరఖాస్తు చేస్తు న్నారు. వీరితో పాటు ఎంతో మంది వితంతువులు, అర్హులైన వృద్ధులతో పాటు దివ్యాంగులు నిత్యం అధికారులు, రాజకీయ నాయకులు, కార్యాలయాల చుట్టూ తిరిగి విసిగిపోతున్నారు. కొత్త పింఛన్ కోసం మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకున్నప్పటికీ నేటికీ మంజూరుకు నోముకోలేదు. దీంతో కుటుంబంలో కొడుకులు చేరదీయక అనేకమంది వృద్ధులు, నిస్సహాయకులు ఎప్పుడొస్తాయా పెన్షన్లు అని వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు.

### భారంగా కుటుంబ పోషణ.

భర్త మరణించిన వితంతువులు,57 సంవత్సరాలు పైబడిన వృద్ధులు కుటుంబాన్ని పోషించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యాప్తంగా 2019 నుంచి

ఇప్పటివరకు అనేక మంది పింఛన్ కోసం మండల పరిషత్ కార్యాలయం, పంచాయతీ కార్యదర్శిల వద్ద దరఖాస్తు చేసుకున్నారు. పలు సందర్భాల్లో మండల అధికారులు పంచాయతీ కార్యదర్శులకు పింఛన్ దరఖాస్తులను ఆన్లైన్ చేయించాలని సూచించిన ప్పటికీ



### ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాలే.

నూతన చేయూత పింఛన్ల కోసం అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరి స్తున్నాము.

ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి పెన్షన్లకు సంబంధించి ఎలాంటి ఆదేశాలు రాలేవు. ఆదేశాలు వచ్చిన వెంటనే అర్హులైన వారికి పెన్షన్ మంజూరు చేస్తామని పెద్దేముల్ మండల ఇన్చార్జి ఎంపీడీవో రతన్ సింగ్ తెలిపారు.

## అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ లో గీతం
# విద్యార్థికి కాంస్య పతకాలు




పటాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి ): హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో చివరి ఏడాది బీ.టెక్. (సీఎస్ఈ) విద్యార్థి ఎస్.వీరంద్ర ఫిబ్రవరి 4 నుంచి 8వ తేదీ వరకు న్యూఢిల్లీలోని ఇందిరా గాంధీ అరీనాలో నిర్వహించిన ఐదవ ఇండియా ఓపెన్ ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ కప్-2026 పోటీలలో రెండు కాంస్య పతకాలు సాధించారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో దాదాపు పది దేశాలకు చెందిన అథ్లెట్లు పాల్గొన్నారు. సీనియర్ కేటగిరీలో పోటీపడిన వీరంద్ర అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. ఆయనతో పాటు తెలంగాణ బృందంలోని ఇతర సభ్యులు కూడా ప్రతిభ కనబరచి కిక్ లైట్, లైట్ కాంటాక్ట్, జూనియర్ విభాగాలలో బంగారు, వెండి పతకాలను గెలుచుకున్నారు.గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, స్పోర్ట్స్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం. నారాయణరావు చౌదరి తదితరులు వీరంద్ర సాధించిన విజయానికి అభినందనలు తెలియజేశారు. ఆయన అంకితభావాన్ని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ పోటీలలో రాణించడానికి కృషి చేయమని ప్రోత్సహించారు.

## 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ క్రీడలకు సర్వం సిద్ధం

- సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం.రమేష్




సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆతిథ్య మిస్తున్న 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2026 నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని సీపీ డాక్టర్ ఎం.రమేష్ తెలిపారు. క్రీడలకు సంబంధించిన వసతి, భోజనం, రవాణా, భద్రతా ఏర్పాట్లను ఆయన స్వయంగా సమీక్షించారు. రాష్ట్రంలోని 3 కమిషనరేట్లు, 7 జోన్లు, గ్రేహౌండ్స్, ఆక్టోపస్, ఇంటెలిజెన్స్, రైల్వే పోలీస్, టీఎస్ఎస్పీ బెటాలియన్ల నుంచి మొత్తం 2,532 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు. వీరిలో 1,933 మంది పురుషులు, 599 మంది మహిళా సిబ్బంది ఉన్నారు. మొత్తం 31 రకాల క్రీడా పోటీలు నిర్వహించనున్నారు. అథ్లెటిక్స్, కబడ్డీ, ఫుట్‌బాల్, హాకీ, స్విమ్మింగ్, షూటింగ్, బ్యాడ్మింటన్, యోగా తదితర విభాగాలలో పోటీలు జరుగనున్నాయి. క్రీడాకారులకు తెలంగాణ పోలీస్ అకాడమీ లోని బ్లాకులలో 806 పడకల వసతి, పౌష్టికాహారం, వైద్య సదుపాయాలు కల్పించారు. ఫిబ్రవరి 18న సైబరాబాద్ కార్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్‌లో ప్రారంభోత్సవం జరుగుతుంది. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం, దుర్గం చెరువు, లాల్ బహదూర్ శాస్త్రి స్టేడియం తదితర వేదికలలో పోటీలు నిర్వహించ నున్నారు. ఫిబ్రవరి 20న 'బడా ఖానా సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. క్రీడాకారుల సౌకర్యాల విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని నోడల్ అధికారులకు సీపీ ఆదేశించారు. ఈ క్రీడలు పోలీసు సిబ్బందిలో ఐక్యతను బలోపేతం చేయడంతో పాటు వృత్తి ఒత్తిడికి ఉపశమనం కలిగిస్తాయని ఆయన పేర్కొన్నారు.

# యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో 60 ల్యాప్‌టాప్‌ల చోరీ కేసును

-ఛేదించి ముగ్గురు నిందితుల అరెస్ట్ చేసిన పోలీసులు

-ల్యాప్‌టాప్‌లు, వాహనాలు స్వాధీనం



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): కేంద్రీయ విశ్వవిద్యాలయం పరిధిలోని సీఆర్ రావు ఎఐఎంఎస్ ప్రాంగణంలో జరిగిన 60 ల్యాప్‌టాప్‌ల దొంగతనం కేసును గచ్చిబౌలి పోలీసులు విజయవంతంగా ఛేదించారు. ఈ ఘటనలో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, దొంగిలించిన మొత్తం 60 ల్యాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకున్నట్లు గచ్చిబౌలి ఇన్‌స్పెక్టర్ కె.బాలరాజు తెలిపారు. ఫిబ్రవరి 9వ తేదీన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో బిఎన్ఎస్ సెక్షన్లు 331(4), 305(ఎ) కింద కేసు నమోదు చేశారు. ఫిర్యాదు అందిన వెంటనే ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి, సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాల ఆధారంగా నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో కూకట్‌పల్లి ప్రాంతానికి చెందిన రెగుల చంద్ర శేఖర్ (30), అలాగే బీటెక్ విద్యార్థులు చెరుకూరి సాయి చరణ్ (19), అశ్విన్ రావు (19)లను అరెస్టు చేశారు. అనంతరం వారిని కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించింది. నిందితులు రాత్రి సమయంలో అక్రమంగా ప్రాంగణంలోకి ప్రవేశించి 60 ల్యాప్‌టాప్‌లను అపహరించి నట్లు విచారణలో వెల్లడైంది. ఆదివారం గౌలిదొడ్డి ప్రాంతంలోని నెక్స్ జెన్ హాస్టల్ సమీపంలో వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుండి దొంగిలించిన 60 ల్యాప్‌టాప్‌లు, మూడు మొబైల్ ఫోన్లు, అలాగే నేరానికి ఉపయోగించిన రెండు కార్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ పి. నరేష్ దర్యాప్తు చేయగా, గచ్చిబౌలి ఇన్‌స్పెక్టర్ కె. బాలరాజు మార్గదర్శకత్వంలో ఏసీపీ జి.వెంకట రమణ గౌడ్, అదనపు డీసీపీ ఎన్.ఉదయ్ రెడ్డి, డీసీపీ శ్రీనివాస్ పర్యవేక్షణలో విచారణ కొనసాగుతున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## మూఢనమ్మకంతో మృతదేహాన్ని నాలుగు రోజులు -ఇంట్లోనే ఉంచిన ఘటన..కూకట్‌పల్లిలో కలకలం



కూకట్ పల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): నగరంలోని కూకట్ పల్లి పరిధిలో సంచలన ఘటన చోటుచేసుకుంది. స్థానిక అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న శైలజ (43) అనారోగ్యంతో మృతి చెందింది. అయితే ఆమెను దేవుడు మళ్లీ బతికిస్తాడనే మూఢనమ్మకంతో కుటుంబ సభ్యులు మృత దేహాన్ని నాలుగు రోజుల పాటు ఇంట్లోనే ఉంచి ప్రార్థనలు నిర్వహించారు. మృతురాలి తల్లి శమంతకమణి, తోబుట్టు వులు జయరాం, సునీతలు ఏసుప్రభువు తిరిగి ప్రాణం పోస్తాడనే నమ్మకంతో అంత్యక్రియలు నిర్వహించ కుండా మృతదేహాన్ని ఇంట్లోనే ఉంచినట్లు తెలిసింది. నాలుగు రోజుల తరువాత అపార్ట్‌మెంట్ లో దుర్వాసన రావడంతో స్థానికులు విషయాన్ని గమనించి అంత్యక్రియలు చేయాలని కుటుంబ సభ్యులకు సూచించారు. అయితే ఈ విషయంలో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకుని మృతదేహాన్ని స్వగ్రామమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కైకలూరుకు తరలించారు. ఈ ఘటన సమాజంలో ఇంకా కొనసాగుతున్న మూఢ నమ్మకాల ప్రభావాన్ని స్పష్టంగా చూపిస్తోంది. వైద్యపరంగా మరణం నిర్ధారణ యిన తరువాత కూడా తిరిగి జీవితం పొందుతారనే నమ్మకం ప్రమాదకర పరిణామాలకు దారితీస్తుంది. ఇటువంటి సంఘటనలు ప్రజలలో అవగాహన లోపాన్ని సూచిస్తున్నాయి. మత విశ్వాసాలు వ్యక్తిగతమైనవే అయినప్పటికీ, చట్టపరమైన, ప్రజారోగ్య పరమైన అంశాలను విస్మరించడం సమాజానికి ఇబ్బందులు కలిగిస్తుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ప్రజలలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడం, మూఢ నమ్మకాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అవసరం. పోలీసులు ఘటనపై పూర్తి వివరాలు సేకరిస్తున్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వైద్య సేవా రంగంలో విశిష్ట సేవలకు అవార్డు

-డాక్టర్ శ్రీధర్ రెడ్డికి ముఖ్య అతిథిగా అవార్డు ప్రదానం




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వైద్య, స్వచ్ఛంద సేవా రంగాలలో విశిష్ట సేవలు అందించిన డాక్టర్ శ్రీధర్ రెడ్డికి ఘన సన్మానం నిర్వహించి అవార్డును అందజేశారు. సమాజ సేవ పట్ల నిబద్ధతతో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించిన ఆయనకు ఈ అవార్డు ప్రదానం చేయడం గర్వకారణమని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థుల అభ్యున్నతిని లక్ష్యంగా పెట్టుకుని డాక్టర్ శ్రీధర్ రెడ్డి ఉచిత వైద్య శిబిరాలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, విద్యా ప్రోత్సాహ కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఉచిత సేవలు అందిస్తూ వారికి మార్గదర్శకత్వం చూపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ రామస్వామి యాదవ్ మాట్లాడుతూ..సమాజానికి అంకితభావంతో సేవలందిస్తున్న డాక్టర్ శ్రీధర్ రెడ్డి వంటి వ్యక్తులు యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. అనంతరం ఆయన చేతుల మీదుగా డాక్టర్ శ్రీధర్ రెడ్డికి అవార్డు ప్రదానం చేశారు. సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, సంఘ సభ్యులు పాల్గొని డాక్టర్ శ్రీధర్ రెడ్డిని అభినందించారు.

# శేరిలింగంపల్లి జోన్‌లో ప్రజావాణి లో24 వినతులు స్వీకరణ

-తక్షణ చర్యలకు జోనల్ కమిషనర్ హేమంత్ భోర్ఖడే ఆదేశం




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి జోన్ వ్యాప్తంగా సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. జోనల్ కార్యాలయంతో పాటు నార్సింగ్, అమీన్ పూర్, పటాన్ చేరు, మియాపూర్, శేరిలింగంపల్లి సర్కిళ్లలో అధికారులు ప్రజల నుండి వినతులను స్వీకరించారు. మొత్తం 24 వినతులు అధికారులకు అందాయి. ఇందులో జోనల్ కార్యాలయం లో 5, శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో 8, నార్సింగ్ సర్కిల్ కార్యాలయంలో 3, మియాపూర్ సర్కిల్ కార్యాలయంలో 5, అమీన్ ఆర్ సర్కిల్ కార్యాలయంలో 3 వినతులు వచ్చాయి. పట్టణ ప్రణాళిక, పన్ను విభాగం, ఇంజనీరింగ్ శాఖలకు సంబంధించిన సమస్యలపై ప్రజలు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే మాట్లాడుతూ.. ప్రజావాణిలో వచ్చిన వినతులపై సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి వినతిని అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి, క్షేత్రస్థాయిలో పరిశీలనలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి, తీసుకున్న చర్యలను తిరిగి ప్రజలకు తెలియజేయాల ని సూచించారు. జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే ఆయా విభాగాల అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని వినతులను స్వీకరించారు.

## ఘనంగా యువనేత నల్లమోతు సిద్దార్థ పుట్టినరోజు వేడుకలు
## కేక్ కట్ చేసి తినిపించిన భాస్కర్ రావు, ఇతర ప్రజాప్రతినిధులు

మిర్యాలగూడలో బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు



మిర్యాలగూడ ఫిబ్రవరి 17 (లోకల్ గైడ్ తెలంగాణ) :బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్దార్థ పుట్టినరోజు వేడుకలు మిర్యాలగూడ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు తన తనయుడు నల్లమోతు సిద్దార్థ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి కేక్ కట్ చేసి నల్లమోతు సిద్దార్థకు తినిపించారు. నల్లమోతు సిద్దార్థ పుట్టినరోజు సందర్భంగా మిర్యాలగూడలో బీఆర్ఎస్ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. అనంతరం యువజన నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు రక్తదానం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు, నల్లగొండ జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎడవల్లి శ్రీనివాస్ రెడ్డి,కౌన్సిలర్ దినేష్, షోయబ్, తదితరులు పాల్గొన్నారు .

## కార్యసాధకుడు 'కేసీఆర్'
## బీఆర్ఎస్ అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశానికే దిక్సూచి

మిర్యాలగూడలో ఘనంగా తెలంగాణ తొలి సీఎం.

కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాప్రతినిధులతో కలిసి కేక్ కట్ చేసిన

మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు



మిర్యాలగూడ ఫిబ్రవరి 17 (లోకల్ గైడ్ తెలంగాణ ):తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కేసీఆర్ కార్యసాధకుడు అని మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు అభివర్ణించారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ నిర్వర్తించిన కృషి చరిత్రాత్మకమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసినప్పుడు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలే కాకుండా ప్రకటించని హామీలను కూడా ఒక్కోటి నెరవేర్చిన మాహానేత కేసీఆర్ అని కొనియాడారు. కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో రెడ్డి కాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన భారీ కేకును కట్ చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులంతా ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకొని కేసీఆర్ పుట్టినరోజును వేడుకలా నిర్వహించుకున్నారు. అనంతరం శెట్టిపాలెం, వేములపల్లి గ్రామాల్లో నిర్వహించిన రక్తదానం శిబిరాల్లో భాస్కర్ రావు పాల్గొని మాట్లాడారు. మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి పలువురు యువకులు రక్తదానం శిబిరంలో పాల్గొని రక్త దానం చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు వారిని అభినందించారు. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన పథకాలు రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాలకూ ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. తెలంగాణ మాదిరి దేశం కూడా అభివృద్ధి చెందాలంటే కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందని ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహా రెడ్డి, జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్దార్థ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అన్నభీమోజు నాగార్జున చారి, యడవల్లి శ్రీనివాస్ రెడ్డి, షోయబ్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, కేసీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ శాఖలో టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్ల సేవలను కొనసాగించాలి

-అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)కు వినతి పత్రం అందజేసిన

-రంగారెడ్డి జిల్లా టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లు



రంగారెడ్డి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్ల సేవలను నిలిపివేయాలనే సీసీఎల్ఏ కార్యాలయం నుండి ఇటీవల జారీ చేసిన మెమోపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, రంగారెడ్డి జిల్లా టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లు జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) కు వినతి పత్రం సమర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 632 మంది టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లు పనిచేస్తుండగా, రంగారెడ్డి జిల్లాలో 42 మంది సేవలందిస్తున్నారు. తమ సేవలను నిలిపివేస్తే, తమతో పాటు కుటుంబ సభ్యుల భవిష్యత్తు అనిశ్చితిలో పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాల కాలంలో నియమించబడిన తాము అనేక సంవత్సరాలుగా రెవెన్యూ శాఖలో నిరంతరా యంగా సేవలందిస్తూ, శాఖ పరిపాలనలో కీలక పాత్ర పోషిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం తమలో చాలా మంది వయోపరిమితి దాటిపోయి నందున ఇతర ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హత కోల్పోయిన పరిస్థితి ఏర్పడిందని వివరించారు. ఈ నేపథ్యంలో 632 మంది సిబ్బంది, వారి కుటుంబాల సామాజిక భద్రత, ఆర్థిక స్థిరత్వం పూర్తిగా ఈ ఉద్యోగంపై ఆధారపడి ఉందని, సేవలను నిలిపివేస్తే తీవ్ర ఆర్థిక, సామాజిక సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని విన్నవించారు. అందువల్ల మెమోను పునఃపరిశీలించి తమ సేవలను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లు రమేష్, రాజు, అనిల్, శ్రీనివాస్, పరమేశ్వర్, సుజాత, కామాక్షి, వనజ, వివిధ కలెక్టరేట్, ఆర్డీఓ, మండల కార్యాలయాల ఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ ఎమ్మెల్యే కి బీసీ సంఘాల తరపున ప్రత్యేక ధన్యవాదాలు.

బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్



మిర్యాలగూడ ఫిబ్రవరి 17 (లోకల్ గైడ్,తెలంగాణ) :మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ పీఠం బీసీలకు కేటాయించినందుకు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కి కృతజ్ఞతలు ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ జనరల్ మహిళగా రిజర్వ్ అయిన సందర్భంగా బీసీ మహిళలకు చైర్మన్ పదవి కేటాయించాలని బీసీ సంఘం పెద్ద ఎత్తున ఎమ్మెల్యే కి విన్నవించుకున్న సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఇచ్చిన మాట ప్రకారం బీసీలను గౌరవించి మున్సిపల్ చైర్మన్ గా శ్రీమతి చిలుకూరి సుధా బాలకృష్ణ కి మున్సిపల్ పీఠం కల్పించినందుకు వారికి ధన్యవాదాలు ఇలాగే బలహీన వర్గాలకు ఎల్లవేళలా సహకరిస్తూ పేద వర్గాలకు న్యాయం కల్పించే దిశగా మీరు ముందుకు సాగాలని ఆయన కోరారు జనరల్ మహిళగా రిజర్వ్ అయిన మున్సిపల్ పీఠం బీసీలకు కేటాయించడం నిజంగా హర్ష నీయం అయిన సందర్భం. బీసీ సంఘం తరఫున మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కి, ఎంపీ రఘు రెడ్డి కి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఆయన అన్నారు.. కార్యక్రమంలో వెంకటేష్, అంజి, సతీష్, జక్కా నాగేశ్వరరావు, ఉమేష్ చంద్ర, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వికాసిత్ నారాయణపేట బిజెపి పాలకవర్గం లక్ష్యం
## బీజేపీకి పట్టం కట్టిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు
## బిజెపి పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్




నారాయణపేట ఫిబ్రవరి 17(లోకల్ గైడ్,మున్సిపాలిటీ బిజెపి నూతన పాలకవర్గం నారా యణపేట వికాసిత్ లక్ష్యంగా పని చేస్తుందని నారాయణ పేట పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్ అన్నారు. మంగళవారం ఆయన విలే కరుల సమావేశంలో బి జె వి ఎం పట్టణ అధ్యక్షుడు మణి కంఠ, మీడియా ఇంఛార్జి కిరణ్ లతో కలిసి మాట్లాడు తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారం,ఎంపి డి కే అరుణ సహకారంతో పట్టణాన్ని అభి వృద్ధి పథంలో నడిపిస్తామని అన్నారు.బిజెపి జెండాను నారాయణపేట మున్సిపాలి టీ పై ఎగుర వేయడానికి సహకరించిన పట్టణ ఓటర్లు అందరికీ ధన్యవాదాలు తెలి పారు. అభ్యర్థుల ఎన్నిక దగ్గర నుండి ఎన్నికల పూర్తి అయ్యి చైర్మన్ ప్రమాణ స్వీకా రం వరకు సహకారం అందిం చిన ఎంపీ డికే అరుణ కు ధన్యవాదాలుతెలిపారు.అలాగే ప్రతి వార్డులో ప్రచారం నిర్వహించి బిజెపి అభ్యర్థుల ను గెలిపించేందుకు కృషి చేసిన బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామా జీ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే. రతంగ్ పాండు రెడ్డి, ఎన్నికల ఇంచార్జీ శ్రీకాంత్ రెడ్డి,కో కన్వీనర్లు రఘు రామ య్య గౌడ్,మిర్చి వెంకటయ్య లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పట్టణంలోని 24 వార్డ్ లకు గాను 12 సీట్లు బీజేపీ కి అందించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రజ లు ఎల్లపుడు మాకు సూచన లు సలహాలు అందించి మాకు మార్గదర్షకత్వం గా ఉన్న మీడియాకు కృతజ్ఞ తలు తెలిపారు.కొద్ది తేడాతో కొన్ని వార్డ్ లు కోల్పోయిన ప్పటికీ గెలుపు అంచుదాకా తీసుకెళ్లిన ప్రతి ఒక్కరికి, పోస్టల్ బ్యాలెట్ బీజేపీ కి అనుకూలంగా వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ప్రజల అభిమానం ఎల్లపుడు ఇలాగే ఉండాలని కోరారు.

## వార్డులో లో ఓల్టేజీ సమస్య తీర్చండి
## ఎస్సీ కి కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ వినతి



నారాయణపేట ఫిబ్రవరి 17(లోకల్ గైడ్,నారాయణపేట పట్టణం మూడవ వార్డులో లోల్టేజి తో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే స్పందించి సమస్య పరిష్కరించాలని మూడవ వార్డు కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ విద్యుత్ శాఖ ఎస్సీ నవీన్ కుమార్ ను కోరారు.మంగళవారం ఆయన కార్యాలయంలో కలిసి ఎస్సీ నీ సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె వార్డులో విద్యుత్ సమస్యపై వివరిస్తూ అదనపు ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేసి లోల్టేజి సమస్యను పరిష్కరించాలని కొత్తగా ఏర్పాటు చేసిన స్తంభాలకు కరెంట్ తీగలు అమర్చాలని కోరారు.కాగా నూతనంగా కౌన్సిలర్ గా ఎన్నికైన కాకర్ల నారాయణమ్మ ను ఎస్సీ నవీన్ శాలువాతో సన్మానించి సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ ఈ మహేష్, సిబ్బంది పాషా,మల్లేష్,సందీప్,చందు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సిఎం.కేసీఆర్ జన్మదిన వేడుకలు



నారాయణపేట ఫిబ్రవరి 17(లోకల్ గైడ్,తెలంగాణ రాష్ట్రతొలి ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72 వ జన్మదిన వేడుకలు నారాయణపేట లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ శాసనస భ్యులు బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్. రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం లిపట్టణ అధ్యక్షుడు విజయ సాగర్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు విజయ్ సాగర్ మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖర రావు తెలంగాణ ఖ్యాతిని భారత దేశమంత వ్యాపింప చేసి దేశంలో తెలంగాణ ఉనికిని చాటిన గొప్ప మహనీయుడు అన్నారు. తెలంగాణ రాష్ట్రం లో ఏర్పాటు చేసిన పథకాల ను అన్ని రాష్ట్రాలకు ఆదర్శ ప్రాయంగా నిలవడం జరి గిందన్నారు. ఇందులో మిషన్ భగీరథ మిషన్ కాకతీయ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా జిల్లా కేంద్రంలోని ఓల్డ్ ఏజ్ హోమ్లో లో ,చిన్నపిల్లల ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేసి యాదగిరి రోడ్డులోగల పార్టీ కార్యాల యంలో కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో 7వార్డ్ కౌన్సిల ర్ భరత్ 3వార్డ్ కౌన్సిలర్ నారా యణమ్మ నాయకులు తిరుపతమ్మ, సుదర్శన్ రెడ్డి ప్రతాపరెడ్డి కన్న జగదీష్ రామ్ రెడ్డి గురు లింగప్ప కోటకొండ రాములు గట్టు రఘు తిరుపతి మొగులప్ప,రఘు బోయ లక్ష్మణ్ పూడూరు శీను సురేందర్రెడ్డి మల్కేడ్ అనిల్ కుమార్ కమల్ బాలు హనుమంతు దేవరాజ్ ముఖ్యమైన కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేట నూతన చైర్మెన్, వైస్ చైర్మన్ లకు ఘన సన్మానం



నారాయణపేట ఫిబ్రవరి 17:నారాయణపేట మున్సిపాలిటీ నూతన చైర్మెన్ కొండా శ్వేత సత్యయాదవ్, వైస్ చైర్మన్ మంజుల జి ఆర్ రెడ్డి లను మంగళవారం అధి కారులు,మిత్రమండలి సభ్యులు,అభిమానులు శాలువా లు,పూలమాలలతో ఘనంగా సన్మానించి మిఠాయిలు తిని పించారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు సన్మానిం చి అభినందనలు తెలిపా రు.మున్సిపల్ కమిషనర్ నర్సయ్య,సిబ్బంది వారిని సన్మానించి మిఠాయిలు తినిపించి అభినందనలు తెలిపారు.అలాగే స్నేహ మిత్ర మండలి సభ్యులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శీల చంద్రశేఖర్ రెడ్డి,డి.మల్లేష్, మిర్చివెంకటయ్య,సైదప్ప,బిజెపి నాయకులు శేఖర్ గౌడ్,జలాల్పూర్ నారాయ ణరెడ్డి తదితర అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి సన్మానించారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



మిర్యాలగూడ ఫిబ్రవరి 17 (లోకల్ గైడ్,తెలంగాణ ): వేములపల్లి మండల పరిధిలోని ఆమనగల్లు గ్రామంలో సూర్యాపేట లయన్స్ క్లబ్ ఆఫ్ ఐ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఫిబ్రవరి18 బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సూర్యాపేట లయన్స్ క్లబ్ చైర్మన్ మిర్యాల సుధాకర్ తెలిపారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం మూడు గంటల వరకు నిర్వహించే ఈ శిబిరంలో కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించుచున్నట్లు తెలిపారు. వైద్యులకు ఎలాంటి ఫీజు లేకుండా రోగులను పరిశీలించి అవసరమైతే కంటికి శస్త్ర చికిత్సలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కంటి సమస్యతో బాధపడుతున్న వారు వారి వెంట ఆధార్ కార్డు తీసుకొని రాగలరని మిర్యాల సుధాకర్ తెలిపారు.

## ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని పునఃసమీక్షించాలి

-రంగారెడ్డి జిల్లా టీజీఓ డాక్టర్ కె.రామరావు, శ్రీనేష్ కుమార్ నోరి




రంగారెడ్డి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): రంగారెడ్డి జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ కె.రామరావు, కార్యదర్శి శ్రీనేష్ కుమార్ నోరి ఆధ్వర్యంలో మంగళవారం ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈ హెచ్ ఎస్ - ఎంప్లాయిస్ హెల్త్ స్కీం)పై సమగ్ర పునఃసమీక్ష చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. జిల్లా స్థాయి అధికారుల నుంచి, ఇతర సభ్యుల నుంచి అందిన సూచనలు, ప్రతిపాదనల ఆధారంగా రూపొందించిన ఈ వినతిపత్రాన్ని టీజిఓ సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి బి.శ్యామ్ కలిసి అందజేశారు. రాబోయే రోజులలో ప్రభుత్వంతో జరగనున్న చర్చల సందర్భంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఈహెచ్ ఎస్ అమలులో ఉన్న లోపాలు, ఆసుపత్రుల ఎంపిక, క్యాష్‌లెస్ చికిత్స సౌకర్యాల వంటి అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, ఉద్యోగులకు అనుకూలంగా మార్పులు చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఉద్యోగుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఈహెచ్ ఎస్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగస్తులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి



గద్వాల, లోకల్ గైడ్ :జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్ నందు ఇంటర్ విద్య, పాఠశాల విద్య, రెవెన్యూ, పోలీసు, రవాణా, వైద్య ఆరోగ్యం, విద్యుత్ తదితర శాఖల అధికారులతో ఇంటర్ పరీక్షల నిర్వహణపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 25 నుండి మార్చ్ 16 వరకు జరిగే ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 14 పరీక్షా కేంద్రాల్లో 8,471 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. వీరిలో ఫస్ట్ ఇయర్ స్టూడెంట్లు 4,366 సెకండ్ ఇయర్ 4,105 మంది ఉన్నారన్నారు. పరీక్షలను నిష్పాక్షికంగా నిర్వహించేందుకు చీఫ్ సూపరిడెంట్స్, ఫ్లయింగ్ స్క్వాడ్లు, డిపార్ట్మెంట్ అధికారులు, సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసి కఠినమైన నిఘా పెట్టాలని తెలిపారు. స్ట్రాంగ్ రూము ను పోలీస్ స్టేషన్ లోనే ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రశ్నాపత్రాల రవాణాకు పోలీస్ ఎస్కార్ట్ ఇవ్వడంతో పాటు పరీక్షల పర్యవేక్షణ కోసం ఫ్లయింగ్ స్క్వాడ్లను నియమించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో ముందుగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశిస్తూ, పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ ఉన్నందున జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎవరు సెల్‌ఫోన్ తీసుకురావడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా అవసరమైన మార్గాల్లో బస్సు సర్వీసులు నడిపేలా ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తగిన మందులతో ఆశాలను అందుబాటులో ఉంచాలని వైద్య శాఖ అధికారులను సూచించారు. పరీక్షా సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, ఆర్డీఓ శ్రీనివాస రావు,అడిషనల్ ఎస్పీ శంకర్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు, విద్యుత్ శాఖ అధికారి రమేష్ బాబు, ఆర్టీసీ అధికారి సునీత, విద్యా శాఖ సహాయ అధికారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట ప్రకారం షెడ్డును ఏర్పాటు చేశాం - గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి.



గద్వాల, లోకల్ గైడ్:మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా దేవాలయం నందు షెడ్డు నిర్మాణం చేస్తామని చెప్పిన మాట ప్రకారం నిర్మాణం చేసినట్లు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తెలిపారు. అమావాస్య సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని 28వ వార్డు షేరెల్లీవీధి నందు ఆంజనేయ స్వామి దేవాలయం, 32వ వార్డు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ ఛైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి, వైస్ చైర్మన్ శంకర్ పాల్గొన్నారు. 28వ వార్డు షేరెల్లీ వీధిలో శ్రీ చౌలకాయ ఆంజనేయ స్వామి ఆలయం నందు నూతన షెడ్డును ప్రారంభించారు. అనంతరం అమావాస్య సందర్భంగా ఆలయంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, భక్తులతో కలిసి ఎమ్మెల్యే భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..నూతన మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నికైన సందర్భంగా కౌన్సిలర్ ప్రమాణ స్వీకారం అనంతరం మొట్టమొదటి కార్యక్రమం శ్రీ చౌలకాయ ఆంజనేయస్వామి దేవాలయం షెడ్డు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. భవిష్యత్తులో గద్వాల పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేం దుకు నా వంతు సాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, పటేల్ ప్రభాకర్ రెడ్డి, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్ మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్, వైస్ చైర్మన్ శంకర్, కౌన్సిలర్స్ చంద్రశేఖర్, గోవిందు, సత్యం, ముత్యాల లక్ష్మి, మాజీ కౌన్సిలర్ మురళి, ఇసాక్, నాయకులు సాయి శ్యామ్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, రిజ్వాన్, మొయినుద్దీన్, వినోద్ లోకేష్, రవి, ప్రవీణ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గురులోక్ మాసంధ్ ప్రభు బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పా ట్లు పూర్తి చేయాలి

కలెక్టర్ సిక్తా పట్నాయక్.



నారాయణపేట ఫిబ్రవరి 17:నారాయణపేట జిల్లా కొత్తప ల్లి మండలంలోని తిమ్మారెడ్డి పల్లి లో ఏప్రిల్ 1 నుంచి 4 వరకు జరిగే శ్రీ గురు లోక్ మాసంద్ ప్రభు ( బావోజి) బ్రహ్మోత్సవాలకు అధికారు లు పగడ్బందీగా అన్ని ఏర్పా ట్లు పూర్తి చేయాలని నారా యణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. నాలుగు రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం ఆలయ అవర ణలో సంబంధిత శాఖల అధి కారులు, ఆలయ కమిటీ సభ్యులతో ఉత్సవాల ఏర్పాట్ల గురించి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి శాఖకు సంబంధించిన అధికారులు తమకు అప్పగిం చిన బాధ్యతలను సమర్థవం తంగా నిర్వహించాలన్నారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, నిర్వహణ కు నోడల్ అధికారి పర్యవేక్షణలో అన్ని శాఖల అధికారులు జాతర ఏర్పాట్లు చేయాలన్నారు. ముఖ్యంగా వి.ఐ.పి మేనేజ్ మెంట్ జాగ్ర త్తగా చూసుకోవాలని సూచిం చారు. దేవాదాయ శాఖ పరం గా ఏం ఏర్పాట్లు చేశారని అడిగారు. ఆలయానికి, రథా నికి కలర్స్ వేయిస్తున్నామని, మిగతా జాతర ఏర్పాట్లు చేస్తున్నామని ఈ.వో తెలి పారు. జాతర కోసం తమ శాఖ నుంచి మొత్తం 15 మంది ఉద్యోగులు సిబ్బందిని డిప్యూట్ చేయగా ప్రస్తుతాని కి ఇద్దరు వచ్చి విధుల్లో చేరా రని, మిగతా 13 మంది రెండు రోజుల్లో వస్తారని ఈ.వో తెలిపారు. గతేడాది మాదిరిగానే ఈ సారి ఆల యంలో సీసీ కెమెరాలు అమర్చుతామని ఈ. వో తెల పగా, పోలీసు శాఖ కోరినట్లు మొత్తం సీసీ కెమెరాలు ఏర్పా టు చేయాలని కలెక్టర్ ఆదేశిం చారు. మిషన్ భగీరథ పరం గా బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు నీటి వసతి కొరకు ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎలాంటి ప్రాబ్లం లేకుండా చూడాలన్నా రు. డోర్స్ తదితర దానికి సెప్టిక్ ట్యాంక్ మెయింటెనెన్స్ గ్రామపంచాయతీ వాళ్ళు చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎనిమిది వాకి టాకీలు కావాలని అధికారు లు అడిగారు. దేవాదాయ శాఖ ఆర్ జె సి ఆధ్వర్యంలో క్యూలైన్లు ఏర్పాటు చేయా లని 20 మందిని నియమించి వెళ్లేలా చర్యలు తీసుకోవాల ని దేవాలయంలో లోపల డెకరేషన్ చేయాలన్నారు. డిపిఓ 3 పర్యాయాలు షిఫ్ట్ పద్ధతిన 500 మంది సిబ్బంది ని ఏర్పాటు చేయాలన్నారు. డీఎంహెచ్వో ఆధ్వర్యంలో అన్ని ఏర్పాటు చేయాలని మూడు క్యాంపులు పెట్టాలని మొబైల్ క్యాంపు ఏర్పాటు చేయాలన్నారు. రెండు ఫైర్ వాహనాలు ఏర్పాటు చేయా లన్నారు. డిఆర్డిఏ ఆధ్వ ర్యంలో ప్రాజెక్టు డైరెక్టర్ మొబై ల్ టాయిలెట్స్ బస్సు ట్యాంక ర్ దగ్గర బట్టలు మార్చుకొ నుటకు వెదురు తడకలతో తాత్కాలిక బాత్రూమ్ స్ ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ శాఖ ఎస్ ఈ ఆధ్వ ర్యంలో విద్యుత్ సరఫరా కై 20 మంది సిబ్బందిని ఏర్పా టు చేయాలని మొబైల్ ట్రాన్స్ఫార్మర్, లుస్ లైన్స్ లేకుండా ఏర్పాట్లు చేయాల న్నారు. రవాణా సంస్థ వారు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని తెలిపారు. తాసి ల్దార్ కొత్తపల్లి కంట్రోల్ రూమ్ చూడాలని మద్దూర్ ఎంపీడీ వో జాతర అయిన తర్వాత కూడా సిబ్బంది అందుబాటు లో ఉండాలన్నారు. బడ్జెట్ కొరకు దేవాదాయ శాఖ తయారు చేయాలని. రెగ్యు లర్ ఈవో ఉండాలని దేవాల య ఫౌండర్ మాజీ చైర్మన్ ఆఫ్ టెంపుల్ గోపాల్ కోరినా రూ. ఎక్సైజ్ శాఖ రెండు మొబైల్ టీమ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలీస్ శాఖ సీసీ కెమెరాలు బార్కెట్లు బందో బస్తు పార్కింగ్ ఏర్పా టు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, డి. ఎస్. పి. లింగయ్య, ఆర్. డి. ఓ. రామచందర్ అధికారులు, సి.ఐ.ఎస్.ఐ. దేవాలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ మాజీ చైర్మన్ ఆఫ్ టెంపుల్ గోపాల్, గ్రామ సర్పం చ్, తదితరులు పాల్గొన్నారు.

# కొల్లూరు పోలీసులు, ఎస్ఓటీ సంయుక్త ఆపరేషన్‌లో

-ఇద్దరు గంజాయి వ్యాపారులు ఆరెస్ట్,

101 కిలోల గంజాయి స్వాధీనం

-శేరిలింగంపల్లి జోన్ డిసిపి



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): స్పష్టమైన సమాచారం ఆధారంగా కొల్లూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఎస్ఓటీ (స్పెషల్ ఆపరేషన్స్ టీమ్), శేరిలింగంపల్లి జోన్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో ఇద్దరు గంజాయి వ్యాపారులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 101.711 కిలోల గంజాయి,

నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన గంజాయి విలువ సుమారు రూ. 25,72,755గా అంచనా. అరెస్టైన నిందితులు ఇలా ఉన్నాయి. బస్వా జగన్నాథం (37), ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయనగరం జిల్లా, జామి మండలం, శశనపల్లి గ్రామం. పల్లపు లక్ష్మీనారాయణ (52), ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పుట్టపర్తి జిల్లా, వీరాంజనేయపల్లి గ్రామం.

**పరారీలో ఉన్న నిందితుడు:**

రాజు, ఒడిశా రాష్ట్రం చిత్రకొండ ప్రాంతం. నిందితుల ప్రవర్తన విధానం: నిర్మాణ స్థలాలలో పనిచేసే కార్మికులకు గంజాయి విక్రయించడం ద్వారా అక్రమంగా డబ్బు సంపాదించాలని యత్నించారు. పరారీలో ఉన్న రాజు నుంచి పెద్ద మొత్తంలో గంజాయి తెప్పించి, తెల్లాపూర్ గ్రామంలోని శిల్పా వెంచర్ సమీపానికి తరలించారు. అక్కడి నుంచి కార్మికులకు విక్రయించేందుకు సిద్ధపడు తున్న సమయంలో పోలీసులు పట్టుకున్నారు. ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించిన కొల్లూరు సీఐ గణేష్ పటేల్, సిబ్బంది, ఎస్ఓటీ బృందాన్ని ఉన్నతాధికారులు అభినందించారు. మాదక ద్రవ్యాల సరఫరా సంబంధిత సమాచారం ఉంటే డయల్ 100 లేదా సైబరాబాద్ ఎన్‌డీపీఎస్ అమలు విభాగం నంబర్ 7901105423, వాట్సాప్ నంబర్ 9490617444కు తెలియజేయాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని అన్నారు.

## నర్సరీ ని పరిశీలిస్తున్న చింతకుంటపల్లి గ్రామ సర్పంచ్ పోచమోని రమేష్ యాదవ్




లోకల్ గైడ్ కేశంపేట కేశంపేట మండల పరిధిలోని చింత కొండపల్లి గ్రామంలో నర్సరీని పరిశీలిస్తున్న సర్పంచ్ పోచమోని రమేష్ యాదవ్ మరియు గ్రామ కార్యదర్శి మురళి గ్రామంలో పిచ్చి మొక్కలను తొలగించాలి. మంచి మొక్కలను నాటాలి గ్రామం మొత్తం పచ్చదనం పరిశుభ్రతగా ఉండాలని కోరుతున్నట్లు సర్పంచ్ పోచమని రమేష్ యాదవ్ తెలిపారు.

## శ్రీ మహాలింగేశ్వర స్వామివారి దివ్య ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలి

కాకునూర్ గ్రామంలోని శ్రీ మహాలింగేశ్వర స్వామి వారి గుడి సన్నిధిలో అత్యంత వైభవంగా శ్రీ పార్వతీ పరమేశ్వర కళ్యాణ మహోత్సవం

కేశంపేట్ మండల మాజీ జడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి



లోకల్ గైడ్ కేశంపేట :కేశంపేట్ మండలం



కాకునూర్ గ్రామంలోని శ్రీ మహాలింగేశ్వర స్వామి వారి గుడి సన్నిధిలో జరిగిన శ్రీ పార్వతీ పరమేశ్వర కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కేశంపేట జడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి దంపతులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కెసిఆర్ జన్మదినం సందర్భంగా కొండాపూర్ ఏరియా ఆసుపత్రిలో పండ్ల పంపిణీ

-మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ వెస్ట్ జోన్ స్టాఫ్ రిపోర్టర్ కృష్ణ): బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, సుదీర్ఘ రాజకీయ అనుభవజ్ఞుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా కొండాపూర్ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ.. తెలంగాణ జాతిపిత, తెలంగాణ బాపు కేసీఆర్ జన్మదినం సందర్భంగా కొండాపూర్ ఏరియా ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉంది. ఆయన ఆయురారోగ్యాలతో చిరకాలం ప్రజలకు సేవ చేయాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాగం జంగయ్య యాదవ్, దారుగుపల్లి నరేష్, రాజు ముదిరాజ్, అశోక్ యాదవ్, రాగం శంకర్ యాదవ్, రమేష్ గౌడ్, నారాయణ, శామ్లెట్ శ్రీనివాస్, భిక్షపతి, పరమేష్, అజయ్ గౌడ్, అలీం, ఖాదర్ ఖాన్, సుగుణ, బాలమణి, సాయి, సుదర్శన్, శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నేను మళ్ళీ రిపీట్ చేస్తున్నా.. బి ఫామ్ లు ఇచ్చేది నేనే

- పార్టీకి వ్యతిరేకంగా వెళ్లిన వారికి చర్యలు తప్పవు.
- భ్రమలో ఉన్న వారి ఆలోచన పటాపంచల్.
- డిసిసి అధ్యక్షులు రాజీవ్ రెడ్డి.
- మీడియా అడిగిన ప్రశ్నలకు ముఖం చాటేసిన డిసిసి.



గద్వాల, లోకల్ గైడ్ : కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా వెళ్లిన వారికి చర్యలు తప్పవని, నేను మళ్ళీ రిపీట్ చేస్తున్నా పార్టీ బి ఫామ్ లు ఇచ్చి సంతకాలు చేసేది నేనే అని జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజీవ్ రెడ్డి తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రజా బంగ్లాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధిష్టానం మున్సిపల్ ఎన్నికలను నా బుజస్కందాలపై ఉంచిందన్నారు. అనుకున్నట్లుగానే కాంగ్రెస్ పార్టీకి మున్సిపాలిటీ ఎన్నికల్లో విజయం సాధించి చైర్మన్ గా ఎంపిక చేశామన్నారు. మా ఇంటి దగ్గరికి బి ఫామ్ లు వస్తాయనుకునే వాళ్ళకి నేను మళ్ళీ చెబుతున్నానని, ప్రజా బంగ్లా కి వచ్చి దరఖాస్తు ఇస్తే తప్ప మరో ఆలోచన లేదన్నారు. పార్టీకి వ్యతిరేకంగా వెళ్లిన వారి ఆధారాలు నా దగ్గర ఉన్నాయని, వారిని పార్టీ నుండి సస్పెండ్ చేయడం నా అభిమతం కాదని పార్టీ గెలుపే నా లక్ష్యం అన్నారు. ఇక్కడి ఎమ్మెల్యే, ఎంపీలకు అనుకూలంగా లేకుండా పార్టీ వ్యతిరేక విధానాలకు పాల్పడితే అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఇంటి దగ్గర కూర్చుని బీఫాంలు వస్తాయని భ్రమలో పడేవారు గుర్తుంచుకోవాలని పరోక్షంగా నియోజకవర్గ ఇన్చార్జి పై మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గద్వాల మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా నాకు హుకుం జారీ చేశారన్నారు. పార్టీ విధానాలకు కట్టుబడి పని చేస్తున్నామని తెలిపారు. అంతకుముందు మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, ఇద్దరు డిపెండెంట్ లకు ఆయన శాలువా కప్పి సన్మానించారు. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ స్వయంగా గెలిచి చైర్మన్ పదవిని దక్కించుకోలేదు కదా అన్న మీడియా ప్రశ్నకు ఆయన ముఖం చాటేశారు. కేవలం మద్దతు దారులతోనే మీరు చైర్మన్ పదవి దక్కించుకు న్నారు కదా ఇది కాంగ్రెస్ విజయం ఎలా అవుతుందనే ప్రశ్నకు ఆయన ఎలాంటి సమాధానం చెప్పలేదు. మీడియా అడిగిన ఏ ఒక్క ప్రశ్నకు ఆయన సమాధానం చెప్పకుండానే సమావేశాన్ని ముగించారు. సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి, వైస్ చైర్మన్ శంకర్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఘనంగా కొంటు ముకుందం జన్మదిన వేడుకలు

పాల్గొన్న..బేరి రామచంద్ర యాదవ్



కూకట్ పల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ రాష్ట్ర మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మేదరి మహేంద్ర సంఘం అధ్యక్షులు కొంటు ముకుందం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ పాల్గొని ముకుందం కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర బీసీ ఐక్యవేదిక ముఖ్య సలహాదారు పట్లూరి కృష్ణమోహన్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ యాదవ్ ముకుందంని శాలువాతో సత్కరించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన తమ్మ చంద్రమౌళి ఆశీర్వచనాలు అందజేశారు. మేడ్చల్ వాస్తవ్యులు వెంకట్ పూలమాలతో సత్కరించారు. ఈ వేడుకలకు రాజేందర్, నారాయణ గౌడ్, ఆర్కే సాయన్న, ఎం.వి.ఎస్ నాయక్, కీర్తి కుమార్, ఇస్మాయిల్, శ్రీకాంత్ రెడ్డి, హరికృష్ణ చారి, సిద్ధార్థ, శీను పటేల్, కుటుంబ సభ్యులు, మిత్రులు పాల్గొన్నారు. అనంతరం యువజన నాయకుడు కొంటు సుమన్ ఆధ్వర్యంలో విందు కార్యక్రమాలు నిర్వహించారు.

## నేతాజీనగర్‌లో ఘనంగా సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

-పాల్గొన్న..కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్, భేరి రామచంద్ర యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ వెస్ట్ జోన్ స్టాఫ్ రిపోర్టర్ కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని నేతాజీనగర్ కాలనీలో బంజారా సంఘం ఆధ్వర్యంలో సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే జగదీశ్వర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ కలిసి సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి గురుపూజ నిర్వహించారు. సేవాలాల్ చూపించిన మంచి మార్గాన్ని అందరూ అనుసరించి సుఖశాంతులతో జీవించాలని ప్రార్థించారు. బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ..ప్రతి సంవత్సరం సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందని, ఆయన బోధించిన సద్గుణాలు సమాజానికి మార్గదర్శకమని తెలిపారు. భగవంతుడు అందరినీ చల్లగా చూడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పులిపాటి శ్రీనివాస్, కే.నరసింహ యాదవ్, శ్రీకృష్ణ యూత్ చైర్మన్ బాలరాజ్ ముదిరాజ్, బాలరాజ్ సాగర్, ప్రమోద్ నాయక్, జయరాం నాయక్, రవి నాయక్, గణేష్ నాయక్, దశరథ్ నాయక్, భీమ్ రావు నాయక్, నరేష్ నాయక్, సురేష్ నాయక్, సంజీవరెడ్డి, నగేష్ నాయక్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్నప్రసాదం కార్యక్రమం నిర్వహించి నివాళులు అర్పించారు.

## విద్యతోనే మహిళా సాధికార త,సామాజిక న్యాయం .

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నా యక్



నారాయణపేట ఫిబ్రవరి 17:విద్యతోనే మహిళా సాధికార త, సామాజిక న్యాయం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. కలెక్టర్ కార్యాల యం మీటింగ్ హాల్ లో మంగళవారం జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా భివృద్ధి, శిశు సంక్షేమ శాఖ- జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయో ధురాలు శ్రీమతి సరోజిని నాయుడు జయంతి వేడు కలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనా కలెక్టర్ మాట్లాడారు, విద్య మహిళ లకు జ్ఞానం, ఆత్మవిశ్వాసం, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని ప్రసాదిస్తుంది. ఇది లింగ సమానత్వాన్ని ప్రోత్సహిస్తూ, సామాజిక వివక్షను, బాల్య వివాహాలను అరికట్టాలి. సరోజినీ నాయుడు మహిళా చైతన్యానికి ప్రతీక అని కొనియాడారు.స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, జిల్లా సంక్షేమ అధికారి రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ మహిళా చైతన్యం, సమగ్ర సాధికారత కోసం సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాలలో మహిళలు చురుకైన పాత్ర పోషించి, రాణించాలని పిలుపుని వ్వడం జరిగింది. విద్య, సమాన అవకాశాలు, ఆర్థిక స్వాలంబన (ఉపాధి), మరియు రాజకీయ నిర్ణయాధికారంలో భాగస్వామ్యం ద్వారానే మహిళలు నిజమైన అభివృద్ధిని, వ్యక్తిగత స్వేచ్ఛను సాధించగలరని అన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేందర్ గౌడ్, బాలల సంక్షేమ మండలి చైర్మన్ అశోక్ శ్యామల , డీపీఆరోఓ రషీద్, అధికారి బాల్ రాజ్, సీడీపీఓలు వెంకటమ్మ , రోజా , పార్వతి , సూపర్వై జర్లు , అంగన్వాడీ టీచర్లు మరియు మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## బ్యాంకర్లు లక్ష్యం చేరుకోవాలి కలెక్టర్ పట్నాయక్



నారాయణపేట ఫిబ్రవరి 17:బ్యాంకర్ల నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. మంగళవారం వి. సి. హాల్ లో డిసిసి సమావేశానికి చైర్మన్ గా జిల్లా కలెక్టర్ , కొన్వీనర్ గా లీడ్ బ్యాంక్ మేనేజర్ వ్యవహరించారు.ఈ సమా వేశంలో వార్షిక ప్రణాళికా సంబంధించిన 202526 డిసెంబర్ '25 తో ముగిసిన త్రైమాసికం సంవత్సరానికి 4204.49 కోట్ల బడ్జెట్ గాను 2431.39 కోట్ల రుణాలు మంజూరు చేయడం జరిగి నదన్నారు. ఇది వార్షిక ప్రణా ళికలో 57.83 శాతం ఎమ్మెస్ ఎంఈ సెగ్మెంట్ సంబందించి 310.30 కోట్ల బడ్జెట్లో144.77 కోట్లు వ్యాసాయేతర రుణాలు మంజూరు చేయడం జరిగి నది. ఇది వార్షిక బడ్జెట్లో 46.65 శాతం, మరియు మొత్తం ప్రాదాన్యత రంగానికి 3833.48 కోట్లు బడ్జెట్ కెటాయించగా 1938.71 కోట్లు రుణాలు మంజూరు చేయడం జరిగిందని ఇది వార్షిక బడ్జెట్లో 50.57 శాతం నమోదైనది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రబుత్వ పథకాలైన జన్ సురక్ష పి ఎం ఎస్ బి వై -20/-,-436/-, ప్రీమియం తో నమోదు చేసుకునినా రెండు లక్షల ప్రమాద భీమా , మరియు రెండు లక్షల వ్యక్తిగత భీమా పొందడం ద్వారా జీవిత బద్రత పొందగలరని ఇప్పటి వరుకు బ్యాంకుల్లో ఖాతా లేనివారు జీరో ఖాతా తెరుచుకోవడం ఈ సదుపాయం పొందవచ్చు అన్నారు . ప్రదాన్యత రంగాలయిన అగ్రికల్చర్ , ఎమ్మెస్ ఎం ఈ మరియు అగ్రికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఎన్.ఆర్.ఎల్.ఎమ్, పి ఎం ఈ జి పి స్కీంల క్రింద త్వరిత గతిన అధిక మొత్తంలో రుణాలు మంజూరు చేసి నారాయణపేట జిల్లా అభివృద్ధికి తోడ్పడలని బాంకులకు సూచింఛారు. 2026-27 ఆర్థిక సంవత్సర నారాయణపేట జిల్లా ప్రాధాన్యతా రంగానికి నాబార్డ్ ఋణ అంచనాలు పోటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ ను ప్రతి సంవత్సరం నాబార్డ్ తయారు చేస్తుంది. ఇది జాతీయ ప్రాధాన్యతలు, భారత ప్రభుత్వము మరియు రాష్ట్ర ప్రభుత్వ విధానాలు, మౌలిక సదుపాయాలు, అనుబంధ మద్దతు, మరియు ప్రాథమిక, ద్వితీయ, తృతీ య రంగాలలో అందుబా టులో ఉన్న భౌతిక సామ ర్థ్యాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడుతుందన్నారు. దీన్ని ఆధారంగా జిల్లా లీడ్ బ్యాంక్ వార్షిక ఋణ ప్రణాళికను (ఏ సి పి) తయారు చేస్తుందన్నారు. 2026-27 జిల్లా ప్రాధాన్యతా రంగానికి నాబార్డ్ ₹4101.82 కోట్ల అంచనాలను తయారు చేసింది. దీనిలో ప్రధానంగా పంట రుణాలు 2482.61 కోట్లు, వ్యవసాయం మరియు అనుబంధ కార్యకలాపాల కోసం స్థిర మూలధన రుణం 816.26 కోట్లు, వ్యవసాయ మౌలిక సదుపాయాలు 67.79 కోట్లు, సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు 325.08 కోట్లు గా అంచనా వేయడం జరిగిందనీ తెలిపారు.ఈ సమావేశంలో ఆర్బిఐ ఎల్డిఓ వి శ్రీనివాస్ , నాబార్డ్ డీడీఎం షణ్ముఖ చారి , ఎస్బిఐ సిఎం క్రెడిట్ జఫ్ఫార్ మోహిద్దీన్ గారు , యు బి ఐ నుండి సిఎం క్రెడిట్ శ్రీ టి .రాజేశ్ , విద బ్యాంక్ ల ప్రతినిధులు మరియు జిల్లా అధికారులు తదితరులు పాల్గొని వివిద సమస్యలపై చర్చించి తగు నిర్ణయాలు తీసుకున్నారని ఎల్ డి ఎం విజయ్ కుమార్ తెలిపారు.

## రైతులకు యూరియా ,రైతు భరోసా డబ్బులు వెంటనే అందించాలి, కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి 17. (లోకల్ గైడ్).:రైతులకు యూరియా రైతు బరాస డబ్బులు వెంటనే అందించాలని కిసాన్మోహన్ జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా బీజేపీ కిసాన్ జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రైతులందరికీ రైతు భరోసా డబ్బులు వ్యవసాయ పెట్టుబడుల కోసం ప్రతి ఎకరానికి సంవత్సరానికి 15000 రూపాయలు చొప్పున రైతుల ఖాతాలో పెండింగ్లో ఉన్న డబ్బులు జమ చేయాలని, భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము ఉన్నారు. ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీని, రెండు లక్షల రుణమాఫీని, వెంటనే పూర్తిగా అమలు చేయాలని బిజెపి కిసాన్ మోర్చా డిమాండ్ చేస్తున్నది అన్నారు ఈ విలేకరుల సమావేశంలో టూ టౌన్ అధ్యక్షులు మిరియాల వెంకటేశం, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బిపంగి జగ్జీవన్ రామ్, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి గుండా నవీన్ రెడ్డి ,కార్యాలయ కార్యదర్శి మంగళ పల్లి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందించేందుకు

# పాలనలో మంచి దక్షితను సంపాదించాలి

జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 (లోకల్ గైడ్).: ప్రభుత్వ అభివృద్ధి ,సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందించేందుకు పాలనలో మంచి దక్షతను సంపాదించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ప్రొబేషనరీ గ్రూప్ -1 అధికారులకు సూచించారు.మంగళవారం సుమారు 54 మంది ప్రొబేషనరీ గ్రూప్ -1 అధికారులు శిక్షణలో భాగంగా డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో మంగళ బుధ రెండు రోజులపాటు శిక్షణ పొందే నిమిత్తం జిల్లాకు రావడం జరిగింది. ముందుగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వారితో సమావేశమైన జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా వివరాలను, తెలియజేశారు.తెలంగాణలోనే నల్గొండ జిల్లా అతిపెద్ద జిల్లా అని,



566 రెవెన్యూ గ్రామాలు, 869 గ్రామపంచాయతీలు ఉన్నాయని, 2011 జనాభా లెక్కల ప్రకారం 16 లక్షల 18 వేల జనాభా ఉందని, 61% అక్షరాస్యత ఉన్న జిల్లాలో సుమారు 77% ప్రజలు వ్యవసాయ, అనుబంధ రంగాలపై ఆధారపడి జీవిస్తున్నారని, జిల్లాలో మారుమూల గిరిజన ప్రాంతాలు, నాగర్జున సాగర్ ప్రాజెక్టు కింది కమాండ్ ఏరియాలో ఉండే మిర్యాలగూడ, నాగార్జునసాగర్ వంటి ప్రాంతాలు ఉన్నాయని, మారుమూల గిరిజన ప్రాంతాలలో కమ్యూనికేషన్ సదుపాయాలు కొన్ని గ్రామాలలో ఉన్నాయని తెలిపారు. గ్రూప్ -1 శిక్షణ అధికారులు వారి శిక్షణలో భాగంగా గ్రామాలకు వెళ్లి అధ్యయనం చేసిన అనంతరం ముఖ్యమైన పారామీటర్స్ పై నివేదిక తయారు చేసుకోవాలని, ఇది భవిష్యత్తు పరిపాలనలో ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లాలో అమలు చేస్తున్న అనేక పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నదని, అంతేకాక కేంద్ర ప్రభుత్వం ద్వారా కూడా కొన్ని పథకాలు అమలు అవుతున్నాయని ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా, రైతు బీమా వంటి పథకాలు, ఉపాధి హామీతో మొదలుకొని, పెన్షన్లు అన్ని పథకాల కింద లబ్దిని నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ అకౌంట్ కి జమ చేయడం జరుగుతున్నదని, సన్న దాన్యం పండించిన రైతులకు క్వింటాలుకు 500/- రూపాయల బోనస్ ఇస్తున్నదని, అన్ని పథకాలలో మధ్య దళారీ వ్యవస్థ లేదని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి వంటి ఎన్నో ప్రతిష్టాత్మక పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. వీటన్నిటిపై అధ్యయనం చేసి భవిష్యత్తులో ప్రజలకు సుపరిపాలన అందించేందుకు కృషి చేయాలని ప్రొభేషనరీ అధికారులకు పిలుపునిచ్చారు. ఈ శిక్షణ భవిష్యత్తులో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఎంతో ఉపయోగపడుతుందని, అందువల్ల ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కాగా 54 మంది శిక్షణ గ్రూపు-1 అధికారులు మంగళ బుధ రెండు రోజులపాటు జిల్లాలోని కొండమల్లేపల్లి మండలం చెన్నమనేనిపల్లి, పీఏ పల్లి మండలం ఆర్ఆర్ గూడెం, చింతపల్లి మండలంలోని గొల్లపల్లి, దేవరకొండ మండలం మైనంపల్లి, తూర్పుపల్లి, వేములపల్లి మండలం శెట్టి పాలెం, లక్ష్మీదేవి గూడెం, మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్, యాద్గార్ పల్లిలలో సందర్శించి గ్రామీణ ప్రాంతంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, గ్రామీణ జీవన విధానాన్ని అధ్యయనం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు, ఎం సి హెచ్ ఆర్ డి కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

# శ్రీ గురులోక్ మాసంధ్ ప్రభు బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పా ట్లు పూర్తి చేయాలి

కలెక్టర్ సిక్తా పట్నాయక్.



నారాయణపేట ఫిబ్రవరి 17:నారాయణపేట జిల్లా కొత్తప ల్లి మండలంలోని తిమ్మారెడ్డి పల్లి లో ఏప్రిల్ 1 నుంచి 4 వరకు జరిగే శ్రీ గురు లోక్ మాసంద్ ప్రభు ( బావోజి) బ్రహ్మోత్సవాలకు అధికారు లు పగడ్బందీగా అన్ని ఏర్పా ట్లు పూర్తి చేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. నాలుగు రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం ఆలయ అవర ణలో సంబంధిత శాఖల అధి కారులు, ఆలయ కమిటీ సభ్యులతో ఉత్సవాల ఏర్పాట్ల గురించి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి శాఖకు సంబంధించిన అధికారులు తమకు అప్పగిం చిన బాధ్యతలను సమర్థవం తంగా నిర్వహించాలన్నారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, నిర్వహణ కు నోడల్ అధికారి పర్యవేక్షణలో అన్ని శాఖల అధికారులు జాతర ఏర్పాట్లు చేయాలన్నారు. ముఖ్యంగా వి.ఐ.పి మేనేజ్ మెంట్ జాగ్ర త్తగా చూసుకోవాలని సూచిం చారు. దేవాదాయ శాఖ పరం గా ఏం ఏర్పాట్లు చేశారని అడిగారు. ఆలయానికి, రథా నికి కలర్స్ వేయిస్తున్నామని, మిగతా జాతర ఏర్పాట్లు చేస్తున్నామని ఈ.వో తెలి పారు. జాతర కోసం తమ శాఖ నుంచి మొత్తం 15 మంది ఉద్యోగులు సిబ్బందిని డిప్యూట్ చేయగా ప్రస్తుతాని కి ఇద్దరు వచ్చి విధుల్లో చేరా రని, మిగతా 13 మంది రెండు రోజుల్లో వస్తారని ఈ.వో తెలిపారు. గతేడాది మాదిరిగానే ఈ సారి ఆల యంలో సీసీ కెమెరాలు అమర్చుతామని ఈ. వో తెల పగా, పోలీసు శాఖ కోరినట్లు మొత్తం సీసీ కెమెరాలు ఏర్పా టు చేయాలని కలెక్టర్ ఆదేశిం చారు. మిషన్ భగీరథ పరం గా బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు నీటి వసతి కొరకు ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎలాంటి ప్రాబ్లం లేకుండా చూడాలన్నా రు. డోర్స్ తదితర దానికి సెప్టిక్ ట్యాంక్ మెయింటెనెన్స్ గ్రామపంచాయతీ వాళ్ళు చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎనిమిది వాకి టాకీలు కావాలని అధికారు లు అడిగారు. దేవాదాయ శాఖ ఆర్ జె సి ఆధ్వర్యంలో క్యూలైన్లు ఏర్పాటు చేయా లని 20 మందిని నియమించి వెళ్లేలా చర్యలు తీసుకోవాల ని దేవాలయంలో లోపల డెకరేషన్ చేయాలన్నారు. డిపిఓ 3 పర్యాయాలు షిఫ్ట్ పద్ధతిన 500 మంది సిబ్బంది ని ఏర్పాటు చేయాలన్నారు. డీఎంహెచ్వో ఆధ్వర్యంలో అన్ని ఏర్పాటు చేయాలని మూడు క్యాంపులు పెట్టాలని మొబైల్ క్యాంపు ఏర్పాటు చేయాలన్నారు. రెండు ఫైర్ వాహనాలు ఏర్పాటు చేయా లన్నారు. డిఆర్డిఏ ఆధ్వ ర్యంలో ప్రాజెక్టు డైరెక్టర్ మొబై ల్ టాయిలెట్స్ బస్సు ట్యాంక ర్ దగ్గర బట్టలు మార్చుకొనుటకు వెదురు తడకలతో తాత్కాలిక బాత్రూమ్ స్ ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ శాఖ ఎస్ ఈ ఆధ్వ ర్యంలో విద్యుత్ సరఫరా కై 20 మంది సిబ్బందిని ఏర్పా టు చేయాలని మొబైల్ ట్రాన్స్ఫార్మర్, లుస్ లైన్స్ లేకుండా ఏర్పాట్లు చేయాల న్నారు. రవాణా సంస్థ వారు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని తెలిపారు. తాసి ల్దార్ కొత్తపల్లి కంట్రోల్ రూమ్ చూడాలని మద్దూర్ ఎంపీడీ వో జాతర అయిన తర్వాత కూడా సిబ్బంది అందుబాటు లో ఉండాలన్నారు. బడ్జెట్ కొరకు దేవాదాయ శాఖ తయారు చేయాలని. రెగ్యు లర్ ఈవో ఉండాలని దేవాల య ఫౌండర్ మాజీ చైర్మన్ ఆఫ్ టెంపుల్ గోపాల్ కోరినా రూ. ఎక్సైజ్ శాఖ రెండు మొబైల్ టీమ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలీస్ శాఖ సీసీ కెమెరాలు బార్కెట్లు బందో బస్తు పార్కింగ్ ఏర్పా టు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, డి. ఎస్. పి. లింగయ్య, ఆర్. డి. ఓ. రామచందర్ అధికారులు, సి.ఐ.ఎస్.ఐ. దేవాలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ మాజీ చైర్మన్ ఆఫ్ టెంపుల్ గోపాల్, గ్రామ సర్పం చ్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బాపు కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలు

-శేరిలింగంపల్లిలో ఘనంగా నిర్వహించిన మారబోయిన రవి యాదవ్







శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ వెస్ట్ జోన్ స్టాఫ్ రిపోర్టర్ కృష్ణ): తెలంగాణ జాతిపిత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) 72వ జన్మదినం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మారబోయిన రవి యాదవ్ నాయకత్వంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకుల సమక్షంలో మస్జిద్ బండ కట్ట మైసమ్మ వద్ద ప్రత్యేక వేదికను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మైదానంలోని పచ్చిగడ్డిపై భారీ 72 అడుగుల కేసీఆర్ చిత్రాన్ని ప్రతిష్ఠాత్మకంగాఆవిష్కరించారు. ఈ దృశ్యం కార్యకర్తలలో ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై కేక్ కట్ చేసి కేసీఆర్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కేసీఆర్ శతాయుష్మాన్ భవతో వందేళ్లు ఆరోగ్యంగా ఉండి తెలంగాణ ప్రజలకు మార్గదర్శకత్వం వహించాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలలో గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమటి సాయి బాబా, చందానగర్ మాజీ కార్పొరేటర్ నవత రెడ్డి, రోజా, హరీష్ రావు, మాదాపూర్ డివిజన్ శ్రీనివాస్ గౌడ్, గోపిరాజు శ్రీనివాస్ రావు, పార్ నంది శ్రీకాంత్, కొండాపూర్ డివిజన్ అల్లాఉద్దీన్ పటేల్, కిరణ్, క్రాంతి కిరణ్, సుబ్బ రాజు, మల్లారెడ్డి, సంగారెడ్డి, రాంకిషన్ గౌడ్, విజయ్ రెడ్డి, కె.ఎన్.రాములు, కొండాపూర్ డివిజన్ సంతోష్, బీఆర్ఎస్వీ రాజు, నరేందర్, కొండల్ రెడ్డి, శివరాజ్, మజీద్, ముజీబ్, సంతోష్ నాయుడు, శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని అన్ని డివిజన్ల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా కార్యకర్తలు, యువ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ..తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక కేసీఆర్డ తెలంగాణ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే మహానాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎల్లప్పుడూ అగ్రగామిగా ఉంటుందని నాయకులు ధీమా వ్యక్తం చేశారు.

## మద్దూర్ లో ఘనంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలు



లోకల్ గైడ్. మద్దూర్ :తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారి జన్మదిన వేడుకలను,కొడంగల్, కోస్గి, మద్దూరు లో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేసీఆర్ గారి పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి ప్రతి ఒక్కరు కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ కేసీఆర్ గారు దీర్ఘాయుష్షు, మంచి ఆరోగ్యం కలిగి మరిన్ని సంవత్సరాలు ప్రజాసేవ చేయాలని, తెలంగాణ రాష్ట్ర సాధన నుంచి 10 ఏళ్ల రాష్ట్ర అభివృద్ధి వరకు కేసీఆర్ అందించిన నాయకత్వం చారిత్రాత్మకమని కొనియాడారు. త్వరలోనే మళ్లీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను చూడాలని, రాష్ట్ర అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నిక అయిన మద్దూరు మున్సిపల్ కౌన్సిలర్లను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## తాండూర్ పాలక వర్గానికి ఘన సన్మానం.

- ఏఎస్ జీఎంకే చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సన్మానం.
- ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.




లోకల్ గైడ్ /తాండూర్: నూతనంగా కొలువుదీరిన చైర్ పర్సన్, వైస్ చైర్మన్ కౌన్సిలర్ల పాలకవర్గానికి ఏఎస్ జీఎంకే చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ముజీబ్ ఖాన్ ఆధ్వర్యంలో సోమవారం శాలువా ,పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమానికి తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నా రెండేళ్ల పాలనకు మున్సిపల్ ఎన్నికల ఫలితాలే నిదర్శనం అనే ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో తాండూర్ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఇందుకోసం నూతనంగా ఎన్నికైన చైర్ పర్సన్, వైస్ చైర్మన్ లతో పాటు కౌన్సిల్ సభ్యులతో కలిసి ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా తాండూరులో ఏఎస్ జీఎంకే చారిటబుల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలు అమోఘమని కొనియాడారు. నిరుపేద విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు, వంటింటికే పరిమితమైన మహిళలకు, స్కూల్ విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ, టైలరింగ్, ఉచిత ట్యూషన్, వంటి శిక్షణలతో పేదలకు అండగా నిలబడుతున్నారని అన్నారు. వీటన్నింటి వెనుక మహా శక్తిలా ప్రకాశించే ముజీబ్ ఖాన్ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అభినందించారు. సమాజంలో అనేకమంది డబ్బున్న వారు ఉంటారు. కానీ సేవ చేసే గుణం కొందరికి మాత్రమే ఉంటుంది. అందులో ముజీబ్ ఖాన్ ఏఎస్ జీఎంకే చారిటబుల్ ట్రస్టు మొదటి స్థానంలో ఉంటుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ జీఎంకే చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ముజీబ్ ఖాన్, చైర్ పర్సన్ నీరజ బాల్రెడ్డి, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, డిసిసి అధ్యక్షులు ధారాసింగ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ రాహుఫ్, కరణం పురుషోత్తం, మైనార్టీ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు నారాయణపేట జిల్లా టీఎన్జీఓ యూనియన్ జిల్లా శాఖ ఎన్నికలు

నారాయణపేట, ఫిబ్రవరి 17:తెలంగాణ నాన్-గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ నారాయణపేట జిల్లా శాఖ కార్యవర్గ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల అధికారి బి. రాజేష్ (డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్) మంగళవారం ప్రకటనలో ఎన్నికల షెడ్యూల్ వివరాలు తెలియ చేశారు 2026-2029 మూడేళ్ల కాలపరిమితికి గాను ఈ ఎన్నికలు నిర్వహించను న్నారు.ఎన్నికల షెడ్యూల్ వివరాలు ఇలా ఉన్నాయి.ఎన్నికల ప్రక్రియ ఫిబ్రవరి 18, 19 తేదీల్లో నారాయణపేట లోని ప్రభుత్వ ఉన్నత పాఠ శాల (గ్రౌండ్) వేదికగా జరుగుతుందన్నారు.నామినేషన్ల విక్రయం: ఫిబ్రవరి 18న ఉదయం 10:00 నుండి 11:00 వరకు.నామినేషన్ల స్వీకరణ: ఫిబ్రవరి 18న ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 12:00 వరకు.నామినేషన్ల పరిశీలన: ఫిబ్రవరి 18న మధ్యాహ్నం 1:00 గంటకు.నామినేషన్ల ఉపసంహరణ: ఫిబ్రవరి 18న మధ్యాహ్నం 2:00 నుండి 3:00 వరకు.పోలింగ్ (అవసరమైతే): ఫిబ్రవరి 19న ఉదయం 9:00 నుండి 11:00 వరకు.ఓట్ల లెక్కింపు,ఫలితాలు ఫిబ్రవరి 19న మధ్యాహ్నం 1:00 గంట నుండి ఓట్ల లెక్కింపు ప్రారంభమ వుతుందనీ తెలిపారు. అనం తరం ఫలితాలు వెల్లడిస్తారు.ఎన్నిక జరగనున్న ప్రధాన పదవులు ప్రెసిడెంట్, అసోసియేట్ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్-× & ××, వైస్ ప్రెసిడెంట్ (మహిళా), సెక్రటరీ, జాయింట్ సెక్రటరీ-× & ××, జాయింట్ సెక్రటరీ (మహిళా), ట్రెజరర్, పబ్లిసిటీ సెక్రటరీ, స్పోర్ట్స్ సెక్రటరీ, కార్యవర్గ సభ్యుల పదవులకు ఎన్నికలు నిర్వహిస్తారు.నామినేషన్ ఫారం ధర రూ. 2వందలు, నామినేషన్ ఫీజు రూ. 3 వందలు గా నిర్ణయించారు.ప్రతి అభ్యర్థి 'ఉద్యోగుల గొంతుక' మెంబర్‌షిప్ కింద వేయి రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. ప్రతి నామినేషన్‌ను ఇద్దరు ఓటర్లు ప్రతిపాదించాల్సి ఉంటుంది.ఈ ఎన్నికల ప్రక్రియను టీఎన్జీఓ కేంద్ర సంఘం నిబంధనల ప్రకారం పారదర్శకంగానిర్వహిస్తామని ఎన్నికల అధికారి బి. రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు.అదే విదంగా జిల్లాలోని అందరూ పత్రిక మిత్రులకు మరియు మీడియా మిత్రుల కు అందరిని సహ హృద యంగా ఆహ్వానిస్తున్నా మని తెలిపారు.

## రబీ పంట నమోదు తప్పనిసరి.

## - పెద్దేముల్ వ్యవసాయ అధికారి పవన్ ప్రీతం.



లోకల్ గైడ్/ తాండూర్: రబీలో సాగుచేసిన పంటల వివరాలను రైతులు తప్పక నమోదు చేసుకోవాలని పెద్దేముల్ మండల వ్యవసాయ అధికారి పవన్ ప్రీతం సూచించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... రబీలో సాగు చేసే వరి, చెరుకు, నీళ్ల కందులు, జొన్న,కుసుమ, మొక్కజొన్న, ఉల్లి, బొప్పాయి,పుచ్చకాయ, అరటి, కూరగాయలు వంటి వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. పంట చేతికి వచ్చిన తర్వాత ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మద్దతు ధర కావాలంటే, పంట వివరాలు నమోదు చేసుకున్న రైతులవి మాత్రమే కొనుగోలు చేస్తారన్నారు. అంతేకాకుండా రైతులు సాగు చేసిన పంటలు నష్టపోయినప్పుడు ప్రభుత్వం పరిహారం ఇచ్చేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు.

## మంత్రి ఏకపక్ష నిర్ణయాలు మానుకోవాలి--- సిపిఎం

అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి




.:నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 17. (లోకల్ గైడ్): ప్రకాశం బజార్ చిరు వ్యాపారుల పట్ల మంత్రి ఏకపక్ష నిర్ణయాలు మానుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హాశం, పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు.మంగళవారం దొడ్డి కొమురయ్య భవన్ లో వారు విలేకరులతో మాట్లాడుతూ రంజాన్ మాసం ప్రారంభమవుతున్న వేళ చిరు వ్యాపారులు పండ్లు వేలాది రూపాయలు పెట్టి కొని తెచ్చుకున్న వాటిని ధ్వంసం చేస్తూ ఎలాంటి ప్రత్యామ్నాయ మార్గాలు చూపించకుండా అర్ధరాత్రి పోలీసులతో స్వయంగా మంత్రి నిరంకుశంగా తొలగించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. పండ్లు కూరగాయలు కుండలు పల్లీలు అమ్ముకుంటు సుమారు వందమందికి పైగా ఈ రోడ్డుపై జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. స్మార్ట్ సిటీ చేయాలని మంత్రి ఆలోచన ట్రాఫిక్ అంతరాయం కలుగుతుంటే పేదలకు ప్రత్యామ్నాయ స్థలం చూపించిన తర్వాత మాత్రమే ఖాళీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు అర్ధరాత్రి ముందస్తు ఎలాంటి సమాచారం లేకుండా పోలీసులతో వచ్చి రంజాన్ పండుగ కోసం తెచ్చుకున్న పండ్లను తొలగించడం ద్వారా అవి కుళ్లిపోయి చిరు వ్యాపారులకు తీవ్ర నష్టం జరిగిందని అన్నారు. పేదల జీవనానికి ఎలాంటి ఆటంకం లేకుండా అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేసి ప్రత్యామయా మార్గాలు చూపించిన తర్వాతనే తదుపరి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ విలేకరుల సమావేశంలో మాజీ కౌన్సిలర్లు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం పట్టణ కమిటీ సభ్యులు అవుట రవీందర్, తుమ్మల పద్మ,కుంభం కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

# స్వదేశీ డిజైన్, మానవ కేంద్రిత సాంకేతికతపై దృష్టి సారించాలి

# హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి.

గండిపేట సీబీఐటీలో జాతీయ స్థాయి సాంకేతిక ఉత్సవం 'సుధీ2026' ప్రారంభం




రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): ఆవిష్కరణలు, డిజైన్ లు సమాజ అవసరాలను తీర్చేవిధంగా ఉండాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి అన్నారు. మంగళవారం గండిపేటలోని చైతన్య భారతీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సీబీఐటీ)లో జాతీయ స్థాయి విద్యార్థుల సాంకేతిక ఉత్సవం "సుధీ2026"ను కలెక్టర్ హరి చందన దాసరి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆవిష్కరణలు అలాగే డిజైన్‌లు సమాజ అవసరాలను తీర్చే విధంగా ఉండాలని పేర్కొన్నారు. సాంకేతిక పరిష్కారాలు కేవలం సిద్ధాంత పరిమితిలోనే కాకుండా, అమలు సాధ్యమైనవన్నారు. వ్యయపరంగా అందుబాటులో ఉండేలా స్థిరత్వంతో కూడినవిగా రూపుదిద్దుకోవాలని సూచించారు.ఒక ప్రాంతంలో పనిచేసే సాంకేతికత , భౌగోళిక, సామాజిక అలాగే వనరుల పరిమితుల కారణంగా మరో ప్రాంతంలో అనువుగా ఉండకపోవచ్చని పేర్కొంటూ, స్థానిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆవిష్కరణలు చేయాలని ఆమె సూచించారు. భారతీయ పరిస్థితులు, అవసరాలు అలాగే విలువలకు అనుగుణంగా రూపొందించే "స్వడిజైన్" (స్వదేశీ డిజైన్) అవసరాన్ని ఆమె ప్రత్యేకంగా ప్రస్తావించారు. "డిజైన్ ఫర్ ఇండియా" భావనతో యువత ముందుకు రావాలని అభిప్రాయ పడ్డారు. స్వావలంబన, సుస్థిర అభివృద్ధికి తోడ్పడే సాంకేతిక పరిష్కారాలను అభివృద్ధి చేయాలన్నారు. తా ను అమలు చేసిన పునర్వినియోగ ప్లాస్టిక్ టైల్స్ తయారీ, డ్రోన్ ఆధారిత ప్రజా సేవల వంటి కార్యక్రమాలను ఉదాహరణగా పేర్కొంటూ, ఏ ఆవిష్కరణ విజయవంతం కావాలంటే భూస్థాయి పరీక్షలు, ప్రజల ఆమోదం, అనుకూలత నిరంతర కృషి ఎంతో అవసరమని తెలిపారు.కృత్రిమ మేధస్సు వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై మాట్లాడుతూ సాంకేతికత మనుషులను భర్తీ చేయదని, నిరంతర అభ్యాసం , నైపుణ్యాల మెరుగుదల ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు. మారుతున్న సాంకేతిక ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థులు జీవితాంతం నేర్చుకునే ధోరణిని అలవర్చుకోవాలన్నారు.సాంకేతిక అభివృద్ధిలో నైతిక విలువలు , సామాజిక బాధ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆమె పేర్కొన్నారు. సాంకేతికత ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచే దిశగా ఉండాలని సూచించారు. హైదరాబాద్ నగరం ఆవిష్కరణలు, స్టార్టప్‌లకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పిస్తున్నదని స్పష్టం చేశారు. విద్యార్థులు ఆవిష్కరణాత్మక ఆలోచనలను వ్యాపార రూపంలో అభివృద్ధి చేసేందుకు ముందుకు రావాలని ఆమె ప్రోత్సహించారు.అనంతరం "సుధీ2026 సావనీర్ 2026×"ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. జాతీయ స్థాయి సాంకేతిక ఉత్సవాన్ని సమగ్రంగా, ప్రొఫెషనల్ విధానంలో నిర్వహించిన సీబీఐటీ యాజమాన్యం , అధ్యాపకులను అభినందించారు. సంస్థలోని విద్యా మౌలిక సదుపాయాలు, ప్రయోగశాల సౌకర్యాలు, విద్యార్థుల ప్రతిభా ఫలితాలను పరిశీలించి సాంకేతిక విద్యలో ఉన్నత ప్రమాణాలను కొనసాగిస్తున్నందుకు ప్రశంసించారు. సీబీఐటీ వంటి విద్యాసంస్థలు దేశ అభివృద్ధికి తోడ్పడే ప్రతిభావంతులైన ఇంజనీర్లను తయారు చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల డీన్ ప్రొఫెసర్ ఎ. కృష్ణయ్య , సీబీఐటీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సి.వి. నరసింహులు , ఇన్ఫోమైండ్స్ డిజిటల్ అండ్ ఐపీ సొల్యూషన్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ రవి కుమార్ మేడూరి , అధ్యాపకులు , వైస్ ప్రిన్సిపాల్, వివిధ విభాగాల అధిపతులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.




# తెలంగాణ జాతిపిత కేసీఆర్ అంటూ.. పూరీ తీరాన కేసీఆర్ జన్మదిన వేడుకలు

ఒడిశా రాష్ట్రంలో జన్మదినం సందర్భంగా కేసీఆర్ సైకత శిల్పం ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లి ఉద్యమకారుడు చిర్రా రవీందర్ యాదవ్తెలంగాణ జాతిపిత కేసీఆర్ అని సందేశం

హీ డిమాండ్, వీ బిలీవుడ్, తెలంగాణ వాస్ బార్న్ ఏ ప్రామిస్ ఫుల్ ఫిల్డ్..తెలంగాణ రాష్ట్ర ప్రధాత, బంగారు తెలంగాణ నిర్మాత, జన హృదయ నేత, కారణజన్ముడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి అంటూ సైకత శిల్పంలో ఏర్పాటు

పూరీ తీరాన ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లికి చెందిన భారాస సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్

పర్యాటకులను ఆకట్టుకుంటున్న కేసీఆర్ సైకత శిల్పం







లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:తెలంగాణ జాతిపిత కేసీఆర్ అంటూ, భారాస అధినేత కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఒడిశా రాష్ట్రం పూరీ తీరాన సైకతం శిల్పంను ఏర్పాటు చేశారు. భారాస అధినేత కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ శేరిలింగంపల్లికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, భారాస సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ సైకత శిల్పాన్ని ఏర్పాటు చేయించారు. ఈ సైకత శిల్పంలో హీ డిమాండ్, వీ బిలీవుడ్, తెలంగాణ వాస్ బార్న్ ఏ ప్రామిస్ ఫుల్ ఫిల్డ్..తెలంగాణ రాష్ట్ర ప్రధాత, బంగారు తెలంగాణ నిర్మాత, జన హృదయ నేత, కారణజన్ముడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి అంటూ రాశారు. తెలంగాణ జాతిపిత కేసీఆర్ అని సందేశం ఇచ్చేలా సైకత శిల్పంలో ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన స్ఫూర్తితో తెలంగాణ రక్షణ కొరకు మరో ఉద్యమం దిశగా అడుగులు వేస్తున్నట్లుగా రూపొందించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి యువ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణను సాధించి, అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్ కే దక్కిందన్నారు. ముమ్మాటికి తెలంగాణ జాతిపిత కేసీఆర్ అని, ఆయురారోగ్యాలతో కేసీఆర్ క్షేమంగా ఉండాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలను చిర్రా రవీందర్ యాదవ్ వెల్లడించారు. పూరీ తీరాన పర్యాటకలను కేసీఆర్ సైకత శిల్పం ఆకట్టుకుంటుంది. టూరిస్ట్ లు సైకతం శిల్పం వద్ద ఫోటోలు దిగుతూ కేసీఆర్ కి జన్మదిన వేడుకలను తెలుపుతున్నారు.

# మాజీ సీఎం కేసీఆర్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు



బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కోలిపాక మల్లికార్జున్

తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక కేసీఆర్

బిఆయన నాయకత్వంలో బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 17 ( లోకల్ గైడ్ ప్రతినిధి: ( తెలంగాణ ఉద్యమానికి ఆత్మ, అభివృద్ధికి ఆధారం, ప్రజల మనసులో చిరస్థాయి స్థానాన్ని సంపాదించిన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదిన సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కొలిపాక మల్లికార్జున్ ఆయనను వ్యక్తిగతంగా కలసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.మల్లికార్జున్ మాట్లాడుతూ "కేసీఆర్ తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక. ఆయన నాయకత్వం రాష్ట్ర చరిత్రను మార్చింది. తెలంగాణను కలగా కాక వాస్తవంగా మలచిన దూరదృష్టి నాయకుడు ఆయనే. పది సంవత్సరాల ఆయన పాలనలో తెలంగాణ అభివృద్ధి కొత్త శిఖరాలను చేరుకుంది" అని పేర్కొన్నారు.తెలంగాణ సాధన నుంచి అభివృద్ధి వరకు కేసీఆర్ అచంచల ప్రయాణంమల్లికార్జున్ వివరించారు తెలంగాణ తెచ్చోడో కేసీఆర్ సచ్చుడో అనే నినాదం కాలాన్ని మార్చిన నినాదం. తెలంగాణ ప్రజల హక్కుల కోసం కేసీఆర్ పోరాడి సాధించిన విజయమే ఈ రాష్ట్ర ఆవిర్భావం. ఆయన చూపిన నాయకత్వం వల్లే తెలంగాణ నేడు సుస్థిర అభివృద్ధికి దారితీసే రాష్ట్రంగా నిలిచింది" అన్నారు.పది సంవత్సరాల్లో రూపుదిద్దుకున్న ఆధునిక తెలంగాణకేసీఆర్ పాలనలో తెలంగాణ ప్రతి రంగంలో విప్లవాత్మక మార్పు చూసింది," అని మల్లికార్జున్ గర్వంగా తెలిపారు. రైతుబంధు రైతు పెట్టుబడికి ఆర్థిక భరోసా. రైతు బీమా రైతు కుటుంబానికి భద్రతా కవచం. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రైతాంగానికి జీవనాధారం. మిషన్ భగీరథ ఇంటింటికీ తాగునీరు అందించిన అద్భుత యజ్ఞం.మిషన్ కాకతీయ వాగులు, చెరువులు పునరుద్ధరించి పంటల పునరుజ్జీవనం.కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పేద కుటుంబాలకు పెళ్లి భారం తగ్గించిన మానవతా పథకాలు. 2బిహెచ్‌కే ఇండ్లు, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి, హరితహారం, రోగ్యశ్రీ విస్తరణ తెలంగాణను సమగ్ర అభివృద్ధి మార్గంలో నడిపిన శక్తివంతమైన కార్యక్రమాలు.ఈ పథకాలే కేసీఆర్ పాలనకు ప్రతీకలు."ాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కలగలిసిన సమాజాన్ని ఆయన నిర్మించారు," అని మల్లికార్జున్ అన్నారు.ప్రజలందరికీ సంక్షేమం అందించిన నాయకుడు"కేసీఆర్ పాలనలో పేదలకు గృహాలు, విద్యార్థులకు విద్య, మహిళలకు ఆర్థిక స్థిరత్వం, వృద్ధులకు గౌరవప్రద జీవనం లభించాయి. ˇల్లెల్లో పచ్చదనం, పట్టణాల్లో పరిశుభ్రత, ప్రతి ఇంట్లో నీరు, కరెంట్, భద్రత ఇవన్నీ కేసీఆర్ పాలన ఫలితాలు," అని మల్లికార్జున్ విశ్లేషించారు. బిఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడం ఖాయం"రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుంది. ప్రజల మన్ననలు, విశ్వాసం,ృతజ్ఞత ఇవన్నీ కేసీఆర్ చుట్టూ ఒకే దిశగా నిలుస్తున్నాయి. ఆయన నాయకత్వం తెలంగాణ భవిష్యత్తుకు అవసరం," అని మల్లికార్జున్ ధీమాగా తెలిపారు.

### జన్మదిన శుభాకాంక్షల సందేశం

జన్మదిన సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ "మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ గౌరవానికి చిహ్నం. ఆయనదీర్ఘాయుష్మంతుడై మరెన్నో సంవత్సరాలు ప్రజల సేవ కొనసాగించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను. తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ పేరు ఎప్పటికీ ప్రతిధ్వనిస్తుంది" అని ఆకాంక్షించారు.జన్మదిన సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కోలిపాక మల్లికార్జున్ "తెలంగాణ గర్వకారణం కేసీఆర్; ఆయన దూరదృష్టి నాయకత్వంలో బిఆర్ఎస్ మళ్లీ ప్రజల ఆశీర్వాదంతో అధికారంలోకి వస్తుంది" అని విశ్వాసం వ్యక్తం చేశారు.

## అశ్వారావుపేటలో మిన్నంటిన కేసీఆర్ జన్మదిన వేడుకలు

ఘనంగా కేక్ కట్ చేసిన మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు

నూతన కౌన్సిలర్లకు ఘన సత్కారం

అశ్వారావుపేట, లోకల్ గైడ్ :తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 72వ జన్మదిన వేడుకలు అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. కాసాని చంద్రమోహన్ నాగ శేష పద్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధికి బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కృషిని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఇదే వేదికపై అశ్వారావుపేట మున్సిపాలిటీకి నూతనంగా ఎన్నికైన బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు కొల్లి రవికిరణ్, భూక్యా ఉదయ జ్యోతి లను మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, నియోజకవర్గ నాయకురాలు వగ్గెల పూజ ఇతర నేతలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించినందుకు వారికి మిఠాయిలు తినిపించి అభినందనలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డుల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జుజ్జూరి వెంకన్న బాబు, టౌన్ ప్రెసిడెంట్ సంపూర్ణ, మాజీ జడ్పీటీసీలు సున్నం నాగమణి, జూపల్లి రమణారావు, అంకిత మల్లికార్జున రావు, మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి, భూక్య ప్రసాద్, మాజీ సర్పంచ్ నారం రాజశేఖర్, సంకా ప్రసాద్, యూ ఎస్ ప్రకాష్ మాస్టర్, ఆరేపల్లి గోవింద్, రాంబాబు, కొనకళ్ళ శ్రీనివాస్, చిక్కం గోపికృష్ణ, మాధురి, సంకుల స్వరూపారాణి, ఏలేటి పార్వతి, రఘురాం, ఇస్లావత్ లక్ష్మి, మోటూరి మోహన్, అనంతపురం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ సంగీత వీర్రాజు, ధర్మ, కునుసోతూ నవీన్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రణాళిక బద్ధంగా పాఠశాల అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పాఠశాల అభివృద్ధి పనుల పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ఫిబ్రవరి 17:(లోకల్ గైడ్) :ప్రణాళిక బద్ధంగా పాఠశాల అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. లిమంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పాఠశాలలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వస్తువుల కల్పన కొరకు చేపట్టిన పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వర్షా కాలం లోపు గ్రౌండ్ లెవెలింగ్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్న ప్రాథమిక పాఠశాలల్లో కంప్యూటర్ ఏర్పాటు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. 40 లక్షలతో డ్యూయల్ డెస్క్ కొనుగోలు చేశామని, వీటిని విద్యార్థుల సంఖ్య ఆధారంగా సంబంధిత కెజిబీవీ, ఆదర్శ పాఠశాలలకు కేటాయించాలని కలెక్టర్ ఆదేశించారు. కేజీబీవీ లో కిచెన్ ఆధునికరణ కోసం 20 లక్షల మంజూరు చేశామని అన్నారు. పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి ఆధారంగా బిల్లులు విడుదల చేయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. సింగరేణి ప్రభుత్వ గ్రామాలలోని పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో సిపిఓ రవీందర్, డి సి హెచ్ ఓ శ్రీధర్, సమగ్ర శిక్ష జిల్లా సమన్వయకర్త పిఎం షేక్, ప్లానింగ్ సెక్టోరియల్ ఆఫీసర్ మల్లేష్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులకు అండగా మాజీ ఎమ్మెల్యే మెచ్చా దమ్మపేటలో కొనసాగుతున్న న్యాయవాదుల నిరసన దీక్షలు



అశ్వారావుపేట లోకల్ గైడ్ :న్యాయవాదులపై జరుగుతున్న వరుస దాడులు, దారుణ హత్యలను నిరసిస్తూ దమ్మపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలు ఉధృతమయ్యాయి. మంగళవారం ఈ దీక్షా శిబిరాన్ని అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జ్ మెచ్చా నాగేశ్వరరావు సందర్శించి, న్యాయవాదులకు తన పూర్తి మద్దతును ప్రకటించారు. దీక్షలో కూర్చున్న న్యాయవాదులతో మాట్లాడి వారికి సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ సమాజంలో న్యాయం కోసం పోరాడే న్యాయవాదులపై దాడులు జరగడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల న్యాయవాదులను అత్యంత దుర్మార్గంగా హత్య చేసిన హంతకులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. న్యాయవాదులకు భద్రత కల్పించడంలో ప్రభుత్వం విఫలమవుతోందని విమర్శించారు.న్యాయవాదుల ఆత్మగౌరవాన్ని, ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. న్యాయవాదులు నిర్భయంగా తమ విధులను నిర్వర్తించేలా రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. న్యాయవాదులు చేస్తున్న ఈ న్యాయమైన పోరాటానికి తమ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మెచ్చా నాగేశ్వరరావు వెంట బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు బార్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణ అస్తిత్వ శిఖరం.. స్వరాష్ట్ర సాధకుడు,తెలంగాణ జాతిపిత కేసీఆర్

మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్

కొందుర్గ్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా బీఆర్ఎస్ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

పెద్ద సంఖ్యలో హాజరైన కొందుర్గ్ మండల పార్టీ కార్యకర్తలు,నాయకులు



( లోకల్ గైడ్ షాద్ నగర్): తెలంగాణ అస్తిత్వ శిఖరం స్వరాష్ట్ర సాధకుడు ఉద్యమ కెరటమై ఎగిసి, పరిపాలనలో మేటిగా నిలిచి తెలంగాణ ఆత్మగౌరవ జెండాను ఢిల్లీ కోటపై ఎగరేసిన ధీశాలి మహనీయుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ కొనియాడారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదినం పురస్కరించుకొని కొందుర్గ్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో పాల్గొని మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో తీర్చిదిద్ది, దేశంలోనే అగ్రగామిగా నిలిపిన ఘనత కేసీఆర్ గారిది.దేవుడి ఆశీర్వాదం, ప్రజల ఆశీర్వాదంతో ఆయన నిండు నూరేళ్లు బ్రతికి తెలంగాణ ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులతో, కేసీఆర్ అభిమానులతో కేసీఆర్ గారి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కొందుర్గ్ గ్రామ సర్పంచ్ చౌడపురం ప్రభాకర్,మాజీ జడ్పీటీసీ తనయుడు రామకృష్ణ, డిప్యూటీ సర్పంచ్ చంద్రశేఖర్,ూూజూ డైరెక్టర్ జగదీశ్వర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ జగమొల్ల గోపాల్,సర్పంచులు, వార్డు సభ్యులు,మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రైల్వే భూముల్లో యదేచ్ఛగా కంకర దందా.. పలు బస్తీల ప్రజలకు ఇబ్బందులు..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని గంగారం నగర్ ఎదురుగా గల సౌత్ సెంట్రల్ రైల్వే భూమిలో కొనసాగుతున్న కంకర అక్రమ వ్యాపారం.పట్టణంలోని కన్నాలబస్తి,టేకులబస్తిలతో పాటు ఇతర ప్రాంతాలకు,ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లేందుకు రైల్వే శాఖ ప్రజల సౌకర్యార్థం మెట్లు నిర్మించింది.జాతీయ రహదారి అదేవిధంగా రైల్వే శాఖకు చెందిన భూముల మధ్యలో కంకర ఇసుక పెద్ద ఎత్తున దంపు చేస్తు అటుగా వెళ్లే ప్రజలకు అసౌకర్యం కలిగించే విధంగా వ్యాపారం చేస్తు ప్రజలకు ఇబ్బంది కలిగేలా వ్యవహరిస్తున్న వారి పట్ల రైల్వే శాఖ జాతీయ రహదారి శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.కంకర,ఇసుక కుప్పలతో పాటు జెసిబి పెద్ద ఎత్తున ట్రాక్టర్లను నిత్యం అక్కడే ఉంచుతు రైల్వే,ప్రభుత్వ భూములను కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారనే ఆరోపణలు కూడా వ్యక్తం అవుతున్నాయి.ఈ విషయమై స్థానిక రైల్వే,జాతీయ రహదారుల శాఖల అధికారులకు స్థానిక ప్రజలు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ స్థానిక అధికారుల నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.ఇప్పటికైనా రైల్వే,జాతీయ రహదారుల అధికారులు స్పందించి వెంటనే కంకర,ఇసుక కుప్పలను తొలగించి,జెసిబిలను అక్కడి నుండి తరలించి రైల్వే శాఖకు చెందిన భూములను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## అధ్యక్షుడు తొలగింపు చెల్లదంటూ హైకోర్టు ఉత్తర్వులు పెద్దపల్లి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు లకిడి భాస్కర్




పెద్దపల్లి , ఫిబ్రవరి 17 :(లోకల్ గైడ్) :ఎన్నికలు జరిగే వరకు పెద్దపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నేను కొనసాగుతనని పెద్దపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు లకిడి భాస్కర్ అన్నారు. మంగళవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత 25 సంవత్స రాలుగా న్యాయవాది గా ప్రాక్టీస్ చేస్తూ, పెద్దపల్లి బార్ అసోసియేషన్ లో కొనసాగుతూ, పెద్దపల్లి జిల్లా బార్ అసోసియేషన్ కార్యవర్గం లో 6 సార్లు కార్యదర్శిగా, 3 సార్లు వరుసగా అధ్యక్షునిగా తెలంగాణ బార్ కౌన్సిల్ నిబందనలకు లోబడి ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికయ్యాన్నారు. అందులో భాగంగా 2025-2026 సంవత్సరానికి గాను పెద్దపల్లి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నికై, విధులు నిర్వహిస్తున్న క్రమంలో కొంతమంది వక్ర బుద్ధిగల సీనియర్ న్యాయవాదుల ప్రోద్భలంతో నిబంధనలకు విరుద్ధంగా సస్పెండ్ చేశారన్నారు. నాకు ఎలాంటి నోటీసు లేకుండా నా వివరణ కోరకుండా, తనకు ఎలాంటి అధికారం లేకున్నా, కార్య వర్గ సమావేశం ఏర్పాటు చేసి , ఆ సమావేశంలో, నేను పెద్దపల్లి నూతన కోర్టుల భవన సముదాయం రాఘవాపూర్ గ్రామ శివారులో కేటాయించిన సర్వే నం. 1072 లోని ఎకరాల స్థలంలో నిర్మాణం చేయటాన్ని వ్యతిరేకిస్తూ చేసిన బార్ అసోసియేషన్ తీర్మాణానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నానని అసత్యపు ఆరోపణలు చేస్తూ, తెలంగాణ బార్ కౌన్సిల్ నిబందనలకు వ్యతిరేకంగా నన్ను పెద్దపల్లి జిల్లా బార్ అసోసియేషన్ సభ్యత్వం నుండి సంవత్సరం పాటు సస్పెండ్ చేస్తూ, బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవి నుండి తొలిగిస్తూ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడైన ఠాకూర్ అజయ్ క్రాంతి సింగ్ ను అధ్యక్షునిగా నియమిస్తున్నట్లు తీర్మానం చేసినారు. అట్టి సంఘటన పై నేను తెలంగాణ బార్ కౌన్సిల్ లో ఫిర్యాదు చేయగా, బార్ కౌన్సిల్ ఇరుపక్షాలను పిలిపించి ఇరుపక్షాల వాదనలను విని, నా పై చేసిన ఆరోపణల లో ఎలాంటి నిజం లేదని, ఆరోపణలకు ఎలాంటి సాక్షాదారాలు లేవని, నన్ను అధ్యక్ష పదవి నుండి తొలగిస్తూ చేసిన తీర్మాణాన్ని కొట్టివేస్తూ తెలంగాణ బార్ కౌన్సిల్ తీర్పు నివ్వడం జరిగింది. అట్టి తెలంగాణ బార్ కౌన్సిల్ తీర్పు పై భారత బార్ కౌన్సిల్ కు అప్పీలుకు వెళ్లగా, బారత బార్ కౌన్సిల్ తెలంగాణ బార్ కౌన్సిల్ తీర్పును తాత్కాలికంగా నిలిపి వేయడం జరిగింది. అట్టి భారత బార్ కౌన్సిల్ తాత్కాలిక తీర్పు పై గౌరవ తెలంగాణ హై కోర్టులో సవాలు చేయగా, ఈ నెల 11 వ తేదీన గౌరవ తెలంగాణ హై కోర్టు భారత బార్ కౌన్సిల్ తాత్కాలిక తీర్పును కొట్టి వేస్తూ నేను అధ్యకుడిగా కొనసాగే విధంగా తీర్పు నివ్వడం జరిగినది. కావున ఇట్టి విషయాన్ని కక్షిదారులు, ప్రజలు, సంబదిత అధికారులు గమనించాల్సిందిగా కోరుతున్నాను. హై కోర్ట్ తీర్పు వచ్చిన తర్వాతైన నా విషయంలో అక్రమంగా వ్యవహరించిన వారు బుద్ధి గా ఉండాలని కోరుతున్నాను. లేని పక్షంలో వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటానని లకిడి భాస్కర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి అడ్వకేట్ బార్ అసోసియేషన్ కమిటీ మెంబర్స్ గౌరిశెట్టి సత్యనారాయణ, పుట్ట రవి, సీనియర్ న్యాయవాది దోనేటి కిష్టయ్య, వంగల రవీందర్, కోంద్ర నారాయణ, బుర్ర వంశీకృష్ణ, ఠాకూర్ రఘువీర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీశైలం బయలుదేరిన శివ స్వాముల బృందం ఎన్కతల గురు స్వామి గెంటే మల్లేశం స్వామి



లోకల్ గైడ్, వికారాబాద్:మండల కాలం శివదీక్ష స్వీకరించి మల్లేశం గురుస్వామి ఆధ్వర్యంలో శ్రీశైలం బయలుదేరిన శివ స్వాముల బృందం మోమిన్పేట్ మండల పరిధిలోని ఎన్కతల గ్రామంలో శివ స్వాములు 41 రోజు శివుని ఆజ్ఞాపించి మహా శివరాత్రి పురస్కరించుకొని శివుని గొప్ప రాత్రి" అయిన మహా శివరాత్రి సనాతన ధర్మంలో అత్యంత పవిత్రమైన పండుగలలో ఒకటి. ఉపవాసం, రాత్రంతా జాగరణ, మంత్ర జపం, ధ్యానం మరియు అభిషేకం (శివలింగ స్నానం)తో జరుపుకునే ఈ సమయం లక్షలాది మంది అజ్ఞానాన్ని నాశనం చేసే, త్యాగ స్వరూపుడైన మరియు కరుణా సాగరమైన శివుని కృపను కోరుకునే సమయం.అయినప్పటికీ, ఆచారాలు మరియు ఆచారాలకు అతీతంగా లోతైన ప్రశ్న ఉంది: శివుడిని నిజంగా సంతోషపెట్టేది ఏమిటి అది విస్తృతమైన నైవేద్యాలు, దీర్ఘకాలిక తపస్సులు లేదా భక్తి యొక్క బాహ్య ప్రదర్శనలా లేదా అది మరింత సూక్ష్మమైనదా - అంతర్గతంగా ఏదైనా శివరాత్రి ధ్యానాల సమయంలో సాంప్రదాయకంగా చెప్పబడే రెండు లోతైన కథలు ఆరాధన యొక్క కళ్ళు తెరిపించే పునర్నిర్వచనాన్ని అందిస్తాయి. ఈ కథనాలు భక్తి యొక్క సారాంశం ఆచార పరిపూర్ణతలో లేదని, ఉద్దేశ్య స్వచ్ఛత మరియు దైవం పట్ల ప్రేమలో ఉందని వెల్లడిస్తున్నాయి.

### ముగ్గురు భక్తుల అద్భుత కథ

ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లాలో శ్రీ కాళహస్తీశ్వర ఆలయం ఉంది. ఒక అడవిలో కనుగొనబడిన స్వయంభువైన వాయులింగం (వాయు మూలక శివలింగం) గురించి పురాణాలు చెబుతున్నాయి. ఈ ఆలయాన్ని అసాధారణమైనదిగా చేసేది దాని ప్రాచీనత మాత్రమే కాదు, ముగ్గురు అసంభవ భక్తులైన సాలీడు, ఏనుగు మరియు పాము యొక్క అద్భుత కథ కూడా.

### సాలీడు భక్తి

ఒక చిన్న సాలీడు ఒకసారి శివలింగం గాలికి, వర్షానికి గురవుతున్నట్లు గమనించింది. భక్తితో ఉక్కిరిబిక్కిరి అయి, ప్రకృతి శక్తుల నుండి భగవంతుడిని రక్షించాలని నిశ్చయించుకుంది. తన సొంత శరీరం మరియు కృషిని ఉపయోగించి, అది లింగం చుట్టూ రక్షణాత్మక పందిరిగా సంక్లిష్టమైన సాలెపురుగులను తిప్పింది. సాలీడుకి, ఇది ప్రేమ యొక్క సమర్పణ - అది ఇవ్వగల ఉత్తమమైనది.

### ఏనుగు నైవేద్యం

తరువాత, ఒక ఏనుగు వచ్చి శివుని ప్రత్యక్షతను చూసి అంతే ఆనందంగా ఉంది. సాలెపురుగులను చూసి, లింగం అపవిత్రంగా ఉందని భావించింది. అది సమీపంలోని నది నుండి నీటిని తెచ్చి, శివలింగానికి స్నానం చేయించి, గూళ్లను తొలగించి, పండ్లు మరియు పువ్వులను అర్పించింది. ఏనుగుకు, పరిశుభ్రత మరియు సమృద్ధి భక్తికి వ్యక్తీకరణలు.

### పాము పట్ల భక్తి

రాత్రిపూట, ఒక పాము లింగం దగ్గరకు వచ్చింది. చెల్లాచెదురుగా ఉన్న పువ్వులు మరియు పండ్లను గమనించి, అవి అర్పణలకు అర్హమైనవిగా భావించింది. వాటిని తీసివేసి, తన వద్ద ఉన్న విలువైన రాళ్లతో శివలింగాన్ని అలంకరించింది. పాముకు, అత్యుత్తమ ఆభరణాలు భగవంతుని గౌరవాన్ని సూచిస్తాయి.

### సంఘర్షణ మరియు విషాదం

ప్రతి భక్తుడు ఇతరుల ఉద్దేశాలను తెలుసుకోకుండా ప్రతిరోజూ తిరిగి వచ్చేవాడు. తమ సేవ జరగకపోవడాన్ని చూసి ప్రతి ఒక్కరూ నిరాశ చెందారు. చివరికి, అనుమానం ఘర్షణగా మారింది. తమ నైవేద్యాలను సమర్థించుకునే ప్రయత్నంలో, ముగ్గురూ ప్రాణాలు కోల్పోయారు.

### అయినప్పటికీ అద్భుతం వారి మరణాలలో కాదు-ఆ తరువాత జరిగిన దానిలోనే ఉంది.

వారి నిజాయితీ భక్తిని గుర్తించిన శివుడు, ముగ్గురినీ విముక్తి చేశాడు. వారి పద్ధతులు భిన్నంగా ఉన్నప్పటికీ మరియు వారి అవగాహన పరిమితంగా ఉన్నప్పటికీ, వారి ఉద్దేశాలు స్వచ్ఛమైనవి. శివుడు ప్రతి చర్యను వారి స్వభావానికి అనుగుణంగా చేసే పూజగా అంగీకరించాడు.అందువలన, ఆ లింగం "శ్రీ-కాళ-హస్తి" - సాలీడును సూచించే "శ్రీ", "కాళ" అనే సర్పం మరియు "హస్తి" అనే ఏనుగు అని పిలువబడింది.

లోతైన పాఠం: దేవుడు హృదయాన్ని చూస్తాడు

### ఈ అద్భుత కథ ఆరాధనను పునర్నిర్వచిస్తుంది. ఇది ఇలా బోధిస్తుంది:

భక్తి ఏకరీతిగా ఉండదు.

విధానంలో తేడాలు నిజాయితీని చెల్లుబాటు చేయవు.

దేవుడు బాహ్య రూపాన్ని కాదు, ఉద్దేశ్యాన్ని చూస్తాడు.

ప్రతి జీవి దాని సామర్థ్యం ప్రకారం పనిచేసింది . సాలీడు రక్షణ ఇచ్చింది. ఏనుగు శుద్ధి చేసింది. పాము అలంకరణ ఇచ్చింది. ఎవరూ అగౌరవాన్ని ఉద్దేశించలేదు; అన్నీ సేవ చేయడానికి ప్రయత్నించాయి .

నేటి ప్రపంచంలో, ఆచారాలు, సంప్రదాయాలు, తత్వాలు వంటి పద్ధతులపై తరచుగా ఆధ్యాత్మిక విభేదాలు తలెత్తుతాయి. కానీ ఈ కథ భక్తిలో వైవిధ్యం సహజమని మనకు గుర్తు చేస్తుంది. అసలు ప్రశ్న ఏమిటంటే: సమర్పణ వెనుక ప్రేమ ఉందా

శివుడి నుండి కోరుకోవలసిన నిజమైన వరం

మరొక శక్తివంతమైన శివరాత్రి కథనం ఈ అవగాహనను మరింత లోతుగా చేస్తుంది.

ఇద్దరు పొరుగువారు, రామ్ దత్ మరియు విష్ణు దత్, తీవ్రమైన పోటీలో చిక్కుకున్నారు. వారి పోటీ ఆధ్యాత్మిక సాధన వరకు విస్తరించింది. దైవిక వరాలను పొందడానికి ఇద్దరూ శివ నామాన్ని జపించాలని నిర్ణయించుకున్నారు - కానీ వారి ఉద్దేశ్యం ఒకరినొకరు అధిగమించడమే.

శివుడు ప్రత్యక్షమైనప్పుడు, దైవిక అనుగ్రహాన్ని కోరుకోవడం కంటే ఒకరినొకరు అధిగమించడం గురించి ఇద్దరూ ఎక్కువ ఆందోళన చెందారు. వారి కోరికలు భక్తి కంటే అసూయతో పాతుకుపోయాయి. ఫలితం? వారి తెలివితేటలు స్వయంగా కలిగించుకున్న నష్టానికి దారితీశాయి - ఒకరి కంటికి గుడ్డితనం, మరొకరి కంటికి పూర్తిగా గుడ్డితనం.

### ఇక్కడ పాఠం చాలా లోతైనది:

భౌతిక కోరిక లేదా అసూయతో నడిచే ఆరాధన హృదయాన్ని శుద్ధి చేయదు. నిజమైన భక్తి అంటే మనస్సును దేవునికి దగ్గరగా తీసుకురావడం - కేవలం ప్రాపంచిక లాభం కోసం దేవుడిని ఉపయోగించడం కాదు. మహా శివరాత్రి నాడు భక్తులు ఉపవాసం ఉండి ప్రార్థనలు చేస్తారు. కానీ వారు నిజంగా ఏమి అడగాలి

సంపద కాదు.హోదా కాదు.ఇతరులపై ఉన్నతి కాదు.అత్యున్నత వరం భక్తి - శివుడి పట్ల స్వచ్ఛమైన ప్రేమ, స్వార్థపూరిత ఉద్దేశ్యాలు లేకుండా.మహా శివరాత్రి: అంతర్గత పరివర్తన యొక్క రాత్రి మహా శివరాత్రి సాంప్రదాయకంగా వీటితో ముడిపడి ఉంది: శివుడు మరియు పార్వతిల దైవిక వివాహం శివుని విశ్వ నృత్యం (తాండవం) రాత్రి అనంత జ్యోతిర్లింగం యొక్క అభివ్యక్తి కానీ ప్రతీకాత్మకంగా, ఇది అజ్ఞానం నాశనాన్ని సూచిస్తుంది. శివుడిని "భోలేనాథ్" - అమాయక ప్రభువు - అని పిలుస్తారు ఎందుకంటే అతను భక్తికి త్వరగా స్పందిస్తాడు. అయినప్పటికీ అతను అహంకారాన్ని నాశనం చేసేవాడు కూడా. శివరాత్రి మనల్ని గర్వం, అసూయ మరియు భౌతిక వ్యామోహాన్ని వదులుకోవాలని ఆహ్వానిస్తుంది. సాలీడు, ఏనుగు, పాము కథ విభిన్న భక్తిని అంగీకరించడాన్ని బోధిస్తుంది. ప్రత్యర్థి పొరుగువారి కథ అపవిత్ర ఉద్దేశ్యానికి వ్యతిరేకంగా హెచ్చరిస్తుంది. కలిసి, వారు ఆరాధనను ఇలా పునర్నిర్వచించారు: ప్రేమ + స్వచ్ఛత + సమర్పణ ఆధునిక జీవితంలో ఆరాధనను పునర్నిర్వచించడం సమకాలీన కాలంలో, ఆరాధన తరచుగా ఆచారబద్ధంగా లేదా లావాదేవీలుగా మారుతుంది: "నేను ఈ ఉపవాసం చేస్తే, నాకు విజయం లభిస్తుంది." "నేను ఈ మంత్రాన్ని జపిస్తే, నా సమస్యలు మాయమవుతాయి." "నేను దానం చేస్తే, నా కోరికలు నెరవేరుతాయి." కానీ శివరాత్రి మనల్ని విధ్వంసం నుండి పరివర్తనకు మారమని అడుగుతుంది . నిజమైన శివుని ఆరాధనలో ఇవి ఉంటాయి: అంతరంగ శుద్ధి - అసూయ మరియు పోలికను తొలగించడం. అహంకార వినాశనం - ఇతరులను అధిగమించాలనే అవసరాన్ని వదులుకోవడం. ప్రేమపూర్వక సేవ - నిజాయితీతో చర్యలను అందించడం. స్థిరత్వం - ఒక రాత్రికి మించి భక్తిని కొనసాగించడం.. తెలంగాణ జాతి పిత, తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు సందర్భంగా -చందానగర్‌లో ఘనంగా వేడుకలు..పార్ నంది శ్రీకాంత్ శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ జాతి పితగా ప్రజలు గౌరవించే, సాధ్యం కాదన్న తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి సుసాధ్యం చేసిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు సందర్భంగా చందానగర్ డివిజన్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. చందానగర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పార్ నంది శ్రీకాంత్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడంతో పాటు చిన్నారుల మధ్య సంతోషకర వాతావరణంలో వేడుకలు జరిపారు. నాయకులు తెలంగాణ ఆవిర్భావంలో కెసిఆర్ పాత్రను స్మరించుకుంటూ ఆయన సేవలను కొనియాడారు. వేడుకలు ఉత్సాహభరితంగా సాగగా నాయకులు తెలంగాణ అభివృద్ధి దిశగా మరింత కృషి చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ యాదవ్, దొంతి చిన్న, ఎండీ అఫ్సర్, ఎండీ ముజైద్, సూర్యకుమార్, రవితేజ, మనోహర్ రెడ్డి, ఎండీ షరీఫ్, పి రాహుల్, చెన్నయ్య, రాము, గిరి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు మండలం ఎంపీడీవో కార్యాలయంలో నూతన సర్పంచ్ వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం



.లోకల్ గైడ్ కొత్తూరు.:మండల పంచాయతీ అధికారి విజయ లక్ష్మి ఆధ్వర్యంలో యాం జగన్ ,మౌనిక, విజయలక్ష్మి సర్పంచులకు వార్డు సభ్యులకు అందరికీ సుస్థిరఅభివృద్ధి లక్ష్యాలు ,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలు గురించి మరియు పారిశుధ్యంలో గ్రామపంచాయతీ యొక్క పాత్ర అనే అంశాలపై శిక్షణా కార్యక్రమం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామాల సర్పంచులు వార్డు మెంబర్లు అధికారులు పాల్గొన్నారు.

## ఇన్ముల్ నర్వ తండాలో మైక్రోసాఫ్ట్ వారి ఆధ్వర్యంలో ఫిల్టర్ వాటర్ షెడ్ నిర్మాణం.



లోకల్ గైడ్ కొత్తూరు.:ఇన్ముల్ నర్వ తండా లో మైక్రోసాఫ్ట్ వాళ్ళు ఫిల్టర్ వాటర్ షెడ్డు నిర్మించడం జరిగింది. దీనివల్ల తండావాసులకు మంచినీళ్ళ సౌకర్యానికి దృష్టిలో ఉంచుకొని వేయించిన మైక్రోసాఫ్ట్ కంపెనీ వారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలిత గోపాల్ నాయక్, ఉప సర్పంచ్ సిరాజ్, వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ముగిసిన అజిత్ పవార్ అంత్యక్రియలు



బారామతి : మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎన్సీపీ నేత అజిత్ పవార్ అంత్యక్రియలు బారామతిలోని విద్యా ప్రతిష్ఠాన్ గ్రౌండ్‌లో ప్రభుత్వ లాంఛనాలతో పూర్తయ్యాయి. గురువారం ఉదయం ప్రారంభమైన అంతిమ యాత్రలో వేల మంది అభిమానులు పాల్గొన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, ఏపి మంత్రి నారా లోకేష్ సహా చాలా మంది ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు. నిన్న బారామతి విమానాశ్రయం దగ్గర జరిగిన విమాన ప్రమాదంలో అజిత్ పవార్ (66) మరణించారు. ఈ దుర్ఘటనలో మరో నలుగురు కూడా ప్రాణాలు కోల్పోయారు. అజిత్ పవార్ మృతదేహాన్ని మంగళవారం రాత్రి పుణ్యశ్లోక అహిల్యాదేవి ఆస్పత్రి నుంచి.. కాటేవాడిలోని ఇంటికి తరలించారు. ఇవాళ ఉదయం 9 గంటలకు విద్యా ప్రతిష్ఠాన్ క్యాంపస్ నుంచి అంతిమ యాత్ర మొదలైంది. పూలతో అలంకరించిన రథంలో మృతదేహాన్ని తీసుకెళ్లారు. నగరంలోని ప్రధాన రోడ్ల గుండా ఈ యాత్ర సాగింది. "అజిత్ దాదా అమర్ రహే" అంటూ అభిమానులు నినాదాలు చేశారు. తర్వాత మృతదేహాన్ని విద్యా ప్రతిష్ఠాన్ గ్రౌండ్‌కు చేర్చారు. అక్కడ రాష్ట్ర లాంఛనాలతో అంతిమ సంస్కారాలు జరిగాయి. అజిత్ పవార్ కుమారులు చివరి క్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, శరద్ పవార్, సుప్రియా సూలే సహా అన్ని పార్టీల నేతలూ పాల్గొన్నారు. అజిత్ పవార్ మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోడి, ఇతర ప్రముఖులు సంతాపం ప్రకటించారు. మరోవైపు విమాన ప్రమాదంపై డీజీసీఏ, ఏఏఐబీ దర్యాప్తు మొదలైంది. బ్లాక్‌బాక్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. దట్టమైన పొగమంచు, విజిబులిటీ తక్కువగా ఉండటమే ప్రమాదానికి కారణమని ప్రాథమిక సమాచారం. ఐతే.. దర్యాప్తు తర్వాత పూర్తి నివేదిక వస్తుంది. అందులో ఏం చెబుతారన్నది తేలాల్సిన అంశం. అజిత్ పవార్ మరణంతో మహారాష్ట్రలో మూడు రోజుల రాష్ట్ర సంతాప దినాలు ప్రకటించారు. ఆయనది ప్రమాద మరణమా, లేక కుట్ర పూరిత హత్యా అనే సందేహాలు ఉన్నాయి. దీనిపై పూర్తి రిపోర్ట్ రావల్సి ఉంది.

## ఈయుతో ట్రేడ్ డీల్ శుభసూచికం : ప్రధానమంత్రి మోడి



న్యూఢిల్లీ : ఈయు (ఐరోపా సమాఖ్య) తో కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ట్రేడ్ డీల్) శుభసూచికం అని ప్రధానమంత్రి మోడి అన్నారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ... గురువారం పార్లమెంట్ వద్ద ప్రధాని మీడియాతో మాట్లాడుతూ .... ఐరోపా సమాఖ్య (ఇయు) తో కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం శుభసూచికమని హర్షం వ్యక్తం చేశారు. దీనివల్ల ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న పనులకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. రాష్ట్రపతి ప్రసంగం ప్రజల ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించిందన్నారు. ప్రపంచానికి భారత్ ఆశాకిరణం అని, అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా భారత్ దూసుకెళుతోందని తెలిపారు. వికసిత్ భారత్ కోసం ఎంపి లు కృషి చేయాలని మోడి కోరారు. ప్రస్తుతం భారత్ రీఫార్మ్ ఎక్స్‌ప్రెస్‌లో ముందుకెళ్తోందని, ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు పరిష్కారం లభిస్తోందని చెప్పారు. అలాగే సాంకేతికత మనుషులకు ప్రత్యామ్నాయం కాదని మోడి అన్నారు. పెండింగ్ సమస్యలకు పరిష్కారాలు లభిస్తుండటంతో భారత్‌ను సుస్థిర దేశంగా ప్రపంచం చూస్తోందన్నారు. ట్రేడ్‌డీల్‌తో కొత్త మార్కెట్ అవకాశాలు అందుబాటులోకి వస్తాయనీ, వాటినుంచి తయారీదారులు లబ్ధి పొందాలని కోరుతున్నానన్నారు. ఈయూలోని 27 దేశాలకు నాణ్యమైన ఉత్పత్తులు అందించాలని చెప్పారు. "మనం టెక్నాలజీతో పోటీపడతాం. దానిని అందిపుచ్చుకుంటాం. దాని సామర్థ్యాన్ని అంగీకరిస్తాం. అయితే అది మనుషులను భర్తీ చేయలేదు" అని మోడి స్పష్టం చేశారు.

## '90 నిమిషాలు ఏం మాట్లాడుకున్నారో'..

ఢిల్లీ: ఆపరేషన్ సింధూర్‌తో పాటు పలు అంశాలపై ప్రధాని మోదీని ప్రశంసిస్తూ కాంగ్రెస్ సీనియర్ నేత,ఎంపీ శశి థరూర్ ఇటీవల వ్యాఖ్యలు చేశారు. దీంతో ఆయనకు కాంగ్రెస్ పార్టీకి మధ్య దూరం పెరుగుతోందనే ప్రచారం ఊపందుకుంది. అయితే ఆ ప్రచారానికి శశి థరూర్ చెక్ పెట్టారు. పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో ఆయన కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గేలతో సుమారు 90 నిమిషాల పాటు ఏకాంతంగా సమావేశమయ్యారు. ఈ భేటీలో కేరళలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు, ఇతర వ్యక్తిగత అంశాల గురించి చర్చించినట్లు తెలుస్తోంది. ఈ భేటీ ద్వారా పార్టీతో తన అనుబంధం బలంగా ఉందని, విభేదాల ఊహాగానాలకు తావు లేదని థరూర్ స్పష్టంచేశారు. శశి థరూర్ ఇటీవల కేరళలో జరిగిన ఓ కార్యక్రమంలో కీలక వ్యాఖ్యలు చేశారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత దాయాది దేశం పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పేలా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను సమర్థించినట్లు చెప్పారు.ఆ తర్వాత పలు పత్రికల్లోని గెస్ట్ కాలమ్స్‌లో ఆపరేషన్ సిందూర్‌ను కీర్తించారు.దీంతో పార్టీ అధినాయకత్వం ఆయనపై అసంతృప్తి వ్యక్తి చేసినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్‌లో విభేదాలు మరింత పెరిగాయని, ముఖ్యంగా కేరళ యూనిట్‌లో అసమ్మతి ఉందని ఊహాగానాలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీలో ఆయన రాహుల్, ఖర్గేలను కలవడం ద్వారా పార్టీ లోపల ఉన్న అసంతృప్తిని తగ్గించే ప్రయత్నం జరుగుతోందని విశ్లేషకులు అంటున్నారు. సమావేశం అనంతరం థరూర్ మీడియాతో మాట్లాడుతూ.. పార్టీ లోపల ఎలాంటి విభేదాలు లేవని, తాను ఎప్పటికీ కాంగ్రెస్ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీతో తనకు ఎలాంటి వ్యక్తిగత సమస్యలు లేవని, పార్టీ బలోపేతం కోసం కలిసి పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు. ఇక కాంగ్రెస్ వర్గాలు కూడా ఈ భేటీని సానుకూలంగా చూస్తున్నాయి. రాహుల్ గాంధీ, ఖర్గేలు థరూర్‌తో చర్చలు జరిపి, పార్టీ ఐక్యతను కాపాడుకోవడం అత్యవసరమని స్పష్టం చేసినట్లు సమాచారం. ముఖ్యంగా కేరళలలో జరగబోయే ఎన్నికల దృష్ట్యా, కాంగ్రెస్‌లోని అన్ని వర్గాలు ఒకే దిశగా కదలాలని ఈ సమావేశం సంకేతం ఇస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## గ్రామపంచాయతీ అభివృద్ధికి వార్డు సభ్యులు కృషి చేయాలి




తుర్కపల్లి, ఫిబ్రవరి 17 (లోకల్ గైడ్ )గ్రామ పంచాయితీ అభివృద్ధికి ఉపసర్పంచులు, వార్డు సభ్యులు కృషి చేయాలని ఎంపీడీవో లెంకల గీతారెడ్డి అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఉపసర్పంచులు, వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీలను అభివృద్ధి పరిచే అనేక అంశాల గురించి నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని ఉపసర్పంచ్లు ,వార్డు సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రామానికి వచ్చే నిధులతో చేయవలసిన అభివృద్ధి పనుల గురించి ఈ శిక్షణ కార్యక్రమంలో ట్రైనర్స్ శిక్షణను ఇవ్వనున్నట్లు తెలిపారు. 17 గ్రామాలకు చెందిన 120 మంది హాజరైనట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ ,మాస్టర్ ట్రైనర్స్ సాయికుమార్, ఎండి అల్తాఫ్ ,పవన్ కుమార్ ,గణేష్ ,జూనియర్ అసిస్టెంట్లు జహంగీర్, సంతోష్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు,ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇక చిన్న నోట్ల ఏటీఎంలు!

### రూ.10, రూ.20, రూ.50 నోట్లు అందుబాటులో ఉంచడంపై కేంద్రం దృష్టి

### ముంబైలో ఇప్పటికే పైలట్ ప్రాజెక్టు .. దేశవ్యాప్తంగా ఏర్పాటు చేయడంపై త్వరలో నిర్ణయం




డిజిటల్ పేమెంట్స్ ఎప్పటికప్పుడు కొత్త రికార్డులను నమోదు చేస్తున్నా.. ఇప్పటికీ నగదు లావాదేవీలు భారతీయుల దైనందిన జీవితంలో భాగంగానే ఉన్నాయి. చిన్న నోట్లతోముడిపడిన లావాదేవీలు ఎక్కువగానే జరుగుతున్నాయి. అయితే మార్కెట్లో చిన్న నోట్ల కొరత తీవ్రంగా ఉంది. ఇందుకు పరిష్కారంగా రూ.10, రూ.20 నాణేలను విరివిగా ప్రవేశపెట్టిన జనం నుంచి వీటికి స్పందన అంతంతే ఉంది. ఈ నేపథ్యంలో తక్కువ విలువ కలిగిన కరెన్సీ నోట్లను మరింత విస్తృతంగాఅందుబాటులోకి తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం పలు మార్గాలను అన్వేషిస్తోంది.

### ఇళ్లకే పరిమితం అవుతున్న నాణేలు!

తక్కువ విలువ కలిగే కరెన్సీ నోట్ల కొరతకు చెక్ పెట్టేందుకు, అలాగే మన్నికగా ఉంటాయన్న భావనతో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కొన్నేళ్లుగా రూ.10, రూ.20 కాయిన్స్ వైపు మొగ్గు చూపుతోంది. నోట్లకు అలవాటు పడిన జనం ఈ కాయిన్స్‌ను తీసుకుంటున్నా అవి తిరిగి చలామణి వ్యవస్థలోకి రావడం లేదు. చాలావరకు ఇళ్లకే పరిమితం అవుతున్నాయని ఓ బ్యాంక్ ఉన్నతాధికారి సాక్షికి తెలిపారు. కాగా ఈ నేపథ్యంలోనే కేంద్రం ఈ సమస్యపై దృష్టి సారించింది. రూ.10, రూ.20, రూ.50 నోట్లను జారీ చేయడానికి కొత్త రకమైన ఏటీఎంలను అందుబాటులోకి తేవాలని నిర్ణయించింది. డిమాండ్‌ను తీర్చడానికి చిన్న కరెన్సీ నోట్లను పెద్ద ఎత్తున ముద్రించాల్సిందిగా ఆర్‌బీఐని కోరాలని భావిస్తోంది. అలాగే పెద్ద నోట్లను డిపాజిట్ చేస్తే చిన్న నోట్లు, నాణేలను ఇచ్చే హైబ్రిడ్ ఏటీఎంలను కూడా ప్రవేశపెట్టనుంది.

### పరిశీలనలో హైబ్రిడ్ ఏటీఎం పనితీరు

తక్కువ విలువ కలిగిన కరెన్సీ నోట్లను పంపిణీ చేసే నమూనా యంత్రాలను ప్రస్తుతం ముంబైలో పైలట్ ప్రాజెక్టు కింద పరీక్షిస్తున్నారు. ఈ ఏటీఎంలకు ఆమోదముద్ర పడితే వీటిని దేశవ్యాప్తంగా ఉపయోగించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు, మార్కెట్లు, ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాల వంటి జనం ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో వీటిని ఏర్పాటు చేస్తారు. మరోవైపు బ్యాంక్ ఆఫ్ బరోడాకు చెందిన ముంబై శాఖలో హైబ్రిడ్ ఏటీఎం పనితీరును ఆర్‌బీఐ పరిశీలించింది. ముంబై పైలట్ ఫలితాలను సమీక్షించడంతో పాటు ఆర్‌బీఐ అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకున్న తర్వాత ఈ ఏటీఎంలను బ్యాంకుల ద్వారా విస్తృతంగా అందుబాటులోకి తెచ్చే అంశంపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని అధికారవర్గాలుచెబుతున్నాయి.

‘ ఆర్‌బీఐ గణాంకాల ప్రకారంప్రస్తుతం దేశవ్యాప్తంగాచలామణిలో ఉన్న కరెన్సీలోపరిమాణం పరంగా 41.2% వాటా రూ.500 నోట్లదే. విలువలో 86% వాటాతో ఈ పెద్ద నోటు ఆధిపత్యం చెలాయిస్తోంది.

‘ రూ.2, రూ.5, రూ.10, రూ.20, రూ.50 నోట్లు మొత్తం కరెన్సీలో పరిమాణం పరంగా 38% వాటాఉంటాయి. విలువలో 3.1% మాత్రమే.

‘ 2016 నవంబర్ 4 నాటికి చలామణిలో ఉన్న కరెన్సీ విలువ రూ.17.97 లక్షల కోట్లు. కాగా 2026జనవరి 9 నాటికి ఇది రూ.39.27 లక్షల కోట్లకు చేరింది

# చిరకాల ఆకాంక్ష



ఆలోచనకూ, అది సాకారం కావటానికీ మధ్య ఇరవై రెండేళ్ల సుదీర్ఘకాలం పట్టిందంటే కొంత ఆశ్చర్యం కలుగుతుంది. భారత్, యూరోపియన్ యూనియన్(ఈయూ)ల మధ్య మంగళవారం సంతకాలైన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం(ఎఫ్‌టీఏ) వెనక ఇలాంటి ఆశ్చర్య పోయే సంగతులు చాలానే ఉన్నాయి. బహుశా 'నియమాల ఆధారిత' అంతర్జాతీయ క్రమాన్ని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ధ్వంసించటం మొదలెట్టకపోతే ఈ ఎఫ్‌టీఏకు మరికొంత సమయం పట్టేదేమో! ఈయూతో ఒప్పందమంటే ఆర్థిక స్థోమత పుష్కలంగా ఉన్న 27 యూరోప్ దేశాలతో బహువిధ రంగాల్లో ప్రగాఢమైన అనుబంధం ఏర్పడటమే! అందుకే ఈ ఒప్పందాన్ని 'సకల ఒప్పందాలకూ తల్లిలాంటిద'ని చెప్పటంతో పాటు, దీన్ని కేవలం వాణిజ్య ఒప్పందంగా కాక, ఉమ్మడి శ్రేయస్సు కోసం రూపొందించిన 'బ్లూ ప్రింట్'గా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. భారత్, ఈయూలు రెండూ ప్రపంచ జీడీపీలో 25 శాతం, వాణిజ్యంలో మూడోవంతు వాటా కలిగివున్న రెండు ప్రధాన ఆర్థికవ్యవస్థలు. విడిగా చూస్తే మన దేశం ప్రపంచంలో నాలుగో అతి పెద్ద ఆర్థికవ్యవస్థ. కూటమిగా ఈయూ రెండో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ. ఉక్రెయిన్ యుద్ధం వంటి ఆటుపోట్లు... అమెరికా, చైనాల నుంచి తీవ్రమైన పోటీ ఉన్నా ఈయూ ఆర్థిక వ్యవస్థ నిలబడగలుగుతోంది. మన డెయిరీ రంగానికి ఎఫ్‌టీఏలో మినహాయింపు ఇచ్చేందుకు ఈయూ అంగీకరించింది. అయితే చిన్న, మధ్యతరహా సంస్థల ప్రవేశానికీ, సర్వీసుల రంగానికీ మన దేశం వెసులుబాటు నిచ్చింది. కార్ల దిగుమతిపై ఉన్న 110 శాతం సుంకాలు పది శాతానికి పడిపోతాయి. ఎన్నడో 2004లో ఒక ఆలోచనగా బయల్దేరిన ఎఫ్‌టీఏ జాప్యం కావటంలో ఈయూ మొండి వైఖరే ప్రధాన కారణం. అసలు దానిపై చర్చల ప్రారంభానికే మూడేళ్లు పట్టింది. అప్పట్లో ఈయూకు చైనాయే ఇష్టసఖి. అందుకే భారత్‌ను పెద్దగా పట్టించుకున్న పాపాన పోలేదు. కానీ అమెరికాతో మనకు కుదిరిన పౌర అణు ఒప్పందం '123' దాని కళ్లు తెరిపించింది. 2013లో ఎఫ్‌టీఏ కోసం ఈయూ విధించిన షరతులు లీకైనప్పుడు నిరస నలు వెల్లువెత్తాయి. మేధాసంపత్తి హక్కుల పేరిట తన ఫార్మా రంగాన్ని రక్షించుకోవటానికి ఎఫ్‌టీఏలో ఈయూ పెట్టిన నిబంధన మన ప్రజారోగ్య రంగానికి చేటు తెస్తుందని, జెనెరిక్ మందుల ఉత్పత్తి నిలిచిపోతుందని ఆక్స్‌ఫామ్ వంటి సంస్థలు హెచ్చరించాయి. సాగు రంగంపై అది చూపగల ప్రభావంపైనా భయాందోళనలు వ్యక్తమయ్యాయి. ఇవి గాక అనంతర కాలంలో కశ్మీర్‌కు స్వయంప్రతిపత్తినిచ్చే 370వ అధికరణం రద్దు, పౌరసత్వ సవరణ చట్టం వగైరాలు ఈయూకు అభ్యంతరకరం అనిపించాయి. ఈమధ్య పలు దేశాలతో మనకు ఎఫ్‌టీఏలు కుదిరాయి. ఆస్ట్రేలియా, బ్రిటన్, న్యూజిలాండ్, ఒమన్, మారిషస్, యూఏఈలతోపాటు ఐస్‌ల్యాండ్, లిచెన్‌స్టీన్, నార్వే, స్విట్జర్లాండ్‌లతో కూడిన యూరోపియన్ స్వేచ్ఛా వాణిజ్య సంఘం(ఈఎఫ్‌టీఏ)తో సైతం ఎఫ్‌టీఏలపై సంతకాలు చేసింది. ఈయూతో సంబంధంలేని కూటమి ఈఎఫ్‌టీఏ. ఉభయపక్షాల ద్వైపాక్షిక వాణిజ్యం విలువ నిరుడు మార్చి ఆఖరునాటికి 13,600 కోట్ల డాలర్లు. ఈయూ సరుకుల ఎగుమతుల జాబితాలో భారత్‌ది అగ్రస్థానం. అయితే తాజా ఎఫ్‌టీఏ అమల్లోకి రావటానికి కొన్ని అవరోధాలున్నాయి. ఈ నెల 1 నుంచి కార్బన్ బోర్డర్ అడ్జస్ట్‌మెంట్ మెకానిజం(సీబీఏఎం) పేరిట ఈయూ అమల్లోకి తెచ్చిన 'పర్యా వరణ పన్ను' ప్రధాన అవరోధం. ఉక్కు, సిమెంట్, అల్యూమినియం, ఎరువుల వంటివి చవగ్గా ఉత్పత్తి చేయటానికి కర్బన ఉద్గారాల ముప్పును భారత్ పట్టించుకోవటం లేదని, అందుకే ఇది అవసరమని ఈయూ వాదన. దీన్ని మన దేశం ఖండిస్తోంది. కేవలం తమ ఉత్పత్తుల్ని రక్షించుకోవటానికి ఇదొక సాకు మాత్రమేనన్నది మన వాదన. సీబీఏఎం నుంచి భారత్‌కు మినహాయింపు ఇస్తుందా, అసలు దాని అమలునే ఈయూ వాయిదా వేస్తుందా అన్నది చూడాలి. ఇవిగాక ఆరోగ్యం, భద్రత ప్రమాణాలు... కార్మిక హక్కులు, పర్యావరణ పరిరక్షణ, లింగ సమానత్వం వంటివి కూడా ఉన్నాయి. కానీ ట్రంప్ దూకుడు నుంచి కాపాడుకోవాలంటే ఇలాంటి సాకులు వదులుకోక తప్పదు. మొత్తానికి 27 యూరోప్ దేశాల చట్టసభలతోపాటు ఈయూ పార్లమెంటు, మన పార్లమెంట్ ధ్రువీకరించాక ఎఫ్‌టీఏ అమలు మొదలవుతుంది. దానికెంత కాలం పడుతుందో చూడాలి.

# వివక్ష వద్దంటే ఆందోళనా!




ఉన్నత విద్యాసంస్థల్లో కుల వివక్ష అంతం కావటానికీ, సమానత్వం సిద్ధించటానికీ అనుసరించాల్సిన విధానాలను సూచిస్తూ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) విడుదల చేసిన మార్గదర్శకాలను నిరసిస్తూ ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, ఢిల్లీల్లో విద్యార్థుల ఆందోళనలు సాగుతున్నాయి. ఉత్తరప్రదేశ్‌లో బరేలీ మేజిస్ట్రేట్ అలంకార్ అగ్నిహోత్రి కొలువుకు రాజీనామా చేయగా, దాన్ని నిరాకరించిన ప్రభుత్వం ఆయనను సస్పెండ్ చేసింది. బీజేపీ నాయకులు ఒకరిద్దరు యూజీసీ తీరును నిరసిస్తూ పార్టీకి రాజీనామా చేశారు. విద్యార్థుల ఆందోళనకు ఆధిపత్య కుల సంఘాలు మద్దతు పలుకుతున్నాయి. కేంద్ర విద్యామంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని యూజీసీ (ఖ+జ) ఇటువంటి మార్గదర్శకాలు జారీచేయటాన్ని బీజేపీలోని ఆధిపత్య కులాల నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. పైగా ఎస్సీ, ఎస్టీలతోపాటు ఓబీసీ వర్గాలను సైతం ఈ పరిధిలోకి తీసుకురావటం వారికి ఆగ్రహం కలిగిస్తోంది. స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని దశాబ్దాలవుతున్నా కులాన్ని అంతం చేయటం సంగతలా ఉంచి, కుల వివక్షను రూపుమాపేందుకు జరిగే ప్రయత్నాలకు సైతం వ్యతిరేకత ఎదురు కావటం వర్తమాన స్థితిగతులకు అద్దం పడుతుంది. వివక్ష ఎంతగా బాధిస్తుందో, పర్యవసానాలెలా ఉంటాయో దాన్ని అనుభవించేవారికి తప్ప అన్యులకు తెలిసే అవకాశం లేదు. అందుకే కుల వివక్షయినా, లింగ వివక్షయినా అవేమంత పెద్ద విషయాలు కాదన్నట్టు వాదించేవారు కనబడతారు. చదువు సంస్కారాన్ని నేర్పుతుందనీ, జ్ఞానం పరిధి విస్తరించేకొద్దీ అందరూ కుల, మతాల పరిమితులు అధిగమిస్తారనీ సంస్కర్తలు ఆశించారు. విజ్ఞాన కేంద్రాలుగా భాసిల్లవలసిన ఉన్నత విద్యాసంస్థల్లో కులవివక్ష రూపుమాపటం సంగతలా ఉంచి, దాన్ని ప్రోత్సహించే ధోరణులు కనబడటం చేదు నిజం. యూజీసీ విడుదల చేసిన గణాంకాల ప్రకారమే ఇటీవలి కాలంలో క్యాంపస్‌లలో కుల వివక్ష పెరిగింది. మొత్తంగా అయిదేళ్లలో 704 విశ్వవిద్యాలయాల నుంచి, 1,553 కళాశాలల నుంచి 1,160 ఫిర్యాదులు అందాయి. మొత్తంగా అంతక్రితం సంవత్సరాలతో పోలిస్తే అయిదేళ్లలో ఇలాంటి ఫిర్యాదుల శాతం 118.4 శాతం పెరిగింది. విద్యాసంస్థలు మాత్రమే కాదు, ఉద్యోగాలు, ప్రమోషన్ల విషయంలో అన్యాయం జరుగుతోందని ఓబీసీ ఉద్యోగ సంఘాలు ఆరోపించటం కనబడుతూనే ఉంది. పరిస్థితి ఇలా ఉన్నప్పుడు కుల వివక్ష అవాస్తవమని వాదించటం ఆత్మవంచన. యూజీసీ తనకు తానుగా ఈ మార్గదర్శకాలు రూపొందించలేదు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో 2016 జనవరిలో ఆత్మహత్య చేసుకున్న యువ దళిత విద్యార్థి రోహిత్ వేముల తల్లి రాధిక, 2019లో ముంబైలో పీజీ చేస్తూ ప్రాణం తీసుకున్న డాక్టర్ పాయల్ తాడ్వీ అనే ఆదివాసీ యువతి తల్లి అబేదా దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలతో ఇవి వెలువడ్డాయి. వాస్తవానికి 2012లోనే ఇలాంటివి రూపొందినా, అవి సలహాపూర్వకమైనవి మాత్రమే! ఉల్లంఘనలకు ఎటువంటి చర్యలుండాలో అందులో లేదు. వివక్ష, వేధింపులకు దీటుగా శిక్ష ఉండాలని ఆ తల్లులిద్దరూ పిటిషన్‌లో అభ్యర్థించారు. తాజా మార్గదర్శకాలు పాటించని సంస్థలను యూజీసీ ప్రోగ్రాంల నుంచి దూరం పెట్టడం, కేంద్ర గ్రాంట్లు నిలిపేయటం వంటి చర్యలున్నాయి. ఫిర్యాదుల విషయంలో ఎలా వ్యవహరించాలో నిర్దేశించారు. వివిధ స్థాయుల్లో కమిటీల ఏర్పాటును సూచించారు. ఫిర్యాదులపై వెనువెంటనే దర్యాప్తు చేయటం తప్పనిసరి చేశారు. ఈ మార్గదర్శకాల వల్ల జనరల్ క్యాటగిరీ విద్యార్థులు వేధింపులకు గురవుతారన్నది ఆందోళన చేస్తున్నవారి వాదన. బహుశా దీన్ని దృష్టిలో పెట్టుకునే కావొచ్చు... ఆర్థికంగా బలహీన వర్గాలకూ, అంగవైకల్యం ఉన్నవారికీ కూడా వివక్ష, వేధింపుల నుంచి రక్షణ కల్పించారు. ఈ మార్గదర్శకాలపై ఉన్న అపోహల్ని తొలగిస్తామనీ, ఇవి దుర్వినియోగమయ్యే అవకాశమే లేదనీ కేంద్రం చెబుతోంది. ఏదేమైనా కుల, మత, లింగ వివక్షలు ఉండరాదంటున్న రాజ్యాంగ అధికరణం 15కు ఈ మార్గదర్శకాలు అనుగుణంగానే ఉన్నాయి. వివక్ష, దాని ఆధారంగా వేధింపులు కళ్లెదుట కనబడుతుండగా ఇలాంటి నిబంధనల్ని వ్యతిరేకించటం, దుర్వినియోగమవుతుందన్న సాకు చెప్పటం ధర్మం కాదు. ఆచరణలో లోటుపాట్లుంటే చక్కదిద్దటానికి ఎప్పుడూ అవకాశం ఉంటుంది.

## ఈ ఆకు రోజూ పిడికెడు తింటే చాలు.. అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు..! తెలిస్తే..



మన చుట్టూ ఉండే పరిసరాల్లో ఎన్నో ఔషధ గుణాలతో కూడిన మొక్కలు, చెట్లు అనేకం ఉన్నాయి. అయితే వాటి ఆరోగ్య ప్రయోజనాలు మాత్రం చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. అలాంటి ఔషధ గుణాలు కలిగిన మొక్కలలో మునగ చెట్టు ఒకటి. మునగ కాయలతో పాటు మునగ ఆకులు కూడా ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలు కలిగి ఉందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వీటిలో ఉన్న యాంటీ



ఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ 300 రకాల రోగాలను నయం చేసే అవకాశం ఉందని చెబుతున్నారు. మునగాకులో ఫైబర్, ప్రొటీన్లు సమృద్ధిగా లభిస్తాయి. మునగాకులలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడి, వాపులను తగ్గిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఇది గుండె జబ్బులను నిరోధించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. మునగాకులలో ఫైబర్, ప్రొటీన్లు సమృద్ధిగా ఉండటంతో జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తాయి. అయితే వీటిని పొడిలా తయారు చేసి, పచ్చడి, పప్పు లేదా సాంబార్, రసం వంటివి చేసుకుని తినవచ్చు. మునగాకులను తినడం వల్ల రక్తంలో షుగర్ స్థాయిలు తగ్గిపోతాయి. డయాబెటిస్ ఉన్నవారికి ఇవి ఒక వరం లాంటి ఆహారంగా మారతాయి. రోజువారీ ఆహారంలో మునగాకులు ఎంతో మేలు చేస్తాయి. మునగాకులను తినడం వల్ల అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయి. మునగాకులలో ఉండే సమ్మేళనాలు శరీరంలో వాపులు, నొప్పులను తగ్గిస్తాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్‌తో బాధపడేవారికి ఇది ఎంతో మేలు చేస్తుంది. 100 గ్రాముల మునగాకుల్లో విటమిన్ సి - 18 మిల్లీగ్రాములు, విటమిన్ ఎ - 9100, క్యాల్షియం - 130 మిల్లీగ్రాములు, ప్రోటీన్ 4 గ్రాములు ఉంటాయి. మునగాకులలో విటమిన్ సి, విటమిన్ ఎ కొల్లాజెన్ ఉత్పత్తి చేయడానికి సాయపడతాయి. ఈ కారణంగా చర్మం కాంతివంతంగా కనిపిస్తుంది. ముఖంపై ముడతలు తగ్గి యవ్వనంగా ఉండేలా చేస్తుంది. ఇవి శరీర శక్తి స్థాయిలను పెంచి, అలసట, నీరసం నుంచి ఉపశమనం ఇస్తాయి. ఉదయం మునగాకులు తింటే రోజంతా చురుకుగా ఉండేలా చేస్తాయి.

# రక్తంలో ప్లేట్ లెట్లను పెంచే సహజమైన ఫుడ్ ఇదే!

### డెంగ్యూ వంటి విష జ్వరాలు, పోషకాహార లేమితో రక్తంలో తగ్గిపోయే ప్లేట్ లెట్లు
### గాయాలు మానడానికి, రక్తం గడ్డకట్టడానికి ప్లేట్ లెట్లు తప్పనిసరి
### వాటి సంఖ్యను సహజంగానే పెంచేందుకు కొన్ని రకాల ఆహారం తోడ్పడుతుందని చెబుతున్న నిపుణులు

ఇటీవలి కాలంలో డెంగ్యూ వంటి విష జ్వరాలు పంజా విసురుతున్నాయి. దానితో రక్తంలో ప్లేట్ లెట్ల సంఖ్య తగ్గిపోయి ఆరోగ్యంపై ప్రభావం పడుతోంది. పోషకాహార లేమి కూడా ఈ సమస్యను మరింతగా పెంచుతోంది. శరీరంలో గాయాలు మానడానికి, రక్తం గడ్డకట్టడానికి ప్లేట్ లెట్లు తప్పనిసరి. తగిన సంఖ్యలో ప్లేట్ లెట్లు లేకుంటే... ప్రాణాలకే ప్రమాదం కూడా.



అలాంటి ప్లేట్ లెట్ల సంఖ్యను సహజంగానే పెంచేందుకు కొన్ని రకాల ఆహారం తోడ్పడుతుందని నిపుణులు చెబుతున్నారు. రోజువారీ ఆహారంలో వాటిని చేర్చుకుంటే మంచి ప్రయోజనం ఉంటుందని వివరిస్తున్నారు.

బొప్పాయి పళ్లు, ఆకులు...

గతంలో డెంగ్యూ వ్యాధి తీవ్ర స్థాయిలో పంజా విసిరినప్పుడు... బొప్పాయి ఆకులు, బొప్పాయి పళ్లతో ఉన్న ప్రయోజనంపై వార్తలు వెలువడ్డాయి. చాలా మందిలో ఇవి మంచి ఫలితాన్ని కూడా ఇచ్చాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. బొప్పాయిలో



అధికంగా ఉండే విటమిన్ సి, కొన్ని రకాల ఎంజైమ్ లు రక్తంలో ప్లేట్ లెట్ల సంఖ్య పెరగడానికి తోడ్పడతాయని వివరిస్తున్నారు.

దానిమ్మ పళ్లు...



ఒక రకంగా చెప్పాలంటే దానిమ్మ పండు వరప్రదాయిని అని నిపుణులు చెబుతున్నారు. ఇందులో అధిక స్థాయిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజ లవణాలు శరీరంలో వ్యాధి నిరోధక శక్తి (ఇమ్యూనిటీ)ని బలోపేతం చేస్తాయని వివరిస్తున్నారు. ముఖ్యంగా రక్తంలో ప్లేట్ లెట్ల సంఖ్య పెరగడానికి తోడ్పడతాయని పేర్కొంటున్నారు.

ఆకుకూరలు, ఆకుపచ్చని కూరగాయలు...

పాలకూర, కేల్, బ్రొకొలి వంటి ఆకుకూరలు, కూరగాయల్లో విటమిన్ కె ఎక్కువగా ఉంటుందని... మన శరీరంలో రక్తం గడ్డకట్టేందుకు ఇది కీలకమైనదని నిపుణులు చెబుతున్నారు. వీటిని ఏదో ఒక రకంగా తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే మంచి ప్రయోజనం ఉంటుందని వివరిస్తున్నారు.

గోధుమ గడ్డి...

గోధుమ గడ్డి జ్యూస్ ను తరచూ తీసుకుంటుంటే... శరీరంలో హిమోగ్లోబిన్ వృద్ధి చెందుతుందని, ప్లేట్ లెట్ల సంఖ్య పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

నువ్వుల నూనె...

మన శరీరానికి అత్యంత అవసరమైన ఫ్యాటీ యాసిడ్లు, పోషకాలు నువ్వులలో ఉంటాయని... అవి రక్తంలో ప్లేట్ లెట్ల సంఖ్య పెరిగేందుకు దోహదం చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. నువ్వుల నూనెతో వంట చేసుకున్నా... రోజూ ఒక స్పూన్ నేరుగా తీసుకున్నా మంచి ప్రయోజనం ఉంటుందని వివరిస్తున్నారు.

గుమ్మడి పండు...



గుమ్మడి పండ్లలో అధికంగా ఉండే విటమిన్ ఏ, కొన్ని ఎంజైములు మన శరీరంలో ప్లేట్ లెట్ల ఉత్పత్తికి తోడ్పడతాయని నిపుణులు చెబుతున్నారు. అదే సమయంలో ఇమ్యూనిటీని పెంచుతాయని... డెంగ్యూ వంటి వ్యాధులను ఎదుర్కోవడంలో తోడ్పడతాయని వివరిస్తున్నారు.

బీట్ రూట్...

దీనిలో ఐరన్, ఫోలేట్ అధికంగా ఉంటాయని... ఇవి ఎర్ర రక్తకణాలు, ప్లేట్ లెట్ల ఉత్పత్తికి తోడ్పడతాయని నిపుణులు చెబుతున్నారు. జ్యూస్ గా గానీ, సలాడ్ల రూపంలో గానీ బీట్ రూట్ తీసుకుంటే మంచిదని సూచిస్తున్నారు.

క్యారెట్లు...

వీటిలో అధికంగా ఉండే విటమిన్ ఏ, బీటా కెరోటిన్ వంటివి ప్లేట్ లెట్ల ఉత్పత్తికి, ఇమ్యూనిటీ పెరుగుదలకు తోడ్పడతాయని నిపుణులు చెబుతున్నారు. వీటిని కూరల్లో భాగంగా, పచ్చిగా, జ్యూస్ గా... ఇలా ఎలా తీసుకున్నా ప్రయోజనం ఉంటుందని వివరిస్తున్నారు.

సిట్రస్ పళ్లు...

నారింజ, నిమ్మ వంటి సిట్రస్ జాతి పళ్లలో విటమిన్ సి ఎక్కువని... ఇది ఇమ్యూనిటీకి, ప్లేట్ లెట్ల సంఖ్య పెరగడానికి దోహదం చేస్తుందని నిపుణులు వివరిస్తున్నారు.

# లివర్ ను సహజంగా క్లీన్ చేసే ఆహారం ఇదే!

### మారిన జీవన శైలితో కాలేయంపై పెరుగుతున్న ఒత్తిడి
### దాని పనితీరు దెబ్బతింటే ఎన్నో ఆరోగ్య సమస్యలు
### కొన్ని రకాల ఆహారంతో లివర్ పునరుత్తేజం చెందుతుందంటున్న ఆరోగ్య నిపుణులు



మన శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవాల్లో కాలేయం (లివర్) ఒకటి. రక్తంలోని విష పదార్థాలు, వ్యర్థాలను తొలగించడంతోపాటు... మనం తినే ఆహారం సరిగా జీర్ణం కావడానికి కాలేయమే కీలకం. కానీ మన ఆహార అలవాట్లలో మార్పులు, ఆల్కహాల్ వినియోగం, జీవన శైలిలో మార్పుల వల్ల కాలేయంపై ఒత్తిడి పెరుగుతోంది. ఫ్యాటీ లివర్ వంటి సమస్యలు వస్తున్నాయి. అయితే కాలేయానికి తనంతట తాను మరమ్మతు చేసుకునే శక్తి ఉంటుందని... ఇందుకోసం కొన్ని రకాల ఆహార పదార్థాలు తోడ్పడుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఆ ఆహారాన్ని మన రోజువారీ డైట్ లో చేర్చుకుంటే మంచి ఫలితం ఉంటుందని వివరిస్తున్నారు. ఆరోగ్య నిపుణులు చెబుతున్న ఆ ఆహార పదార్థాలు ఏవంటే...

వెల్లుల్లి...

దీనిలో సల్ఫర్ ఆధారిత రసాయన సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. శరీరంలోని విష పదార్థాలను బయటికి పంపేందుకు కాలేయం ఉత్పత్తి చేసే ఎంజైముల తయారీలో ఆ రసాయన సమ్మేళనాలు తోడ్పడుతాయి. ఇక వెల్లుల్లిలోని అల్లిసిన్, సెలీనియం రెండూ కూడా కాలేయాన్ని రక్షిస్తాయని నిపుణులు చెబుతున్నారు.

బీట్ రూట్...

వీటిలోని బెటాలైన్స్ గా పిలిచే రసాయన సమ్మేళనాలు కాలేయం ఇన్ ఫ్లమేషన్ ను తగ్గిస్తాయని... విష పదార్థాలను బయటికి పంపడంలో తోడుగా నిలుస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. తరచూ బీట్ రూట్ రసం తీసుకోవడం వల్ల కాలేయం పనితీరు మెరుగుపడుతుందని వివరిస్తున్నారు.

గ్రీన్ టీ...



గ్రీన్ టీలో కెటచిన్స్ గా పిలిచే రసాయన సమ్మేళనాలు, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ. అవి కాలేయం పనితీరును మెరుగుపర్చి, వ్యాధులు రాకుండా చూస్తాయి. తరచూ గ్రీన్ టీ తీసుకుంటే... లివర్ ఎంజైమ్ ను నియంత్రించి ఆరోగ్యాన్ని ఇస్తుంది.

ఆకుకూరలు, కూరగాయలు...

ముదురు ఆకుపచ్చ రంగులో ఉండే ఆకుకూరలు, కూరగాయల్లో అధికంగా ఉండే క్లోరోఫిల్... లివర్ పనితీరును మెరుగుపరుస్తుంది. రక్తంలోని భార ఖనిజాలు, రసాయనాలు, పురుగు మందుల అవశేషాలను తొలగించడంలో లివర్ కు సాయపడుతుంది.

ఆలివ్ ఆయిల్...

ఆలివ్ ఆయిల్ లో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వు పదార్థాలు... శరీరంలో కొన్నిరకాల విష పదార్థాలను శోషించుకుంటాయి. తద్వారా కాలేయంపై ఒత్తిడిని తగ్గిస్తాయి. ముఖ్యంగా ఎక్స్ ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్ ఉపయోగించడం వల్ల లాభం ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

వాల్ నట్స్..

వీటిలో అర్జినైన్ అనే అమైనో ఆమ్లం అధికంగా ఉంటుంది. అది శరీరంలో ఉత్పన్నమయ్యే అమ్మోనియాను తొలగించడంలో కాలేయానికి సాయపడుతుంది. ఇక వాల్ నట్స్ లోని ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, గ్లుటాథియాన్ వంటివి కాలేయం పనితీరును మెరుగుపర్చి వ్యాధులు రాకుండా చూస్తాయి. ఇక పసుపులోని కర్క్యుమిన్ అద్భుతమైన యాంటీ ఆక్సిడెంట్ గా పనిచేస్తూ.. కాలేయం దెబ్బతినకుండా కాపాడుతుంది. నారింజ, నిమ్మ వంటి సిట్రస్ పండ్లలో అధికంగా ఉండే 'విటమిన్ సీ' తోనూ శరీరంలో విష పదార్థాలు తొలగిపోయి... కాలేయం ఆరోగ్యానికి తోడ్పడుతుంది. యాపిల్స్ లో ఉండే పెక్టిన్ అనే ఫైబర్ శరీరంలో విష పదార్థాలను తొలగించి, కాలేయానికి తోడ్పడుతుంది.

## రోజూ పొద్దున్నే నెయ్యిని ఇలా తీసుకుంటే ఊహించని లాభాలు.. వెంటనే అలవాటు చేసుకోండి..



నెయ్యిలోని ఔషధ గుణాలు శరీరానికి చాలా మేలు చేస్తాయి. మన ఆరోగ్యానికి అవసరమైన విటమిన్ ఎ, విటమిన్ ఇ, విటమిన్ కె వంటి ప్రోటీన్స్, కొవ్వుని కరిగించే విటమిన్స్ పుష్కలంగా ఉన్నాయి. నెయ్యి వల్ల శరీరానికి ఎన్నో లాభాలు ఉన్నాయి. అయితే, నెయ్యి కలిపిన నీళ్లను రోజూ ఉదయం తీసుకోవడం వల్ల జీర్ణశక్తి మెరుగు పడటమే కాకుండా కడుపుబ్బరం, గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలు దూరం అవుతాయి. మరిన్ని లాభాలు ఇక్కడ తెలుసుకుందాం.. ఉదయం ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీటిలో 2 టేబుల్ స్పూన్ల నెయ్యి కలిపి తాగడం వల్ల శరీరంలోని రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంతోపాటు అనేక రకాల ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది. గోరువెచ్చని నీటిలో నెయ్యి కలిపి తాగడం వల్ల శరీరంలోని టాక్సిన్స్



తొలగిపోతాయి. ఎముకలు ధృడంగా తయారవుతాయి. నెయ్యిలో బ్యూటిరిక్ ఆమ్లము ఉంటుంది. దీని కారణంగా రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అందుకే రోజు ఉదయం నెయ్యి కలిపిన నీళ్లను తీసుకోవడం మంచిది. మెరిసే చర్మం కావాలని ప్రతీ ఒక్కరికి ఉంటుంది. చర్మం పొడిబారకుండా ఎల్లప్పుడూ తేమగా ఉండాలంటే నెయ్యి కలిపిన నీళ్లను తీసుకోవాలి. దీనివల్ల శరీరంలోని చెడు పదార్థాలు బయటకు పోయి చర్మానికి కావలసిన మెరుపు వస్తుంది. నెయ్యిని తీసుకుంటే ఎముకల బలం పెరుగుతుంది. దృష్టి సమస్యలు దూరమవుతాయి. ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుంది. జీవక్రియ ప్రక్రియ పెరుగుతుంది. నెయ్యిలో బ్యూట్రిక్ యాసిడ్ కూడా ఉంటుంది. ఇది శరీరంలో మంటను తగ్గిస్తుంది. ఇది జీర్ణ వ్యవస్థని ఆరోగ్యంగా ఉంచుతుంది. ప్రేగు వాపుని తగ్గిస్తుంది. ఎముకల కీళ్ళకు బలాన్ని అందించడంలో నెయ్యి బాగా సాయపడుతుంది. గోరువెచ్చని నీటిలో నెయ్యి కలుపుకుని తాగడం వల్ల ఎముకలు ధృఢంగా ఉండి అనవసర నొప్పులు తగ్గిపోతాయి.

## వెయిట్ లాస్ చేసే హెల్దీ బ్రేక్ ఫాస్ట్.. టేస్ట్ అదుర్స్ అంతే!



ప్రస్తుత కాలంలో ఎంతో మంది ఇబ్బంది పడే సమస్యల్లో అధిక బరువు, ఊబకాయం కూడా ఒకటి. వీటి కారణంగా ఇతర అనారోగ్య సమస్యలు కూడా వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. బరువును తగ్గించుకునేందుకు డైట్ కూడా మెయిన్ టైన్ చేస్తూ ఉండాలి. రోజూ తినే వాటిని తినీ తినీ బోర్ కొడుతుంది. టేస్టీగా, వెరైటీగా తినాలని మనసు చెబుతూ ఉంటుంది. అలాంటి వారు ఈ హెల్దీ బ్రేక్ ఫాస్ట్ ఖచ్చితంగా ట్రై చేయవచ్చు. ఇది రుచిగా ఉండటమే కాకుండా.. కొద్దిగా తిన్నా కడుపును నిండుగా ఉంచుతుంది. కాబట్టి ఎక్కువగా కూడా తీసుకోలేరు. ఆరోగ్యానికి మంచి చేసే పదార్థాలే ఎక్కువ. అది కూడా చియా సీడ్స్‌తో.. ఇవి హెల్త్‌కి చేసే మేలు అంతా ఇంతా కాదు. ఇది చాలా సింపుల్‌గా కూడా అయిపోతుంది. పెద్దగా హైరానా పడాల్సిన పని లేదు. మరి చియా సీడ్స్‌తో హెల్దీ బ్రేక్ ఫాస్ట్ ఎలా తయారు చేస్తారు? ఇందుకు కావాల్సిన పదార్థాలు ఏంటో ఇప్పుడు చూద్దాం.

చియాసీడ్స్‌తో హెల్దీ బ్రేక్ ఫాస్ట్: చియా సీడ్స్, బాదం పాలు లేదా పాటు, కొద్దిగా వెన్నిలా క్రీమ్, తేనె, బనానా లేదా స్ట్రాబెర్రీలు, యాపిల్, దానిమ్మ ఇలా ఏదైనా తీసుకోవచ్చు.

చియాసీడ్స్‌తో హెల్దీ బ్రేక్ ఫాస్ట్: ముందుగా చియా సీడ్స్‌ని ఓ పది నిమిషాల పాటు నీటిలో నానబెట్టాలి. ఇప్పుడు వీటిని ఒక గాజు గ్లాస్ లేదా గాజు గిన్నెలోకి తీసుకోవాలి. ఇందులో బాదం మిల్క్ లేదంటే సాధారణ కాచిన పాలను అయినా తీసనుకోవచ్చు. ఆ తర్వాత ఫ్లేవర్ కోసం వెన్నిలా క్రీమ్ యాడ్ చేస్తారు. ఇందులో మీకు నచ్చిన ఫ్లేవర్ యాడ్ చేసుకోవచ్చు. అలాగే తేనె కూడా ఒక స్పూన్ కలపాలి. ఇది కూడా ఆప్షనల్. కావాలంటే వేసుకోవచ్చు. ఇప్పుడు ఇవన్నీ బాగా మిక్స్ చేసుకోవాలి. ఉదయాన్నే చేసుకుంటే ఓ అరగంట పాటు ఫ్రిజ్‌లో ఉంచండి. రాత్రి పూట రెడీ చేసుకుంటే.. ఉదయాన్నే తినేయవచ్చు. ఇక మీరు తినే ముందు బనానా లేదా స్ట్రాబెర్రీలు, యాపిల్, దానిమ్మ ఇలా ఏదైనా మీకు నచ్చి పండ్ల ముక్కలను కట్ చేసి వేసుకోవచ్చు. మీకు కావాలంటే నానబెట్టిన డ్రై నట్స్ పై నుంచి వేసి గార్నిష్ చేసుకోవచ్చు. అంతే ఎంతో రుచిగా ఉండే హెల్దీ బ్రేక్ ఫాస్ట్ సిద్ధం. దీన్ని మీరు డిన్నర్ లేదా స్నాక్‌లా కూడా తీసుకోవచ్చు. మంచి పోషకాలు అన్నీ శరీరానికి అందుతాయి.

# రోజూ పొద్దునే కాసిన్ని తులసి ఆకులు తింటే ఏమవుతుందో తెలుసా?

### మనం ఎంతో పవిత్రంగా భావించే మొక్క తులసి
### అందులో ఎన్నో రకాల ఔషధ గుణాలు ఉన్నాయని చెబుతున్న నిపుణులు
### నేరుగా నమిలిగానీ, టీ రూపంలోగానీ తీసుకుంటే మేలని సూచనలు

భారత సమాజంలో తులసి మొక్కలకు ఎంతో ప్రాధాన్యముంది. మనం ఎంతో పవిత్రంగా భావించి, ఇళ్ల ముందు పెంచే తులసి మొక్కల్లో ఎన్నో అద్భుత ఔషధ గుణాలు ఉన్నాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. తులసిలో ఉండే పదార్థాలు మనకు మంచి ఆరోగ్యాన్ని ఇవ్వడంతోపాటు వ్యాధులను దూరం పెడతాయని స్పష్టం చేస్తున్నారు. తులసి ఆకులను నేరుగా నమిలి తినడంగానీ, ఎండబెట్టి పొడి చేసి టీ రూపంలో తీసుకోవడంగానీ చేయవచ్చని చెబుతున్నారు. రోజూ పొద్దున్నే కొన్ని తులసి ఆకులు తీసుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని వివరిస్తున్నారు.

### రోగ నిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది

రోజూ పొద్దున్నే కొన్ని తులసి ఆకులను తీసుకోవడం వల్ల అందులోని యాంటీ ఆక్సిడెంట్లు, ఎసెన్షియల్ ఆయిల్స్ శరీరానికి అందుతాయి. అవి శరీరంలో రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. బ్యాక్టీరియా, వైరస్ లతో పోరాడే శక్తిని ఇస్తాయి.

### కాలేయాన్ని శుభ్రపరుస్తుంది

తులసిలో ఉండే కొన్ని రసాయన పదార్థాలు శరీరం నుంచి విష పదార్థాలు, వ్యర్థాలు బయటికి వెళ్లిపోయేందుకు తోడ్పడుతాయి. ముఖ్యంగా కాలేయాన్ని శుభ్రం చేస్తాయి. రోజూ పరగడుపున తులసి



ఆకులు తీసుకుంటే.. కాలేయం పనితీరు అద్భుతంగా మెరుగుపడుతుంది.

### ఒత్తిడి, యాంగ్జైటీని తగ్గిస్తుంది..

తులసిలోని 'అడాప్టోజెనిక్ కాంపౌండ్స్'గా పిలిచే రసాయన సమ్మేళనాలు ఉంటాయి. అవి శరీరంలో ఒత్తిడిని తగ్గించి, యాంగ్జైటీని దూరం చేస్తాయి. పొద్దున్నే తులసిని తీసుకోవడం వల్ల మనలో మానసిక ఒత్తిడికి కారణమయ్యే కార్టిసాల్ హార్మోన్ ఉత్పత్తి తగ్గిపోతుంది. ప్రశాంతంగా ఉన్న భావన వస్తుంది.

### జీర్ణ వ్యవస్థకు ఎంతో మేలు

తులసి మన శరీరంలో జీర్ణక్రియకు తోడ్పడే ఎంజైముల విడుదలను ప్రేరేపిస్తుంది. దీనిద్వారా ఆహారం బాగా జీర్ణమై, పోషకాలు శరీరానికి అందుతాయి. గ్యాస్, ఎసిడిటీ వంటి సమస్యలు తగ్గుతాయి.

### శ్వాస వ్యవస్థను మెరుగుపరుస్తుంది

తులసిలోని యాంటీ ఇన్ ఫ్లమేటరీ లక్షణాలు శ్వాస వ్యవస్థలో సమస్యలను దూరం చేస్తుంది. దగ్గు, ఆస్తమా, సైనస్, జలుబు వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది.

### రక్తంలో షుగర్ లెవల్స్ నియంత్రిస్తుంది



రోజూ ఉదయమే తులసి ఆకులను తీసుకోవడం వల్ల శరీరంలో ఇన్సూలిన్ సెన్సిటివిటీ పెరుగుతుంది. దీనితో రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. మధుమేహం ఉన్నవారికి దీనివల్ల మరింత ఎక్కువ ప్రయోజనం ఉంటుంది.

### గుండె ఆరోగ్యానికి ఎంతో మంచిది

శరీరంలో కొలెస్ట్రాల్, షుగర్ స్థాయిలను నియంత్రించడం, రక్తపోటు తగ్గేందుకు తోడ్పడటం ద్వారా తులసి మన గుండె ఆరోగ్యానికి ఎంతో తోడ్పడుతుంది.

# చిరు వ్యాపారులకు శాశ్వత పరిష్కారం చూపించాలని రాస్తారోకో

ఆర్డిఓ కు వినతి.





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 17. (లోకల్ గైడ్ ). ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా అర్ధరాత్రి చిరు వ్యాపారుల పండ్లు కూరగాయలు ధ్వంసం చేస్తూ మంత్రి స్వయంగా పాల్గొని ఆదేశాలు ఇస్తూ అమలు జరిపించడానికి ఖండిస్తూ అఖిలపక్ష ఆధ్వర్యంలో ప్రకాశం బజార్ సెంటర్లో రాస్తారోకో నిర్వహించడం జరిగింది. పేదల పొట్టలు కొట్టే విధానాన్ని మానుకోవాలని ప్రత్యామ్నయం చూయించిన తర్వాతనే ప్రకాశం బజార్ ఖాళీ చేయించాల్సిన పరిస్థితి ఉన్నది దౌర్జన్యంగా తొలగించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు రంజాన్ మాసంలో తెచ్చుకున్న పండ్లు తొలగించి వారి జీవనోపాధిని కోల్పోయే విధంగా చేసిన చర్యను ప్రజలు ప్రజాతంత్ర వాదులు ఖండించాలని విజ్ఞప్తి చేశారు. రంజాన్ నెల వరకు ప్రకాశం బజార్ రోడ్డుపైన వ్యాపారాలు చేసుకునే విధంగా వెసులుబాటు కల్పించాలని ఆ తరువాత శాశ్వత పరిష్కారం చూపించాలని విజ్ఞప్తి చేశారు పట్టణ అభివృద్ధికి ఎవరు ఆటంకం కాదని అది పేదల కడుపులు కొట్టే విధంగా ఉండవద్దని సూచించారు పేదల ఉపాధి పెంచే విధంగా అభివృద్ధి ఉండాలని విజ్ఞప్తి చేశారు. రాస్తారోకో చేస్తున్న అఖిలపక్ష నాయకులు సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, ఎంఐఎం జిల్లా అధ్యక్షులు రజియోద్దీన్ లను అరెస్టు చేసి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది అనంతరం ఆర్డీవో కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ప్రత్యామ్నాయ స్థలం ఏర్పాటు చేసి 18వ తేదీ సాయంత్రం వరకు పాత కలెక్టరేట్ సబ్ స్టేషన్ పక్కన టీఎన్జీవో భవన్ ఎదురుగా ఉన్న స్థలంలో ప్రకాశం బజార్లో రోడ్డుపైన చిరు వ్యాపారాలు చేసుకుంటున్న వారందరికీ వ్యాపారాల కోసం స్థలం చూపించి మార్కెట్ పెరిగే విధంగా ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఎంఐఎం టిఆర్ఎస్ పట్టణ చిరు వ్యాపారుల సంఘం వివిధ చిరు వ్యాపారులు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం ఎంఐఎం జిల్లా అధ్యక్షులు రజియోద్దీన్ సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య టిఆర్ఎస్ సీనియర్ నాయకులు జమాల్ ఖాద్రి మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్, రహీం తదితరులు పాల్గొన్నారు.

# మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి..

## - రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి




మహబూబ్ నగర్, ఫిబ్రవరి 17 (లోకల్ గైడ్ ప్రతినిధి జీ.వి గౌడ్)ప్రత్యేక సమగ్ర సవరణ దృష్ట్యా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఈ.ఆర్.ఓ., ఏ.ఈ.ఆర్.ఓ లతో ప్రత్యేక సమగ్ర సవరణకు ముందుగా చేపట్టిన మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులకు సహాయ సహకారాలు అందిస్తూ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, ఇందుకు గాను గ్రామ పాలన అధికారులు, ఇతర అధికారులను బూత్ స్థాయి అధికారులకు మ్యాపింగ్ లో సహాయకులుగా నియమించి మ్యాపింగ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడి వారి పార్టీ నుంచి బూత్ స్థాయి ఏజెంట్లను నియమించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని, బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షకులు, ఏఈఆర్ఓ లు వారికి మ్యాపింగ్ చేయడంలో సహాయ సహకారాలు అందించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జరిగేలా పకడ్బందీగా ప్రక్రియ చేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారుల వివరాలు ప్రజలకు తెలిసేలా ప్రచారం నిర్వహించాలని, పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, రెవెన్యూ అధనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్ 2026 ఫలితాల్లో "రెజోనేన్స్" విజయ భేరి

రెజోనేన్స్ విద్యాసంస్థల చైర్మన్ లెక్కల రాజిరెడ్డి.... వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి17 (లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తాజాగా జెఈఈ మెయిన్స్ 2026 మొదటి సెషన్ ఫలితాల్లో వరంగల్ రేజోనేన్స్ కు చెందిన 13 మంది విద్యార్థులు 99 కంటే ఎక్కువ పర్సంటైల్ సాధించారని రేజొనేన్స్ వరంగల్ విద్యాసంస్థల చైర్మన్ లెక్కల రాజిరెడ్డి అన్నారు. అదేవిధంగా 69 మంది విద్యార్థులు 95 పర్సంటైల్ పైన, 141 మంది విద్యార్థులు 90 పర్సంటైల్ కి పైన స్కోర్ సాధించి ఎప్పటిలాగే రేజోనేన్స్ విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారన్నారు. అదేవిధంగాబి. సాకేత్ రెడ్డి 260310653522 (99.93),ఎస్. నాగ చైతన్య 260310339623 (99.78),పి. కార్తికేయ 260310124476 (99.76),ఎ. రితిక 260310041885 (99.73),యం. సాయి కౌశిక్ 260310386378 (99.70),జె. హర్షిత్ 260310757255 (99.68)వై. సాత్విక 260310124456 (99.65),యం. డి. అషార్ ఇక్బాల్ 260310405614 (99.36),ఆర్. జయంత్ 260310262227 (99.34) సాధించారు.రేజోనేన్స్ వరంగల్ విద్యార్థులు జెఈఈ అడ్వాన్స్ పరీక్ష అర్హత పొందాటానికి అవసరమైన పర్సంటైల్ తో పాటు ప్రతిష్టాత్మకమైన యన్.ఐ.టి లలో సీట్లు సాధించడానికి కావాల్సిన పర్సంటైల్ సాధించారని రేజోనేన్స్ వరంగల్ విద్యాసంస్థ ల చైర్మన్ లెక్కల రాజిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో అత్యుత్తమ పర్సంటైల్ సాధించిన విద్యార్థులు,వారి తలిదండ్రుల ను రేజోనేన్స్ యాజమాన్యం ఘనంగా సత్కరించారు.అనంతరం చైర్మన్ లెక్కల రాజిరెడ్డి మాట్లాడుతూ ఈ ఘన విజయం వెనక తమ విద్యార్థుల నిరంతర కృషి, తలిదండ్రుల ప్రోత్సాహం, అధ్యాపకుల బోధన సామర్థ్యం, విద్యార్థుల పట్ల శ్రద్ధ దాగి ఉన్నయన్నారు. ఈ కార్యక్రమంలో రేజొనేన్స్ డైరెక్టర్స్ లెక్కల మహేందర్ రెడ్డి, మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి, సి.ఎ.ఒ. లెక్కల రమ్యరాజి రెడ్డి, అకాడమీక్ డీన్ బి. యస్. గోపాలరావు కళాశాల ప్రిన్సిపల్స్, విద్యార్థులు వారి తలిదండ్రులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి వాసికి డాక్టరేట్ పట్టా



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం రవీంద్ర నగర్ కు చెందిన డాక్టర్ గంపా మల్లేష్ కు ఐఏఆర్ఐ న్యూఢిల్లీ డాక్టరేట్ పట్టా ప్రదానం చేశారు.బయోకెమిస్ట్రీ విభాగంలో పీహెచ్డీ పూర్తి చేసిన సందర్భంగా 64వ పట్టాభిషేక వేడుకలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాను స్వీకరించారు.నిరుపేద కుటుంబానికి చెందిన గంపా లక్ష్మి గంపా లక్ష్మీనారాయణ ల కుమారుడు మల్లేష్ గ్రామీణ నేపథ్యంలో విద్యాభ్యాసం ప్రారంభించి కష్టపడి చదివి దేశంలోని అగ్రగామి వ్యవసాయ సంస్థలో డాక్టరేట్ పట్టా పొందడంతో అతని కుటుంబ సభ్యులు ఆనందపడ్డారు.ఆయన డాక్టరెట్ పొందడం పట్ల అతనికి విద్యాభ్యాసం చేసిన ఉపాధ్యాయులు,స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.భవిష్యత్తులో వ్యవసాయ పరిశోధనల ద్వారా దేశ అభివృద్ధికి సేవ చేస్తానని మల్లేష్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రులు భగీరథ చౌదరీ,రామ్ నాథ్ ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ లో పర్యటించిన ట్రైని గ్రూప్- 1 అధికారుల బృందం.



మహబూబ్ నగర్ ఫిబ్రవరి 17 (లోకల్ గైడ్ ప్రతినిధి జీ.వి గౌడ్)ఎం.సి.హెచ్ ఆర్. డి లో శిక్షణ పొందుతున్న60 మంది గ్రూప్1 ట్రైనీ అధికారులు బృందం రెండు రోజుల ( ఫిబ్రవరి 17, 18) క్షేత్ర స్థాయి పర్యటనా శిక్షణ నిమిత్తం మంగళ వారం మహబూబ్ నగర్ కు చేరుకున్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో భాగంగా గ్రామాల ను సందర్శించి గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను,గ్రామాల ప్రగతిని తెలుసుకోనున్నారు.తొలుత గ్రూప్ 1 అధికారుల శిక్షణా బృందం కలెక్టర్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయిని కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ట్రైనీ అధికారులను స్వాగతిస్తూ వారిని పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూఅనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు సంబంధించిన సామాజిక, ఆర్థిక, భౌగోళిక, జనాభా వివరాలను వారికి వివరించారు. వలస కూలీలకు ప్రసిద్ధి చెందిన మహబూబ్ నగర్ జిల్లా గత కొన్నేళ్లలో సాగునీరు, వ్యవసాయం, విద్య, వైద్యం, పరిశ్రమల రంగాల్లో మంచి అభివృద్ధి సాధించిందనని అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా గత కొంత కాలంగా విద్యా , వైద్య రంగాల్లో అతి వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. పాలమూరు విశ్వవిద్యాలయంలో ఇంజినీరింగ్, న్యాయశాఖలతో పాటు ఇతర కోర్సులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఇప్పటికే జిల్లాలో ఐఐఐటి ఏర్పడిందని, దీనికి ఇటీవల రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఐఐఐటి విద్యా సంస్థ నిర్మాణానికి శంకుస్థాపన చేశారని తెలిపారు. దీనితోపాటు జిల్లాలో అనేక ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, ఇటీవల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు పెరుగుతున్నాయని, ఇది మంచి సంకేతమని అన్నారుజిల్లాలో ఒక ప్రభుత్వ మెడికల్ కళాశాల, ఒక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నాయి, దీనితోపాటు త్వరలో ఒక 1000 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కూడా ప్రజలకు అత్యుత్తమ ఆధునిక వైద్య సేవలు అందించేందుకు అందుబాటులో రానుందనిన్నారు.శాంతి భద్రతల పరంగా చూసుకుంటే జిల్లా లో ప్రజలు మతసామరస్యంతో ప్రశాంతంగా ఉంటారని తెలిపారు. పోలీస్ వ్యవస్థ కట్టుదిట్టంగా శాంతిభద్రతలను కాపాడేందుకు అనునిత్యం సిద్ధంగా ఉందని అన్నారు.ఈ సందర్భంగా ట్రైనీ అధికారులకు కలెక్టర్ సూచనలు సలహాలు ఇచ్చారు.. ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ప్రజల సేవ కొరకై ఉన్నదని అన్నారు. "మీరు ప్రజల సేవకులుగా భావించాలి, అధికారులుగా కాదు" అని సూచించారు. సమాజంలోని పేదలు , బలహీన వర్గాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టాలని సలహా ఇచ్చారు. శిక్షణ సమయంలో కొత్త విషయాలు నేర్చుకుంటూ సమాజం పట్ల పరిజ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు.ట్రైనీ అధికారులు గ్రామాల సందర్శన శిక్షణ కార్యక్రమంలో భాగంగా గండీడ్, నవాబ్ పేట్, చిన్న చింత కుంట, అడ్డాకల్,కౌకుంట్ల మండలాల్లోని కొన్ని గ్రామాలను సందర్శించి అక్కడి ప్రజలతో మాట్లాడి వారి జీవన స్థితిగతులను, వారికి అందుతున్న ప్రభుత్వ సేవల గురించి తెలుసుకుంటారు అధికారలు తెలిపారు. 60 మంది ట్రైనీ అధికారుల్లో, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్లు, ట్రైనీ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అధికారులు, ట్రైనీ కమర్షియల్ ట్యాక్స్ అధికారులు, ట్రైనీ మున్సిపల్ కమిషనర్లు, ట్రైనీ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండ్ లు, ట్రైనీ జైలర్లు , తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జడ్పీ సీఈఓ వెంకట్ రెడ్డి, డీఆర్డీఏ నరసింహులు, జిల్లా సంక్షేమ అధికారి జరీనా తదితర అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రదాత కు జన్మదిన వేడుకలు. తెలంగాణ సాధన కోసం ప్రాణానికి సైతం కేసీఆర్

జిల్లా సీనియర్ టిఆర్ఎస్ నాయకులు ఎల్లంకి సత్యనారాయణ.

తెలంగాణ తల్లి పెద్ద కొడుకు బాధ్యతలు నిర్వర్తించిన కేసీఆర్ .లాకావత్ గిరిబాబు.

మండల అద్యక్షుడు చెపలమడుగు రామ్మూర్తి.






జూలూరుపాడు లోకల్ గైడ్ ఫిబ్రవరి 19 జూలూరుపాడు మండల బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యం లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశయాల కోసం ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రాణాలను పణంగా పెట్టిన తెలంగాణ తల్లి పెద్ద కొడుకు తెలంగాణ రాష్ట్ర ప్రదాత తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు జరిపించారు. హాజరైన బీఆర్ఎస్ పార్టీ నాయకులు యల్లంకి సత్యనారాయణ లకావత్ గిరిబాబు జూలూరుపాడు మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు చాపలమడుగు రామ్మూర్తి గారి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు యల్లంకి సత్యనారాయణ గారు వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు గారు పాల్గొని, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా 12 ఏళ్ల శాంతియుత మార్గంలో అలుపెరుగని పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు కేసీఆర్ గారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు అవసరమైన అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసి కరువు నేలను సిరుల తెలంగాణగా మార్చి దేశంలోనే తెలంగాణను ప్రథమ స్థాయిలో నిలిపారని పేర్కొన్నారు.ప్రస్తుతం రాష్ట్ర ప్రజలు కేసీఆర్ గారి నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, రాబోయే రోజుల్లో తప్పకుండా మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చాపలమడుగు రామ్మూర్తి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు దుద్దుకూరి నాగేశ్వరరావు, యదలపల్లి వీరభద్రం, మూడు చిట్టిబాబు, మాజీ వైస్ ఎంపీపీ సీతాకుమారి, మహిళా నాయకురాలు ధరావత్ దేవిక, ఉప సర్పంచులు బాదావత్ నరేష్, బత్తుల అశోక్, రెడ్డిబోయిన రాము, తాళ్లూరి రామారావు, పురస్తపురవు రామకృష్ణ, పోతురాజు రామారావు, బుడిపూడి ప్రతాప్, తాళ్లూరి నవీన్, రాయపాటి వెంకటేశ్వర్లు, మార్కాపురి నరసింహారావు, చెంగల నరసింహారావు, ఇల్లంగి తిరుపతి, లకావత్ హేమ్లు, బోడా భోజ్య, మాచిన్ని శేషగిరిరావు, పోగుల నాగభూషణం, బోడా దేవా, బానోత్ బిక్కు బానోత్ చందర్, కిన్నెర నరసింహారావు, హరిలాల్, మోహన్, హనుమంతరావు, కుంజా రవికుమార్, దొడ్డ చలపతి, ఈసం వెంకటేశ్వర్లు, బచ్చల వంశీ, ముకేష్, మరియు తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజేశ్వరి వృద్ధాశ్రయంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు, పండ్లు పంపిణీ చేసిన ఆకాంక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకులు రామారావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న, ప్రముఖ వ్యాపారవేత్త సాయి.



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 17 (లోకల్ గైడ్ ప్రతినిధి)స్వచ్ఛంద సంస్థలు వృద్ధాశ్రమంలో సేవ చేయడానికి ముందుకు రావాలని ఆకాంక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకులు రామారావు, కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న ప్రజలను కోరారు. మంగళవారం శేర్లింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ సాయి నగర్ ప్రాంతంలోని రాజేశ్వరి వృద్ధాశ్రయంలో ఆకాంక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిట్నీడి వెంకట రామారావు ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఆయన పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతలు వృద్ధాశ్రమంలో ఏదైనా సందర్భంగా పండ్లు గాని, ఆహారం కానీ పంపిణీ చేయడానికి సహాయ సహకారాలు అందించడానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న, ప్రముఖ వ్యాపారవేత్త సాయి, స్వాతి, రాజేశ్వరి వృద్ధాశ్రమం వ్యవస్థాపకులు రాజేశ్వరి, మురళి, కావాలి కృష్ణయ్య, వివేక్, వెంకట్ , రాజు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భవన్ లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

వేడుకలలో పాల్గొన్న కేటీఆర్,హరీష్ రావ్, మాజీ మంత్రులు,ఎమ్మెల్యేలు

ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్) :తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలలో భాగంగా కేక్ కట్ చేసి కేసీఆర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి హరీష్ రావు.ఈ వేడుకలలో మాజీ మంత్రులు మహమూద్ అలీ,తలసాని శ్రీనివాస్ యాదవ్,జగదీష్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,కొప్పుల ఈశ్వర్,లక్ష్మా రెడ్డి, ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,ఎమ్మెల్యేలు ముఠా గోపాల్,పాడి కౌశిక్ రెడ్డి,ఎమ్మెల్సీలు దాసోజు శ్రవణ్,తక్కళ్లపల్లి రవీందర్ రావు, బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ మరియు పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# ఖర్జీ నుండి ఇసుక సరఫరాకు అనుమతులు ఇవ్వాలి...



బెల్లంపల్లి (లోకల్ గైడ్) :గోదావరి నుండి ఇసుక సరఫరా చేయడం ద్వారా భవన నిర్మాణ కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తాపీ కార్మిక 2వ సంఘం అధ్యక్షులు దాసరి బాణయ్య అన్నారు.మంగళవారం బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ కాంటా చౌరస్తా వద్ద భవన నిర్మాణ కార్మికులతో కలిసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గోదావరి నది నుంచి వచ్చే ఇసుక మందంగా ఉండడం ద్వారా జల్లెడ పడితే తక్కువ ఇసుక వచ్చి కూలీలకు పని దొరకడం లేదని వాపోయారు.దీంతో పట్టణంలో అనేక నిర్మాణాలు మధ్యలోనే ఆగిపోతుండడంతో భవన నిర్మాణాల యజమానులు,అదేవిధంగా కూలీలు అనేక విధాలుగా నష్టపోతున్నారని ఆయన పేర్కొన్నారు.అందుకే బెల్లంపల్లి నియోజకవర్గంలోని నెన్నెల మండలం ఖర్జీ నుండి ఇసుక సరఫరా అయ్యేలా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ చర్యలు తీసుకొని భవన నిర్మాణాల యజమానులు,అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం నాయకులు అంకూస్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టు కేపీని మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ చైర్మన్ అగ్గునూరు బసవేశ్వర్..

ఘనంగా సన్మానించిన కేపీ తదితర మిత్ర బృందం

అగ్గునూరు సేవతో ఆదర్శంగా షాద్ నగర్ – కెపి

జర్నలిస్ట్ కేపీనీ సన్మానించిన మున్సిపల్ చైర్మన్..



( లోకల్ గైడ్ షాద్ నగర్) :మున్సిపల్ చైర్మన్ గా చరిత్ర ఉన్న అగ్గునురు కుటుంబం నుంచి వచ్చిన అగనూరు బసవేశ్వర్ ఆధ్వర్యంలో షాద్ నగర్ మున్సిపాలిటీ ఆదర్శంగా నిలుస్తుందని, అత్యున్నత ప్రగతిని గెలుస్తుందని జర్నలిస్ట్ కేపీ అభిప్రాయపడ్డారు. మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన అగ్గునూరు బసవేశ్వర్ జర్నలిస్ట్ కేపీ వివాహ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలికిన కేపీనీ ఆయనను ఘనంగా సత్కరించారు. అనంతరం కేపీ మాట్లాడుతూ చైర్మన్ గా బస్వం నేతృత్వంలో షాద్ నగర్ మున్సిపాలిటీ లో ప్రతి వార్డు అభివృద్ధి వైపు పయనిస్తుందని పూర్తిస్థాయిలో నమ్ముతున్నానని అన్నారు. సౌమ్యుడుగా, వివాదారహితుడుగా, ఆజాతశత్రువుగా అందరి మన్ననలు అందుకున్న బస్వం ఐదేళ్ల పాలనలో తనదైన ముద్రవేయాలని ఆకాంక్షించారు. జర్నలిస్టుగా అతని ప్రయాణానికి పూర్తిస్థాయిలో తన సహకారం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. వెల్జెర్ల సర్పంచ్ బాబు నాయక్, మాజీ ఎంపిటిసి భార్గవ్ కుమార్ రెడ్డి, జాంగారి రవి, కొత్తపేట ఉస్మాన్, జర్నలిస్టు దంపాల్ సింగ్ తదితరులు సన్మానించిన వారిలో ఉన్నారు. కెపి వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన ఘనంగా సన్మానించారు. కుటుంబం సకల సంతోషాలతో, సంపూర్ణ ఆరోగ్యంతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. చైర్మన్ గా జర్నలిస్టులకు నిరంతరం సహకరిస్తానని, అందరి సలహాలు సూచనలతో చైర్మన్ గా ముందుకు సాగుతానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అగ్గనూరు నందు తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ మయమైన కొందుర్గు ఘనంగా కె సి ఆర్ జన్మదిన వేడుకలు

మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్

కొందుర్గ్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా బీఆర్ఎస్ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

పెద్ద సంఖ్యలో హాజరైన కొందుర్గ్ మండల పార్టీ కార్యకర్తలు,నాయకులు



( లోకల్ గైడ్ కొందుర్గ్) : తెలంగాణ అస్తిత్వ శిఖరం స్వరాష్ట్ర సాధకుడు ఉద్యమ కెరటమై ఎగిసి, పరిపాలనలో మేటిగా నిలిచి తెలంగాణ ఆత్మగౌరవ జెండాను ఢిల్లీ కోటపై ఎగరేసిన ధీశాలి మహానీయుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ కొనియాడారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదినం పురస్కరించుకొని కొందుర్గ్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో పాల్గొని మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో తీర్చిదిద్ది, దేశంలోనే అగ్రగామిగా నిలిపిన ఘనత కేసీఆర్ది.దేవుడి ఆశీర్వాదం, ప్రజల ఆశీర్వాదంతో ఆయన నిండు నూరేళ్లు బ్రతికి తెలంగాణ ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులతో, కేసీఆర్ అభిమానులతో కేసీఆర్ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కొందుర్గ్ గ్రామ సర్పంచ్ చౌడపురం ప్రభాకర్,గ్రామ మాజీ జడ్పీటీసీ తనయుడు రామకృష్ణ, డిప్యూటీ సర్పంచ్ చంద్రశేఖర్,రాజు డైరెక్టర్ జగదీశ్వర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ జగమొల్ల గోపాల్,సర్పంచులు, వార్డు సభ్యులు,మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఉద్యమ నేత కేసీఆర్ జన్మదిన వేడుకలు.




రాజేంద్రనగర్ ఫిబ్రవరి 17, ( లోకల్ గైడ్ ): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో తెలంగాణ ఉద్యమ నేత కేసీఆర్ జన్మదిన వేడుకలు మంగళవారం ఎంతో ఘనంగా జరిగాయి. ఏర్రోళ్ళ యాదయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన సర్కిల్ నాయకులు పోరెడ్డి ధర్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ వీరుడు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను సైతం పణంగా పెట్టిన మహానీయుడు కెసిఆర్ అని కొనియాడారు. పది సంవత్సరాల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని పేదరికం నుంచి అభివృద్ధి బాటలో నడిపిస్తూ "రైతే రాజు" అనే నినాదాన్ని సాకారం చేసిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 72వ జన్మదిన వేడుకలు జరుపుకోవడం అదృష్టమన్నారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ చౌరస్తా, డైరీ ఫారం చౌరస్తా, అరాంఘర్, గగన్ పహాడ్ చౌరస్తాల్లో కేక్ కట్ చేసి సంబరాలుగా నిర్వహించారు. తెలంగాణ ఉద్యమానికి ఆయన చేసిన త్యాగాలు, రాష్ట్ర అభివృద్ధికి అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టి శ్రీశైలం, లక్ష్మమ్మ, నవీన్ కుమార్, సరికొండ దుర్గేష్,బండ్ల నరేందర్,వి .నగేష్, సుబ్బారావు, జీవన్ దాస్,సూర్యం, కే.గిరిబాబు తిరుపతి రెడ్డి డాక్టర్ రవీందర్, వెంకట్ రెడ్డి, సుమలత, మహేష్,ఉమారెడ్డి,సందీప్ రెడ్డి కృష్ణారావు,రాజు గౌడ్ మంజుల, అండాలు, దేవదాస్,ఇద్రిస్, గౌతమ్ సుల్తానా, ఉదయ్ కిరణ్ రెడ్డి, సాయితేజ, యాదగిరి, అశ్వక్,రమేష్,అఖిరానందన్, ప్రతిక్ రెడ్డి, నవదీప్, దిలీప్, సంతోష్, పవన్ రెడ్డి, కమల్, జనార్ధన్,విజయ్, హనుమాన్, లక్ష్మయ్య, లక్కీ, షఫీ, టి.రాజేష్,దీపక్,సారంగపని, రజియా సుల్తానా, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. మైలార్దేవ్ పల్లి హైస్కూల్ ల్లో విద్యార్థులకు పండ్ల పంపిణీ మల్లారెడ్డిపల్లి డివిజన్ టిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు అక్కేమ్ రాఘవేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రధాత కెసిఆర్ జన్మదిన వేడుకలు ఎంత ఘనంగా జరిగాయి . ఈ సందర్భంగా మైనార్టీలను ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అరుణ రెడ్డి, మైసిరెడ్డి, నరేష్,. అరుణ్, సురేష్ చిరంజీవి, మహేష్, మధు, కృష్ణ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితా స్పెషల్ ఎంట్రన్స్ రివిజన్ మ్యాపింగ్ ప్రకియ వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలి.

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17. (లోకల్ గైడ్) :ఓటర్ జాబితా స్పెషల్ ఎంట్రెన్స్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియ ను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు.మంగళ వారం ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈ. ఆర్. ఓ.లు, ఎ. ఈ. ఆర్. ఓ. లతో హైదరాబాదు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పై సమీక్ష నిర్వహించారు. ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. పట్టణ ప్రాంతాలలో ఓటర్ల మ్యాపింగ్ నిర్దిష్ట గడులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వచ్చే వారంలోగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో పురోగతి రావాలని, మ్యాపింగ్ ప్రక్రియతో పాటు, ఓటర్ల జాబితాలో బ్లర్ ఫోటోగ్రాఫ్/స్మాల్ ఫోటోగ్రాఫ్/ఇంప్రాపర్ ఫోటోగ్రాఫ్ ల గుర్తింపు చేపట్టాలని, ఫారం -8 ద్వారా అసలైన ఫోటోగ్రాఫ్ సేకరించి నవీకరించాలని, ఈ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు.బిఎల్ఓ సూపర్వైజర్ల సహాయంతో ఇంటింటి సర్వే వేగవంతం చేయాలని, అన్నారు. జిల్లా నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ , రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, ఇంచార్జ్ డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, ఆర్టిఓలు శ్రీదేవి, రమణారెడ్డి, స్పెషల్ ఈఆర్వో వెంకటేశ్వర్లు,నల్గొండ తహసిల్దార్ పరుశురాం, తదితరులు హాజరయ్యారు.



# ఘనంగా వేములలో శివాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు

బండలాగుడు పోటీల్లో విజేతకు రూ.1,10,116 నగదు బహుమతి

గ్రామీణ క్రీడలు మన సంస్కృతికి ప్రతీకలు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



మిడ్జిల్ ఫిబ్రవరి 17:(లోకల్ గైడ్ ):మండలంలోని వేముల గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ శివాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్వామివారిని





దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.అనంతరం గ్రామస్తులు ఏర్పాటు చేసిన రైతు సంబరాల్లో భాగంగా నిర్వహించిన బండలాగుడు పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పోటీలను ప్రారంభించారు. రైతుల కష్టానికి గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ క్రీడలు, సంప్రదాయాలు మన సంస్కృతికి ప్రతీకలని, వాటి పరిరక్షణకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.రైతు పోటీలలో మొదటి స్థానంలో నిలిచిన విజేతకు రూ.1,10,116 నగదు బహుమతిని ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దుబ్బతండ లో ముమ్మరంగా శానిటేషన్ పనులు

-సర్పంచ్ మత్రు నాయక్ ఆధ్వర్యంలో



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 17 : సింగరేణి మండలం, దుబ్బ తండా గ్రామపంచాయతీ సర్పంచ్ ఆంగోత్ మత్రు, ఉపసర్పంచ్ భూక్యా బాబి ఆధ్వర్యంలో దుబ్బతండా,మేకల తండా గ్రామాల్లో శానిటేషన్ పనులు ముమ్మరంగా నిర్వహించబడినవి. గ్రామ పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించిన సర్పంచ్ మత్రు పాలకవర్గం, గ్రామ ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని భావించి స్వయంగా పనుల్లో పాల్గొన్నారు.గ్రామ పంచాయతీ కార్మికులతో కలిసి రహదారులను శుభ్రపరచడం, చెత్తను తొలగించడం, కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు.



ప్రజలకు పరిశుభ్రత ప్రాముఖ్యతను తెలియజేస్తూ, ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.సర్పంచ్ ఆంగోత్ మత్రు చురుకైన నాయకత్వం, సేవాభావం, గ్రామాభివృద్ధి పట్ల ఉన్న నిబద్ధతకు గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు. గ్రామం పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉండేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లి లో మాజీ సీ ఎం కె సీ ఆర్ పుట్టినరోజు వేడుకలు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 17 : తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్ జన్మదిన వేడుకలను ఖమ్మం జిల్లా కారేపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో గల తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధకుడుగా కీర్తి గణించిన మహోన్నత వ్యక్తి కేసీఆర్ అని, ప్రజా రైతు సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ పాలన కొనసాగిందని,దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపిన మహోన్నతుడుగా చరిత్ర సృష్టించిన వ్యక్తి కేసీఆర్ అని అన్నారు.కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ,మాజీ జెడ్పిటిసిలు ఉన్నం వీరేందర్,వాంకుడోత్ జగన్, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు,మాజీ సొసైటీ వైస్ చైర్మన్,సర్పంచ్ ధరావత్ మంగీలాల్, నాయకులు బానోతు కుమార్,పిల్లి వెంకటేశ్వర్లు,డొంకన రవీందర్, తాత వెంకటేశ్వర్లు,భానోత్ రాందాస్, తెలంగాణ ఉద్యమ కారుడు సోమందుల నాగరాజు, జిమ్మిలాల్, పెద్ద బోయిన సురేష్, వీర్య నాయక్, హచ్చు నాయక్, నాగేశ్వరరావు, తాత ఉపేందర్, శంకర్, ఖలీల్ ఉల్లాఖాన్, రాము నాయక్, మాలోతు ప్రసాద్ , పేర్ని వెంకటేశ్వర్లు, ధరావత్ రాజు, చింతల కృష్ణ, చింతల సంపత్ కుమార్, భగవాన్ లాల్, పోతు రాములు, దుండి సైదులు, హారు నాయక్, మంగ్యా నాయక్, పిల్లలమర్రి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల వాసికి డాక్టరేట్ అవార్డు



గద్వాల, లోకల్ గైడ్: గద్వాల వాసికి డాక్టరేట్ అవార్డు వరించింది. జిల్లా కేంద్రంలోని న్యూ హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన ఏ.రఘువర్ధన్ తండ్రి ఏ.ఊశన్న (రిటైర్డ్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్), ఏ.ఈశ్వరమ్మ ల కుమారుడు నివాసం ఉంటున్నారు. ఇటీవల 2026 ఏడాదికి గాను ప్రొఫెసర్,పి. నారా హరి శాస్త్రి సారథ్యంలో "ఎనాలిసిస్ అండ్ ఐడెంటిఫికేషన్ అఫ్ డిఫెక్ట్స్ ఇన్ ఫాబ్రిక్ టెక్సర్ యుసింగ్ పాటర్న్ రెకగ్నిషన్ అండ్ మెషిన్ లెర్నింగ్ టెక్నిక్స్". అనే అంశం పై ఏ. రఘువర్ధన్ పరిశోధన పూర్తి చేశారు. దీంతో ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్ నుండి ఈనెల 11న ఆయనకు డాక్టరేట్ అవార్డు అందించారు. ఈయన విద్యాభ్యాసం జిల్లా కేంద్రంలోని నవోదయ పాఠశాలలో చదివి, మహబూబ్నగర్ లోని జిపిఎస్ లో బీటెక్, ఎంటెక్ పూర్తి చేశారు. హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగం లో పీ హెచ్ డి పూర్తి చేసి డాక్టరేట్ పొందారు. గద్వాల వాసికి డాక్టరేట్ రావడం పట్ల జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలతోపాటు రఘు వర్ధన్ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా



లోకల్ గైడ్ : కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టిన రోజు సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు, కవివ్యాసకర్తసమీక్షకులు మిద్దె సురేష్ ఆధ్వర్యంలో నగరంలోని సీటి సెంట్రల్ లైబ్రరీ గేట్ ముందు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు ముఠా జై సింహా ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌తో పాటు పండ్లను పంపిణీ చేశారు. విద్యార్థుల అభ్యున్నతికి కేసీఆర్ చేసిన సేవలను స్మరించుకుంటూ నాయకులు మాట్లాడారు.కార్యక్రమంలో గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు రాకేష్ కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముఠా నరేష్, ఎర్రం శ్రీనివాస్ గుప్తా, పున్న సత్యనారాయణ, శ్రీధర్ రెడ్డి, యాదగిరి, వంశీ, కుమార స్వామి, నరేష్, పాండు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ నూతన పాలకవర్గం కొలువుదీరు

వైస్ చైర్మన్‌గా అందె మోహన్ ప్రమాణ స్వీకారం సందర్భంగా

మర్యాదపూర్వకంగా పూల బొక్కెనతో శాలువాలతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది



లోకల్ గైడ్ తెలంగాణ/ రంగారెడ్డి జిల్లా: శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ జర్నలిస్ట్ లోకల్ గైడ్ రంగారెడ్డి జిల్లా మేనేజర్ పట్నం ప్రతాప్ శ్రీనివాస్‌షాద్‌నగర్ పురపాలక సంఘంలో నూతన పాలకవర్గం ఘనంగా కొలువుదీరింది. జరిగిన ఎన్నిక ప్రక్రియలో మున్సిపల్, వైస్ చైర్మన్‌గా అందె మోహన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం వారు మున్సిపల్ కార్యాలయంలో పదవీ బాధ్యతలను స్వీకరిస్తూ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి షాద్‌నగర్ నియోజకవర్గ స్థాయి నేతలు, పట్టణ ప్రముఖులు పురప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. కార్యాలయం ప్రాంగణమంతా కార్యకర్తల కోలాహలం, బాణసంచా సందడితో పండుగ వాతావరణం నెలకొంది. నూతనంగా ఎన్నికైన వైస్ చైర్మన్ అందె మోహన్‌లకు సీనియర్ నాయకులు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. షాద్‌నగర్ పట్టణ అభివృద్ధిలో నూతన పాలకవర్గం చురుకైన పాత్ర పోషించాలని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు. మరియు పట్నం ప్రతాప్ శ్రీనివాస్ శివ అందే మోహన్ యువసేన శ్రీశైలం రవితేజ గణేష్ అప్ప ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# కెసిఆర్ జన్మదినోత్సవం సందర్భంగా సమాజ సేవలో స్ఫూర్తిదాయక కార్యక్రమం శానిటేషన్ మహిళా కార్మికులకు చీరల పంపిణీ



కుత్బుల్లాపూర్, 17 ఫిబ్రవరి (లోకల్ గైడ్ ప్రతినిధి):తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బి.ఆర్.ఎస్ పార్టీ అధినేత శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కె.సి.ఆర్) జన్మదినాన్ని పురస్కరించుకొని,కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బి.ఆర్.ఎస్ నాయకుడు జాలిగం రాకేష్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా రాకేష్ పద్మనగర్ పేజ్-2 రింగ్ రోడ్ వద్ద శానిటేషన్ మహిళా కార్మికులకు చీరలు పంపిణీ చేశారు.నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ఎల్లప్పుడూ శ్రమించే ఆ మహిళా కార్మికుల పట్ల కృతజ్ఞతగా, ఈ సేవా కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.రాకేష్ మాట్లాడుతూ "సమాజ సేవలోనే నిజమైన వేడుక ఉంది. కెసిఆర్ జన్మదినాన్ని ప్రజాసేవ భావనతో జరుపుకోవడం నాకు గౌరవంగా ఉంది. నగరాన్ని శుభ్రంగాఉంచేమనఅక్కచెల్లెమ్మలకు ఈ చీరల పంపిణీ మా ప్రేమాభిమానాల సూచిక. సేవే మా లక్ష్యం ప్రజలే మా బలం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ కార్యకర్తలు, స్థానిక మహిళలు, ప్రజలు పాల్గొని, కెసిఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ 'మళ్లీ రావాలి కెసిఆర్' అంటూ నినాదాలు చేశారు.సేవాభావంతో నిండిన ఈ కార్యక్రమం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలకు ప్రత్యేకతను తెచ్చింది.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499